ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 148 పేజీలు: 10+4 వెల: 6.50


మాచర్ల మాజీ ఎమ్మెల్యే 'పిన్నెల్లి' అరెస్టు

ఎమ్మెల్యేల చేరికలకు ఏఐసిసి గ్రీన్ సిగ్నల్: దీపాదాస్ మున్షీ

2లో

# స్పీకర్‌గా ఓంబిర్లా 2.0



స్పీకర్ ఓం బిర్లాకు అభినందనలు తెలుపుతున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాహుల్, కిరణ్ రిజిజు

## మూజువాణి ఓటుతో ఎన్నికైనట్లు ప్రకటించిన ప్రొటెం స్పీకర్

## విపక్షం తరపున పోటీ పడిన కె. సురేష్

## ప్రధాని మోడీ, విపక్ష నేత రాహుల్ సహా అందరి అభినందనలు అందుకున్న ఓంబిర్లా

**న్యూఢిల్లీ,జూన్ 26:** 18వ లోక్‌సభ స్పీకర్‌గా బిజెపి ఎంపి ఓం బిర్లా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి అప్రతిహతంగా ఎన్నికవుతూ వస్తున్న ఓంబిర్లా రెండోసారి స్పీకర్‌పదవిని చేపట్టారు. బుధవారం జరిగిన ఎన్నికల ప్రకియలో ఇండియా కూటమి అభ్యర్థిపై ఆయన ఘన విజయం సాధించారు. స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం 48ఏళ్ల తర్వాత ఇదే తొలిసారికావడం విశేషం. సభాపతి పదవిపై అధికార విపక్షాలమధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఎన్నిక

>>2

## ఎమర్జెన్సీ రగడ

### లోక్‌సభ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ,జూన్ 26:** అత్యవసరపరిస్థితిపై లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా తీర్మానం ప్రవేశపెట్టి ఆనాటి అమరులకోసం రెండునిమిషాలు మౌనం పాటిద్దామని ప్రకటించడంతోనే విపక్షాలు, అధికారపక్షం మధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసింది. ఇండియా కూటమి ఎంపిలందరూ ఒక్కసారిగా లేచి

>>2

# '6 లేన్ల దారి' ఇవ్వండి

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లతో విస్తరించాలి

## ట్రిబుల్‌ఆర్ సౌత్‌ను నేషనల్ హైవే చేయాలి

## పెండింగ్ దారుల్ని వెంటనే ప్రారంభించాలి

## కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన సిఎం రేవంత్



కేంద్రమంత్రి గడ్కరీతో భేటీ అయిన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** ప్రాంతీయ రింగు రోడ్డు(ఆర్ ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్-తూప్రాన్,-గజ్వేల్- జగదేవ్‌పూర్-భువనగిరి-చౌటుప్పల్(158.645 కి.మీ) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూసేకరణకు అయ్యే వ్యయంలో సగ భాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ భాగంలో తమ వంతు పనులు వేగవంతం చేశామని తెలిపారు. చౌటుప్పల్ నుంచి ఆమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్(ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్)

>>2

## పార్టీ మారొద్దు.. తొందరపడకండి

### ఎమ్మెల్యేలతో కెసిఆర్ రెండో రోజు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లిలోని ఫాం హౌస్‌కి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు క్యూ కట్టారు.గత రెండు రోజులుగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిలు

>>2

# ఆ 'ఆరు' ఎవరెవరికి?

## ఢిల్లీలోనే 3 రోజులుగా రేవంత్‌రెడ్డి మకాం

## కేబినెట్ విస్తరణపై తీవ్ర కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది. జూలై మొదటి వారంలో తెలంగాణ కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది. మూడు రోజులుగా ఢిల్లీలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సైతం ఉన్నారు. కాగా, కేబినెట్‌లో ఇంకా ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటి వరకు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్కతో పాటు 12 మందికి మాత్రమే మంత్రి పదవులను కేటాయించిన కాంగ్రెస్ పార్టీ... త్వరలోనే మిగతా ఆరు మంత్రి పదవులను కేటాయించే అవకాశం కనిపిస్తుంది. మొత్తం 18 మందికి మంత్రి పదవులకు అవకాశం ఉంది. మంత్రి పదవిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆశలు పెట్టుకున్నారు. అలాగే రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాలకు కేబినెట్‌లో ఇంకా చోటు దక్కలేదు. గ్రేటర్ హైదరాబాద్ నుంచి మంత్రి పదవిపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆశలు పెట్టుకున్నారు. వీరితో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కోటాలో సుదర్శన్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలకు మంత్రి పదవులంటూ ప్రచారం జోరుగా సాగుతుంది. అయితే, కొత్త మంత్రివర్గంలోకి వచ్చేది ఎవరనే దానిపై రెండు, మూడు రోజుల్లో ఓ క్లారిటీ రానుంది. ఢిల్లీలోనే ఉన్న

>>2



## 'జూడా'ల సమ్మె విరమణ

### మంత్రి దామోదరతో చర్చలు సఫలం

### స్టైపెండ్, హాస్టళ్ల పునరుద్ధరణకు జీఓలు జారీ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** స్టైఫండ్ చెల్లింపు కోసం గ్రీన్ చానల్ ఏర్పాటు, ఉస్మానియా, గాంధీ హాస్టల్ల పునర్నిర్మాణం తదితర డిమాండ్లతో గత మూడు రోజులుగా నిరసన చేస్తున్న జూనియర్ వైద్యులు సమ్మె విరమించారు. బుధవారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహతో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు జూడాల ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూడాలు గతంలో రెండు సార్లు మెడికల్ కాలేజ్, హాస్పిటల్స్‌లో పెండింగ్ సమస్యలపై కలవడం జరిగిందన్నారు. ఈనెల 15న రిప్రజెంటేషన్ ఇచ్చారనీ, ఎంతో చరిత్ర ఉన్న ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో హాస్టల్స్ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. కాకతీయ మెడకల్ కళాశాలలో రోడ్డు గురించి, అలాగే, జూడాలకు శాశ్వత ప్రాతిపదికన పోలీసు భద్రత గురించి అడిగారని తెలిపారు. జూడాలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడాననీ, వారి స్టైఫెండ్ కోసం సుమారు. రూ.406 కోట్లు విడుదల చేస్తూ

>>2







'ఎమర్జెన్సీ డే' సందర్భంగా బుధవారం పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేస్తున్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ఇతర ఎంపీలు

# 'ఎమర్జెన్సీ' రగడ

>> నిరసన నినాదాలుచేసారు. దినితోసభను మరుసటిరోజుకు స్పీకర్ వాయిదావేసి తొలిరోజు కార్యక్రమాలను ముగించారు. అయితే ఎన్డీయేపక్షం కూడా పార్లమెంటు బయట ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసనప్రదర్శన చేసింది. నియంతృత్వ మనస్తత్వం, కాంగ్రెస్ వాస్తవికత కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు వంటి సందేశాలున్న ప్లకార్డులు చేతబట్టి పెదపద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేసారు. నిరసనలకు ముందు వరుసలో కేంద్రమంత్రులు కిరణ్‌రిజిజు, ప్రహ్లాద్‌జోషి, లలన్‌సింగ్ ఇతర నాయకులు కూడా ఉన్నారు. ఎన్డీయేనేతలు పార్లమెంటు మెట్లు ఎక్కి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలుచేసారు. పార్టీ జాతీయ ప్రతినిధి సంబిత్‌పాత్రా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చెప్తున్న వారికి ఒకసారి అద్దం పట్టి చూపించాలని, వారి చేతుల్లో రాజ్యాంగ ప్రతులను పట్టుకుని మరీ నిరసన చేస్తున్నారని,అయితే ఎమర్జెన్సీ గురించి నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. వారే రాజ్యాంగాన్ని చెరిపేసేందుకు ప్రయత్నించారని, అందువల్లనే ఇపుడు మేం నినాదాలుచేస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ వెంటనే దేశానికి క్షమాపణలు చెప్పాలని పాత్రా అన్నారు. జెడియు కేంద్రమంత్రి లలన్‌సింగ్‌కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని విస్మరించి ఎమర్జెన్సీని ప్రకటించారని చెప్పారు. ప్రస్తుతనేత బామ్మగారయిన ఇందిరా నాడు ఎమర్జెన్సీ ప్రకటించారని ఇపుడు వారికి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు ఎక్కడుందని మండిపడ్డారు. కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘవాల్,గజేంద్రసింగ్ షెకావత్‌లు కూడా ఈ నిరసనలో పాల్గొన్నారు. మాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్ ఎమర్జెన్సీపై స్పీకర్ తీర్మానం తీసుకురావడాన్ని ప్రశంసించారు. అలాగే సభలో ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడంపై హోం మంత్రి అమిత్‌షా సంతోషం వ్యక్తంచేసారు. బిర్లాను అభినందించారు. సభలో తీర్మానంచేయడంద్వారా ఓం బిర్లా కాంగ్రెస్‌ప్రభుత్వ అణిచివేత దోపిడీకి వ్యతిరేకంగా గళం విప్పిన సత్యాగ్రహుల పోరాటాన్ని గౌరవించారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఈరోజు సభ ఎమర్జెన్సీ రూపంలో అన్యాయ యుగాన్ని గుర్తుచేసుకుందని ఇందిరా గాంధీ ప్రభుత్వ దోపిడీ దౌర్జన్యాలకు గురవుతున్న పేదలు దళితులు వెనుకబడినప్రజలకు తన సంతాపాన్ని తెలియజేసింది. దేశంలోని పౌరులు నాశనమయ్యారు. వారి స్వేచ్ఛను హరించారని అమిత్‌షా సోషల్‌మీడియాలో పోస్టుపెట్టారు.

## 'ఆరు' ఎవరెవరికి?

>> రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ అధినేత్రి సోనియాగాంధీని, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని, పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌ను కలిశారు. రాష్ట్రంలో నూతన పిసిసి అధ్యక్షుడి ఎంపిక, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై వారితో చర్చలు జరిపినట్లు సమాచారం. 6 మంత్రి పదవుల్లో రెండు రెడ్డి సామాజిక వర్గానికి, రెండు బీసీలకు,ఒకటి లంబాడీకి, మరొకటి మైనారిటీకి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నప్పటికీ,ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి ఇస్తే, రంగారెడ్డికి ప్రభుత్వ విప్ పదవిని ఇచ్చే అవకాశం ఉంది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కూడా ఎఐసిసి హామీ పొందారని ప్రచారం జరుగుతోంది. ఎవరికి వారు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసుకుంటున్నారు. అయితే పోటీ పడుతున్న నలుగురు రెడ్డి సామాజిక వర్గ నాయకుల్లో ఇద్దరికి మంత్రి వర్గంలో చోటు దక్కుతుంది. మరో ఇద్దరిలో ఒకరికి డిప్యూటీ స్పీకర్,ఇంకొకరు ప్రభుత్వ చీఫ్ విప్‌గా నియమితులయ్యే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవులు వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఏదైనా కారణాలతో సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి దక్కకపోతే ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఎఐసిసి వర్గాలు చెబుతున్నాయి. మిగిలిన రెండింటిలో ఒకటి లంబాడి సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్‌కు ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకో మంత్రి పదవి మైనారిటీలకు ఇవ్వాలని భావిస్తున్నప్పటికీ ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎవరూ లేకపోవడంతో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే యోచనలో సిఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని సమాచారం.

# స్పీకర్‌గా ఓంబిర్లా 2.0

>> అనివార్యమయింది. బుధవారం లోక్‌సభప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికప్రక్రియ చేపట్టారు. సభాపతిగా ఓంబిర్లాపేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్రమోడీ తీర్మానంప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్‌సింగ్‌తోపాటు పలువురు ఎన్డీయే ఎంపిలు బలపరిచారు. అటు ఇండియా కూటమి తరఫున కె.సురేష్‌పేరును శివసేన ఉద్ధవ్‌ఠాక్రే ఎంపి అరవింద్ సావంత్ తీర్మానం ప్రతిపాదించారు. దీన్ని పలువురు విపక్ష ఎంపిలు బలపరిచారు. మూజువాణీ విధానంలోజరిగిన ఓటింగ్‌లో ఓంబిర్లా విజేతగా నిలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌ప్రకటించారు. అనంతరం ప్రధానిమోడీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికిరణ్‌రిజిజు ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ వెంటరాగా ఓం బిర్లా సభాపతి పీఠం పై ఆసీనులయ్యారు. ఆయనకు మోడీ రాహుల్ సహా లోక్‌సభ సభ్యులు అభినందనలు తెలిపారు. స్పీకర్ పదవిని వరుసగా రెండుసార్లు చేపట్టిన ఐదో వ్యక్తిఓం బిర్లా. ఆయనకంటే ముందు ఎంఎ అయ్యంగార్, జిఎస్‌ధిల్లాన్, బలరాం జాఖడ్, జిఎంసి బాలయోగి వరుసగా రెండు విడతలు ఈపదవికి ఎన్నికయ్యారు. వీరిలో బలరాం జాఖడ్ ఒక్కరే పదేళ్ల పదవీకాలం పూర్తిచేసారు. 61 ఏళ్ల ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటా నియోజకవర్గంనుంచి మూడుసార్లుఎంపీగా గెలిచారు. 2014లో ఎన్నికైన ఆయన లోక్‌సభలో 86శాతం హాజరు నమోదుచేసుకున్నారు. 671 ప్రశ్నలడిగారు. 2019లో గెలిచాక అనూహ్యంగా స్పీకర్ అయ్యారు. రాజస్థాన్‌లోని కోటాకు చెందిన ఓంబిర్లా కోటా బుంది లోక్‌సభ స్థానంనుంచి మూడోసారి ఎన్నికయినారు. బిజెపికి తిరుగులేకపోవడంతో కాంగ్రెస్‌లో చేరిన మాజీఎమ్మెల్యే ప్రహ్లాద్‌గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2003నుంచి ఓంబిర్లా ఏ ఎన్నికలోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 2008లో కోటా సౌత్ స్థానంనుంచి కాంగ్రెస్‌నేత శాంతిధరివాల్‌పై గెలుపొందారు.

## ఎమ్మెల్యేల చేరికలకు ఎఐసిసి గ్రీన్ సిగ్నల్
### తేల్చి చెప్పిన దీపాదాస్ మున్షీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** కాంగ్రెస్ పార్టీలో చేరికలకు డోర్లు తెరిచే ఉన్నాయని, ఇకపైనా కూడా కొన్ని చేరికలు ఉంటాయని, దీనిపై పార్టీ హైకమాండ్‌తో చర్చలు జరిగాయని రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీలో మొదటి నుంచి ఉన్న లీడర్లు,కేడర్‌కు ప్రాధాన్యత తగ్గకుండా చూసుకుంటామని, ఆ బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉన్నదన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌ను పార్టీలో చేర్చుకోవడంపై ఆ నియోజకవర్గ కాంగ్రెస్ లీడర్‌గా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మనస్తాపం కలిగింది నిజమేనని అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన తర్వాత దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే చేరిక విషయంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అమర్యాదగా,అవమానకరంగా ఫీల్ అయ్యారని, దీన్ని పార్టీ నాయకత్వం గుర్తించిందని,ఆయనను కించపర్చడం,ఆయన ప్రాధాన్యతను తగ్గించడం పార్టీ ఉద్దేశం కాదన్నారు. పార్టీలో ఆయన సీనియర్ నాయకుడనేది నిస్సందేహమన్నారు. ఇకపైన ఇలాంటి చేరికల సమయంలో అక్కడి లోకల్ నేతలతో ముందుగానే మాట్లాడాలనే నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పీసీసీ చీఫ్ మార్పుపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు దీపాదాస్ మున్షీ బదులిస్తూ,దీనికి సంబంధించి ప్రక్రియ ముగిసిందని అంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండదని,హైకమాండ్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. పిసిసి చీఫ్ బాధ్యతలు,మార్పు విషయంలో అధిష్టానానికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు.

## 'జూడా'ల సమ్మె విరమణ

>> జీవో జారీ చేయడం జరిగిందన్నారు. అలాగే, ఉస్మానియా, గాంధీ, మెడికల్ కళాశాలల్లో హాస్టల్స్ నిర్మాణం, పునరుద్ధరణకు రూ. 204 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇక ఉస్మానియా ఆసుపత్రిని కొత్త భవనం నిర్మాణం అంశం కోర్టు పరిధిలో ఉందని మంత్రి వెల్లడించారు. అయితే, తమ ప్రభుత్వం ఆసుపత్రికి కొత్త భవనం నిర్మాణం అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తోందనీ, హెల్త్‌పాలసీలో మార్పులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. సమ్మె విరమించినందుకు జూడాలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు.మొబైల్ ఫుడ్ ల్యాబ్స్ పెంచబోతున్నామని తెలిపారు. అన్ని రకాల ఫుడ్స్ అందుబాటులో ఉన్నాయి కానీ, నియంత్రణ లేదనీ, దానిని కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేస్తామన్నారు. అంతకుముందు జూడాలతో మంత్రి దామోదర చర్చలు సఫలం కాగా తాము చేసిన డిమాండ్లపై జీవో విడుదల చేస్తేనే సమ్మె విరమిస్తామనీ, లేదంటే తిరిగి సమ్మె తప్పదని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీవోలు విడుదల చేయడంతో జూడాలు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:26/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 977983
2nd Prize Rs.7000/- 00102
3rd Prize Rs.3500/-
18808 23639 35606 43784 67034
67209 68178 71303 85909 86829
4th Prize Rs.200/-
1299 1881 2300 6552 6733 8059 8102
9110 9458 9975
5th Prize Rs.100/-
0673 1230 2097 2499 2754 3628 6070
6610 7654 7840
6th Prize Rs.50/-
0106 1109 2221 3838 5622 6810 9376
0123 1159 2443 3922 5633 6812 9407
0127 1162 2510 3925 5634 6900 9417
0160 1236 2618 4056 5699 7133 9575
0404 1341 2625 4206 5818 7173 9633
0470 1447 2654 4374 5839 7337 9720
0487 1576 2863 4597 5906 7381 9742
0520 1589 2932 4947 6091 7462 9761
0546 1625 3116 4974 6358 7683 9826
0595 1669 3341 5214 6417 7791 9967
0648 1792 3358 5236 6557 7886
0665 1994 3478 5459 6662 8117
0676 2021 3724 5494 6663 8375
0826 2109 3756 5548 6748 8560
1075 2158 3798 5604 6778 8702

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 627150
2nd Prize Rs.7000/- 16514
3rd Prize Rs.3500/-
06907 23582 30712 30841 37794
42231 49834 56068 59197 77917
4th Prize Rs.200/-
0262 3795 4731 5844 6634 7979 8070
8235 8287 8923
5th Prize Rs.100/-
0413 0659 3935 6173 6306 7275 8061
9717 9754 9933
6th Prize Rs.50/-
0012 1346 3318 4505 6295 7698 9322
0018 1476 3326 4612 6356 7722 9348
0104 1556 3341 4774 6584 7848 9352
0141 1659 3413 4875 6695 8182 9465
0316 1706 3522 4938 6766 8367 9470
0384 1712 3550 5066 6813 8485 9772
0395 1732 3633 5228 6986 8542 9792
0428 2098 3651 5346 6994 8553 9802
0536 2111 3737 5364 7100 8680 9845
0681 2120 4047 5377 7197 8685 9932
0693 2201 4111 5634 7210 8911
0875 2217 4324 5741 7248 8978
1075 2370 4371 5924 7364 9077
1077 2570 4390 5962 7435 9207
1295 2986 4451 6027 7625 9313

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:26/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 292847
2nd Prize Rs.7000/- 46582
3rd Prize Rs.3500/-
11538 29380 49701 54949 59845
66762 68441 81709 86034 87366
4th Prize Rs.200/-
1058 3437 3467 4327 4730 5988 7489
7962 8292 8702
5th Prize Rs.100/-
4224 4443 5531 6251 6608 7089 7388
7974 9240 9485
6th Prize Rs.50/-
0053 2186 3269 4451 6029 6986 8910
0072 2238 3300 4623 6103 7040 9014
0085 2265 3366 4656 6149 7104 9025
0204 2465 3447 5139 6156 7171 9037
0341 2562 3502 5222 6318 7192 9049
0517 2618 3507 5247 6396 7433 9495
0616 2645 3687 5400 6423 7882 9554
0680 2655 3730 5443 6496 8031 9600
0700 2662 3781 5584 6538 8035 9640
0765 2848 3915 5649 6564 8274 9968
0919 2969 4098 5654 6625 8288
1285 3006 4206 5699 6697 8532
1498 3021 4228 5765 6723 8546
1988 3103 4274 5776 6840 8710
2015 3184 4323 5991 6845 8733

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 166492
2nd Prize Rs.7000/- 28339
3rd Prize Rs.3500/-
05283 20079 20969 42952 51394
63169 73259 76814 93635 99321
4th Prize Rs.200/-
0671 1180 1814 3175 4044 4537 4840
5200 6001 8869
5th Prize Rs.100/-
0021 0164 1232 1569 1782 2766 3466
4369 5264 8836
6th Prize Rs.50/-
0068 1914 3451 4995 6207 7209 8917
0167 1984 3582 5141 6303 7343 8966
0241 2116 3601 5154 6454 7383 9011
0443 2172 3645 5225 6486 7556 9158
0517 2213 3908 5300 6550 7599 9307
0569 2219 3919 5386 6679 7641 9381
0613 2497 3966 5443 6782 7729 9404
0676 2608 4086 5614 6791 7835 9574
0694 2690 4148 5770 6867 8069 9628
1278 2787 4234 5818 6876 8466 9983
1357 2937 4457 5935 6883 8620
1492 2961 4518 5987 6894 8645
1537 3197 4546 6078 6942 8735
1609 3209 4754 6137 7065 8761
1893 3404 4756 6165 7089 8901

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:26/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 254271
2nd Prize Rs.7000/- 48444
3rd Prize Rs.3500/-
01414 07614 15989 18557 35224
39094 59674 68912 79155 90714
4th Prize Rs.200/-
0587 3954 4231 4476 6144 6432 7689
8383 8482 9631
5th Prize Rs.100/-
0148 3138 3495 3901 4826 5318 8008
8542 8905 9526
6th Prize Rs.50/-
0132 1314 2703 4624 6303 8097 9134
0172 1482 2793 4663 6509 8102 9187
0178 1565 3124 5188 6516 8108 9223
0595 1646 3451 5324 6713 8132 9241
0700 1684 3634 5372 6817 8471 9556
0752 1685 3692 5471 6908 8529 9829
0769 1694 3862 5476 7071 8555 9851
0832 1784 3897 5536 7163 8701 9862
0845 1872 3909 5624 7328 8712 9879
0936 1902 4009 5752 7357 8734 9929
0937 1981 4260 5796 7386 8754
0996 2168 4303 5884 7656 8964
1042 2445 4312 5939 7674 9040
1058 2514 4411 5986 7687 9068
1300 2680 4619 6196 7818 9132

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574353
2nd Prize Rs.7000/- 26480
3rd Prize Rs.3500/-
19145 31924 33962 38427 41910
58884 64184 69021 92028 92335
4th Prize Rs.200/-
0710 3013 3710 4420 5109 5462 6704
7817 8312 8797
5th Prize Rs.100/-
1201 2269 3213 3518 5239 6148 6165
7642 8140 8870
6th Prize Rs.50/-
0009 1835 3052 4975 6436 7741 9136
0291 1884 3121 5043 6814 7917 9163
0351 1909 3129 5191 7039 7953 9168
0407 2058 3246 5223 7060 7970 9284
0427 2104 3395 5284 7098 8155 9415
0512 2169 3396 5315 7226 8184 9613
0981 2172 3458 5332 7230 8201 9619
1272 2362 3548 5440 7377 8443 9844
1279 2577 3562 5517 7395 8561 9917
1506 2611 4058 5555 7401 8622 9930
1544 2652 4316 5598 7463 8766
1602 2748 4494 5709 7509 8880
1696 2812 4742 5762 7578 8894
1714 2939 4856 6106 7587 8950
1791 3009 4932 6316 7736 8976

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:26/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 749924
2nd Prize Rs.7000/- 20419
3rd Prize Rs.3500/-
25517 27548 30820 51414 57182
57506 85775 98809 98820 99700
4th Prize Rs.200/-
2596 3614 4263 4276 6824 7086 7521
7749 8062 9399
5th Prize Rs.100/-
0080 0154 0328 0886 1840 3892 5472
6084 6398 9617
6th Prize Rs.50/-
0046 1555 3100 4420 5783 6951 8936
0102 1581 3111 4445 5784 7047 9022
0363 1672 3330 4558 5809 7112 9149
0445 1690 3357 4662 5871 7320 9341
0516 1795 3501 4778 5886 7413 9516
0590 2071 3576 4910 5951 7545 9747
0697 2094 3693 4975 5986 7623 9771
0804 2131 3805 5048 6080 7774 9787
0938 2178 3837 5317 6269 7811 9844
0978 2217 3868 5379 6342 8003 9873
1301 2464 3898 5400 6440 8060
1317 2553 3911 5423 6521 8106
1430 2685 4177 5581 6730 8681
1506 2760 4256 5691 6744 8804
1520 2836 4301 5762 6947 8875

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 417288
2nd Prize Rs.7000/- 17677
3rd Prize Rs.3500/-
09418 20892 21694 29671 77085
77163 77664 83250 95432 97089
4th Prize Rs.200/-
0614 1167 1479 5700 6418 7977 8606
8621 8723 9305
5th Prize Rs.100/-
0217 2836 3369 3853 3862 4341 5116
5211 7472 8483
6th Prize Rs.50/-
0157 1595 2431 4784 6517 8016 9590
0230 1624 2578 4905 6561 8066 9614
0323 1639 2680 4948 6588 8241 9688
0633 1685 2878 4950 6603 8252 9710
0646 1757 2939 5206 6703 8425 9799
0666 1810 3213 5462 6768 8428 9809
0701 1867 3361 5473 6784 8475 9881
0949 1868 3365 5737 7037 8666 9899
1058 1927 3535 5749 7057 8680 9912
1141 2041 3684 5904 7314 8688 9993
1173 2043 3731 5972 7717 8690
1278 2083 3892 6213 7719 8812
1381 2112 3943 6380 7817 8937
1567 2280 4126 6386 7865 8961
1593 2347 4592 6493 7901 9396

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:26/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 823685
2nd Prize Rs.7000/- 83771
3rd Prize Rs.3500/-
12836 24987 27657 30607 32790
32899 45308 74962 85790 98519
4th Prize Rs.200/-
0495 0991 3536 4109 6346 6370 6980
8134 9002 9975
5th Prize Rs.100/-
1922 3912 4051 4650 5772 6683 7818
8300 8528 9537
6th Prize Rs.50/-
0024 2174 3562 4524 6196 7877 9198
0196 2179 3565 4663 6321 7881 9204
0252 2297 3568 4868 6501 7890 9306
0275 2338 3841 4975 6605 8007 9451
0347 2363 3981 5125 6644 8033 9489
0819 2490 4080 5254 6748 8055 9607
0867 2508 4097 5458 6997 8164 9642
0916 2767 4101 5561 7070 8680 9818
1455 2842 4232 5562 7078 8760 9963
1523 2855 4246 5577 7225 8764 9968
1612 2878 4262 5702 7241 8818
1852 3035 4339 5706 7314 8856
1983 3457 4341 5741 7660 8869
1994 3492 4349 5861 7715 9024
2144 3533 4457 6039 7738 9080

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 942428
2nd Prize Rs.7000/- 46979
3rd Prize Rs.3500/-
00384 03674 03691 08055 16099
17012 34802 63427 74684 95192
4th Prize Rs.200/-
3383 4874 5750 6206 6564 6570 6823
7511 7528 9228
5th Prize Rs.100/-
1424 2647 3173 3915 4955 5709 8160
8166 8831 9160
6th Prize Rs.50/-
0021 1479 2744 4963 6747 7884 9362
0353 1483 2755 5000 6754 7962 9396
0383 1635 2862 5156 6837 8089 9490
0439 1727 2938 5189 6839 8197 9500
0449 1923 3015 5267 6912 8251 9510
0626 1974 3077 5678 6970 8280 9523
0904 2211 3414 5720 6976 8406 9560
1049 2215 3752 5729 7091 8812 9564
1095 2249 4090 5775 7097 8920 9631
1100 2379 4200 5827 7248 8960 9802
1292 2391 4244 6001 7306 9010
1348 2424 4275 6121 7325 9118
1363 2457 4292 6278 7402 9195
1393 2633 4809 6355 7459 9256
1441 2708 4816 6426 7764 9309

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:26/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 697204
2nd Prize Rs.7000/- 86442
3rd Prize Rs.3500/-
18238 18594 29600 29969 31611
42387 42873 53373 53720 75232
4th Prize Rs.200/-
1264 1319 3355 5008 5644 7447 7797
7937 8770 8948
5th Prize Rs.100/-
3266 3365 4444 5395 6494 7151 7523
8273 8702 9159
6th Prize Rs.50/-
0220 1665 3191 4663 6077 7897 9275
0289 1923 3260 4776 6164 8027 9433
0480 1939 3512 4829 6206 8044 9437
0487 2075 3671 4918 6458 8061 9578
0566 2185 3945 4961 6469 8177 9640
0577 2199 4010 5058 6563 8261 9720
0882 2418 4032 5083 7027 8356 9721
1011 2461 4037 5225 7113 8463 9829
1081 2666 4086 5241 7481 8550 9868
1163 2695 4125 5315 7499 8558 9877
1256 2718 4126 5385 7595 8761
1361 2876 4335 5502 7691 8812
1528 2879 4363 5575 7707 8931
1529 2918 4523 5836 7810 9113
1620 3051 4615 5943 7864 9183

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 574732
2nd Prize Rs.7000/- 17329
3rd Prize Rs.3500/-
17729 28520 39639 41361 52702
63416 74481 74866 85249 96113
4th Prize Rs.200/-
1546 1863 2822 3968 4207 4596 6188
7320 8051 9429
5th Prize Rs.100/-
1964 2163 2666 6908 7203 7711 7998
8674 8865 9299
6th Prize Rs.50/-
0007 1609 2921 4312 5595 7581 8917
0163 1676 2926 4317 5629 7661 8961
0186 1762 2927 4320 5928 7667 9002
0249 1801 2999 4332 6061 7806 9042
0272 1859 3020 4464 6127 7828 9191
0843 1946 3066 4542 6285 7892 9252
1072 1965 3091 4624 6403 8224 9359
1107 2164 3140 4686 6529 8241 9381
1216 2177 3163 4871 6668 8419 9397
1362 2292 3256 4991 6680 8423 9572
1402 2387 3472 5113 6747 8565
1446 2459 3670 5480 6814 8642
1528 2464 3746 5509 7029 8743
1530 2604 3747 5532 7376 8850
1539 2657 3767 5543 7419 8878



బుధవారం లోక్‌సభలో ప్రధానిమోడీ, రాహుల్ కరచాలనం దృశ్యం

## ఆకట్టుకున్న ప్రధాని మోడీ, రాహుల్ కరచాలనం

**న్యూఢిల్లీ,జూన్ 26:** లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నికయిన వేళ సభలో బుధవారం ఆసక్తికరపరిణామం చోటుచేసుకుంది. ఎన్నికైనట్లు ప్రొటెమ్ స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌ప్రకటించిన వెంటనే ప్రధానిమోడీ, ఇండియాకూటమి నేత రాహుల్‌గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజులు బిర్లాస్థానం వద్దకువెళ్లి స్పీకర్ ఆసనం వద్దకు తోడ్కొని వెళ్లేందుకు వచ్చారు.
అదే సమయంలో రాహుల్ గాంధీ ప్రధానిమోడీ కరచాలనం చేసుకుని ఒకరినొకరు పలకరించుకోవడం సభలో సభ్యులను ఆశ్చర్యపరిచింది. అనంతరం స్పీకర్ బిర్లాను తోడ్కొని ఆసనం వద్దకు వెళ్లిఅక్కడ కూర్చున్న అనంతరం ఆయన్ను అభినందించి వేదికనుంచి నిష్క్రమించారు.

# '6 లేన్ల దారి' ఇవ్వండి

>> నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు- మహబూబాబాద్- ఇల్లెందు-కొత్తగూడెం వరకు రహదారాని (ఎన్‌హెచ్-930పి) జాతీయ రహదారిగా ప్రకటించారని,ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి సిఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ వాసులు భద్రాచలం వెళ్లేందుకు 40.కి.మీ దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్‌గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు(165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్రమంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి వెంట డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు. హైదరాబాద్-విజయవాడ(ఎన్‌హెచ్65) జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాల్సి ఉందని కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజుకు 60వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని,వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని సిఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని,తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఎన్‌హెచ్ఎఐ,కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఆరు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-సోమశిల-కరివెన-నంద్యాల(ఎన్‌హెచ్-167కె) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కేంద్రమంత్రికి సిఎం తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ.పనులకు,ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-నంద్యాల రహదారి(ఎన్‌హెచ్-167కె(హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో(ఎన్‌హెచ్765కె) 67 కిలోమీటర్ వద్ద(కల్వకుర్తి) ప్రారంభమవుతుందని,ఎన్‌హెచ్ 167కె జాతీయ జాతీయ రహదార పనులు చేపట్టినందున హైదరాబాద్-కల్వకుర్తి వరకు ఉన్న(ఎన్‌హెచ్ 765కె) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-కరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యే లోపు హైదరాబాద్-కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం(ఎన్‌హెచ్ 765) మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్గంలో నిత్యం ఏడువేలకు పైగా వాహన రాకపోకలు సాగిస్తాయని, ఈ నేపథ్యంలో ఆమ్రాబాద్ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంథని నుంచి సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారని,మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు,మాజీ స్పీకర్ శ్రీపాదరావు గతంలో ప్రాతినిధ్యం వహించారని కేంద్ర మంత్రిని సిఎం తెలియజేశారు. ఇప్పటి వరకు జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని,తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. ఈ రహదారి పూర్తయితే ఎన్‌హెచ్-565,ఎన్‌హెచ్-353సీ అనుసంధానమవుతాయని, తెలంగాణ,మహారాష్ట్ర,చత్తీస్‌గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుందని, దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని సిఎం వివరించారు.

## పార్టీ మారొద్దు.. తొందరపడకండి

>> ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై ఎమ్మెల్యేలతో మాజీ సిఎం కెసిఆర్ చర్చించారు. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు పలు కీలక సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారొద్దని సూచించారు. దాదాపు 2 గంటలకు పైగా జరిగిన ఈ సమావేశం ముగిసింది.ఆనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఫామ్ హౌస్ నుంచి వెళ్లిపోయారు.
ఈ సమావేశంపై మాజీ మంత్రి మాట్లాడుతూ.... కెసిఆర్‌తో చాలా విషయాలు చర్చించామన్నారు. అవన్నీ సీక్రెట్, బయటకు చెప్పడం కుదరదు అని పేర్కొన్నారు. కాగా, మంగళవారం కూడా గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలతోనూ గులాబీ బాస్ కెసిఆర్ సమావేశం అయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.6.40,
శతభిష ఉ.11.36,
వర్జ్యం సా.5.37-7.07,
దు.ఉ.10.05-10.59, 2) మ.3.22-4.15
శుభసమయం : ఉ.7.26-8.15,
2) సా.4.30-5.15
రాహుకాలం : మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన యత్నాలు అనుకూలిస్తాయి. అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృషభం:** చేపట్టిన పనులు స్వల్ప ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల, సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**సింహం:** ఋణాలు తీరి ప్రశాంతత పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కన్య :** బంధువుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సంతానం నుండి శుభవార్తలు

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. విలువైన వస్తువులు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల ప్రోత్సాహంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందర పాటు వద్దు.

**కుంభం:** చేపట్టిన కార్యక్రమాలలో ఎదురైనా ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందును. కొత్త కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మాచర్ల మాజీ ఎమ్మెల్యే 'పిన్నెల్లి' అరెస్టు



**నరసరావుపేట, జూన్ 26 ప్రభాతవార్త:** మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి ఆయనపై కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా పోలింగ్ రోజున ఈవిఎంల ధ్వంసం కేసులో ఆయన నిందితునిగా ఉన్నారు. దీంతో పాటు బెదిరింపు, దౌర్జన్యం కేసులు కూడా పోలీసులు నమోదు చేశారు. గత నెల 13వతేదీ నుండి ఆయన కోర్టు ఇచ్చిన బెయిల్‌తో బయట ఉన్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజూ ఎస్పీ కార్యాలయంలో ఆయన సంతకం చేసి వస్తున్నారు. అదే విధంగా మాచర్ల నియోజకవర్గానికి సైతం దూరంగా ఉంటున్నారు. పోలీస్ ఆంక్షలతో నరసరావుపేటలోని మాజీమంత్రి అనీల్‌కుమార్ యాదవ్ ఇంట్లో నివాసం ఉంటున్నారు. బుధవారం హైకోర్టు ఆయనను కేసుకు సంబంధించి బెయిల్ పిటీషన్‌లను డిస్‌మిస్ చేసింది. ముందస్తు బెయిల్‌కు కోర్టు నిరాకరించింది. దీంతో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ అనివార్యంగా మారింది. హైకోర్టు తీర్పుతో పల్నాడు జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆయన ఉంటున్న నివాసం వద్దకు వెళ్ళి వారు అదుపులోకి తీసుకునేందుకు బలగాలను మోహరించారు. కోర్టు తీర్పును ఆయనకు వివరించి విచారణకు సహకరించాలని పోలీసులు ఈ సందర్భంగా కోరారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులతో పాటు ఎస్పీ కార్యాలయానికి వెళ్ళారు. ఎస్పీ కార్యాలయం వద్ద సైతం గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్ సమాచారంతో నిరసన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ కార్యాలయం వద్ద బారికెడ్లు, ఇనుప ముళ్ళకంచెలు ఏర్పాటు చేశారు. హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి గట్టి ఎదురుదెబ్బ తగలడంతో ఆయనను విచారణ అనంతరం కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు వద్దని చెప్పినా కేసీఆర్ వినలేదు

### పదేళ్లు అధికారంలో ఉండి కేసులు ఎత్తివేయాలనడం బాధ్యతారాహిత్యం: టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం సరికాదని చెప్పినా అప్పటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ అన్నారు. డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేయడంతోనే ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని పేర్కొన్నారు.. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైనింగ్‌కు ముందు బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారనీ, మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందనీ, మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయిందనది పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణ మెటీరియల్ సక్రమంగా లేదు నిర్వహణ కూడా సరిగా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు వెల్లడించారని గుర్తు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకు రాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుందనీ, తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరామని చెప్పారు. ప్రభుత్వం ఇంజనీర్ల సూచనలను బేఖాతర్ చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. విచారణ కమిషన్ వేయాలని కోరిందే బీఆర్ఎస్ అనీ, కమిషన్ వేస్తే వాస్తవాలు బయటికి వస్తాయని అసెంబ్లీలో ఆ పార్టీ కోరిందని పేర్కొన్నారు. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలనీ, విచారణ కమిటీని రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారనీ, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తనపై ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యమనీ, బీఆర్ఎస్ పాలనలో తనపై నమోదు చేసిన కేసులు ఎత్తి వేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. బొగ్గు గనులను వేలం వేయడమంటే అది ప్రైవేటీకరణకు దారి తీస్తుందనీ, బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలన్నింటిపై విచారణ జరపించాలని ఈ సందర్భంగా కోదండరామ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


## 5వ తేదీన 'కోల్ బెల్ట్ బంద్'

### కెసిఆర్ చేసిన పాపానికి ప్రమాదంలో సింగరేణి: కూనంనేని




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్26:** కెసిఆర్ చేసిన పాపానికి సింగరేణి ప్రమాదంలో పడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.సింగరేణిని ఆదానీ,అంబానీలు కొనుగోలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని, ఆ కుట్రకు కెసిఆర్ సహక రించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలేని బుధవారం సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మా ట్లాడారు.సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కొత్త బొగ్గు గనులను సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూలై 5వ తేదీన 'కోల్ బెల్ట్ బంద్' నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. సింగరేణి కార్మికుల ఉద్యమానికి మద్దతుగా కార్మికులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జూలై 5వ తేదీ నుంచి 15 రోజుల పాటు నిరసన ప్రదర్శనలు,నిరాహార దీక్షలు,జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయడం లేదని కిషన్‌రెడ్డి చెప్పారని,కానీ ఇటీవల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన కిషన్‌రెడ్డి అబద్దాలు చెప్పారని అన్నారు. ఇప్పుడు కొత్త బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించే నరేంద్రమోడీ కుట్రలో కిషన్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారని అన్నారు. కిషన్‌రెడ్డి సౌమ్యుడుగా ఇన్ని రోజులు అనుకున్నాం కానీ తెలంగాణ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. గతంలో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన బొగ్గు గనుల లీజు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గుగనుల వేలం విషయంలో ధైర్యంగా ఉండాలని, ప్రజల తరపున పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 26ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వ హిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లలో నిత్యాన్నదానం ట్రస్ట్‌కు దాతలు భారీగా విరాళాలిస్తున్నారు. బుధవారం తమిళనాడు చెన్నైకు చెందిన ఇన్నోటైజ్ ఇండియా లిమిటెడ్ సంస్థ బాలకృష్ణనుకుమార్ 10లక్షలు రూపాయలు విరాళాలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ మొత్తాన్ని బుధవారం ఉద యం అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ ఎం.రాజేంద్రకుమార్‌కు మునిపాల కటేశ్వర్లు అందజేశారు. భక్తులకు నిరంతరాయంగా టీడి అని తెలియకుండా అన్నప్రసాదాలు వడ్డిస్తుండటం దాతలు నుండి విరాళాలకు ప్రోత్సాహంగా మారింది.

## రూ.కోటి విరాళమిస్తే ఉదయాస్తమానసేవ దర్శనం

**తిరుమల, జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనేగాక విదేశాల్లోఉన్న భక్తులు ఎవరైనా ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానానికి కోటిరూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడుకొండలస్వామి జీవితాంతం తనివితీరా ఆర్జిత సేవలు వీక్షించే భాగ్యంకలుగుతుంది. ఈ భారీ నిధులతో దక్షిణభారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలనిర్మాణం జరుగుతోంది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవా కార్యక్రమాల్లో వైద్య,విద్యారంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత అధునాతన పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను టిటిడి ఆధ్వర్యంలో 2021 అక్టోబర్‌లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరుపతిలో ప్రారంభించారు. లక్షలాదిరూపాయలు ఖర్చుతో కూడుకున్న చిన్నపిల్లల గుండె వ్యాధులకు సంబంధించిన శస్త్రచికిత్సలను టిటిడి సహకారంతో ఉచితంగా చేస్తోంది. ఇప్పటివరకు 200పైగా గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా చేశారు. శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీ వైద్యాలయంగా తీర్చిదిద్దేందుకు టిటిడి దాతల సహకారం కోరింది. తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పె షాలిటీగా తీర్చిదిద్దేందుకు కోటి రూపాయలు, విరాళాలిచ్చిన దాతలకు అపూర్వఅవకాశం కల్పిస్తోంది. టిటిడిలో సేవా టిక్కెట్లుగా తాత్కాలికంగా నిలుపుదలచేసిన ఉదయాస్తమా నసేవ టిక్కెట్లను దాతలకు అందుబాటులోకి తీసుకువచ్చింది. టిటిడి వద్ద నిల్వ ఉదయా స్తమాన సేవ టిక్కెట్లను పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలకు కోటిరూపాయలు, ఆపైగా విరాళాలిచ్చిన దాతలకు కేటాయిస్తున్నారు.

ఈ సేవా టిక్కెట్లు పొందిన భక్తులను 25 సంవత్సరాలుపాటు అనుమతించి, ఏడాదిలో ఒకరోజు ఆరుమంది భక్తులను సేవలన్నిటికీ అనుమతిస్తారు. ఏడుకొండల స్వామికి ఆగమోక్తంగా ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30 గంటలకు జరిగే సుప్రభాత సేవ నుంచి తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవ, డోలోత్సవం, వసంతోత్స వం, సహస్రదీపాలంకరణసేవ ఇలా అన్ని సేవలతో బాటు రోజంతా అన్ని సేవలకు ఈ టిక్కెట్లు కలిగిన భక్తులను అనుమతిస్తారు. దాతలు ఆన్‌లైన్‌లో టిటిడి వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

## మీచిరునవ్వే మీ వ్యక్తిత్వానికి ప్రతిబింబం

### స్పీకర్ ఓంబిర్లాను అభినందించిన ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జూన్ 26:** ఎన్డీయే ప్రభుత్వంలో వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికయిన ఓంబిర్లాను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అభినందించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్‌గా ఆయన కీలక పాత్రపోషిస్తారని విశ్వాసం వ్యక్తంచేసారు. వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైన మీకు లోక్‌సభ సభ్యులందరి తరపున శుభా భినందనలు తెలుపుతున్నట్లుమోడీ ఆయనకు కరచాలనంచేస్తూ అభినందించారు. కొన్ని దశాబ్దాలుగా సభాపతిగా చేసినవారంతా ఎలాంటిపోటీని ఎదుర్కొ నలేదు. మీరు ఎన్నికలో గెలిచి చరిత్ర సృష్టించారని అన్నారు. గడచిన ఐదేళ్లలో స్పీకర్‌గా మీ పదవీకాలంలో సభ 97శాతంపని చేసిందని, పాతికేళ్లలోనే ఇది అత్యధికం కావడం విశేషం అన్నారు. కొత్త ఎంపిలకు మీరు స్ఫూర్తిగా నిలు స్తారని, మీ మధురమైన చిరునవ్వుతో సభ ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుందని మోడీ ప్రశంసించారు.

## మహారాష్ట్ర కేసులో వాదించిన న్యాయవాదులే బిఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టుకు: కెసిఆర్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్26:** కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై పిర్యాదు చేసి మూడునెలలు దాటినా ఇప్పటి వరకు స్పీకర్ చర్యలు తీసుకోలేదని, ఇదే విషయంపై సుప్రంకోర్టును ఆశ్రయిస్తామని బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. మహారాష్ట్ర కేసులో ఏ న్యాయవాదులైతే వాదించారో, వారినే బిఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో వాదనలకు ఎంచుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీని వీడుతుండటంతో కెసిఆర్ తన వ్యవసాయ క్షేత్రంలో అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. రానున్న రోజులు తమకే భవిష్యత్తు ఉంటుందని సమావేశమైన వారికి కెసిఆర్ సూచించినట్లుగా సమాచారం.

అనంతరం రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై సహచర పార్టీ శ్రేణులతో చర్చించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడటంపై పార్టీ సీరియస్‌గా దృష్టి పెట్టిందన్నారు. ఈ అంశంపై గతేడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునే ప్రాతిపదికగా తీసుకొని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిద్దామని తెలిపారు.

## కల్యాణలక్ష్మిచెక్కుల పంపిణీలో జాప్యం

### ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్26:** కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందో వివరణ ఇవ్వాలని తెలంగాణ ప్రభుతాన్ని హైకోర్టు ఆదేశించింది. హుజురాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకరన అడ్డుకుంటున్నా రంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని కోర్టు ముందు విన్నవించారు. ఈనెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్‌రెడ్డి న్యాయస్థానాన్ని కోరారు. కౌశిక్‌రెడ్డి పిటీషన్‌పై బుధవా రం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం చెక్కులను పంపిణీ చేయ కుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగు తోందో వివరణ ఇవ్వాలని అధికారులను కోర్టు ఆదేశించింది.



బుధవారం తన నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



**-'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు మంత్రి లోకేష్ భరోసా**

**- సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులుతీరిన ప్రజానీకం**

**అమరావతి, జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి:** కష్టాల్లో ఉన్న వారికి అం డగా నేను న్నాంటూ స మ స్యల పరిష్కా రం కోసం 'ప్రజా దర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ భరోసా నిచ్చారు. బుధవారం ఉండవల్లి నివాసంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వచ్చిన ప్రజలకు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని అనానరు.

ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబందిత శాఖలకు పంపాలని సిబ్బందిని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం:** మధాహ్నాభోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నమధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీన్ని రూ.5వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వటం లేదని , అందుకయ్యే గ్యాస్‌కూడా తమ జీతం డబ్బుల నుంచి ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందటం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. వైకాపా ప్రభుత్వంలో తమ సమస్యలు వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిషానకరం అవుతాయని భావించి ప్రజాదర్బార్‌కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీనిచ్చారు.


**దివ్యాంగులకు పెన్షన్ అందించండి:** దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగఆఇంచే తాను అనారోగ్యానికి గురై ఇంటికి పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబిబిఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ పరికరాల మంజూరులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తాం: ఎపి మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వస్తామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు.వ్యవసాయరంగంలో తీసుకుని వచ్చే ప్రతి మార్పు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. వ్యవసాయ కమిషనరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, సహకారశాఖ అధికారులతో ఆయన పలు అంశాలపై సమీక్షను నిర్వహించారు.గత ప్రభుత్వం రైతు సంక్షేమం పేరిట వారికి తీరని ద్రోహం చేసిందన్నారు.ఆ ప్రభుత్వ హయాంలో రైతు సంఘాల పేరుతో వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. వాటిపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. గత ఐదేళ్లలో రైతులకు వ్యక్తిగతంగా ఒక్క యంత్ర పరికరం కూడా అందించలేదని విమర్శించారు. రంగుల పేరుతో వృథా ఖర్చులు చేయవద్దని ఈ సందర్భంగా ఆదేశించారు. అన్ని జిల్లాల్లో భూసార పరీక్షలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎరువులు తీసుకునే రైతులు ముందుగా డబ్బు చెల్లించాల్సి న పనిలేదని పేర్కొన్నారు. ఉద్యాన రైతులకు రాయితీ మొత్తాన్ని సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కె.అచ్చెన్నాయుడు అధి కారుల్ని ఆదేశించారు. గత అయిదేళ్లలో రాయితీలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొ న్నారు. మత్స్య విశ్వవిద్యా లయంలో ఫిషర్‌మెన్ కోటా కింద మత్స్యకారుల పిల్లలకు ప్రాధాన్యమివ్వాలని... అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. విజయవాడలోని పశుసంవర్ధకశాఖ డైరెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం ఆయన అధికారులతో సమావేశం అయ్యారు. ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెంచడంతోపాటు అంతర పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. మత్స్యకారులకు రాయితీపై కోల్డ్‌స్టోరేజి యూనిట్లు, బోట్లు, ఇతర పరికరాలు అందించాలని, ప్రధాని మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని వందశాతం వినియోగించుకోవాలని చెప్పారు.

## ఎన్నికల నిధుల దుర్వినియోగం! పిసిసి చీఫ్ షర్మిలపై తీవ్ర ఆరోపణలు చేసిన సుంకర పద్మశ్రీ



**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ వర్గాల్లో వివాదం ముదురుతుంది.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై వర్కింగ్ ప్రెసి డెంట్లు సుంకర పద్మశ్రీ,రాకేష్‌రెడ్డిలు తీవ్ర ఆరోపణలు చేసారు. ఏపీ ఎన్నికల సమయంలో అధిష్టానం నుంచి వచ్చిన నిధుల్లో షర్మిలా,.ఏపీ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ అవినీతికి పాల్ప డ్డారంటూ వారు అభియోగించారు.ఇదే అంశంపై విజయవాడ పీసీసీ కార్యాల యం వద్ద కొందరు కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఆందోళన చేసారు, సుంకర పద్మశ్రీ ఈ అంశంపై ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసారు.ఆమె మీడియాలోను ఈ ఇద్దరి నేతలపై తీవ్ర ఆరోపణలు చేసారు.ఈ నేపథ్యంలో ఏపీసీసీ క్రమశిక్షణ కమిటీ వారం రోజులుగా వారి ఆరోపణలపైన వివరణ ఇవ్వా లంటూ పద్మశ్రీ,రాకేష్‌రెడ్డి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులకు సమా ధానంగా పద్మశ్రీ. రాకేష్ రెడ్డి ఓ లేఖను పంపించారరు. పీసీసీ అధ్యక్ష రాలు అన్ని కమిటీలను రద్దు చేసినట్లు ఈనెల20న ప్రకటించారన్నారు.

## సమష్టిగా భక్తులకు సంతృప్తికర సేవలందిద్దాం

**- టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా శ్యామలరావు బాధ్యతలు**




**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్‌లో వివిధ రకాలుగా పనిచేస్తున్న అధికారులు, ఉద్యో గులు, సిబ్బంది సమిష్టిగా భక్తులకు మెరుగైన సేవలందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు కోరారు. ఇందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, చిన్నపాటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సూచించారు. టిటిడి ఇఒగా జె.శ్యామలరావు 16వతేదీ ఆదివారం తిరుమలలో స్వామి సన్నిధిలో సాంప్రదాయంగా బాధ్యతలు చేపట్టిన ఈయన పదిరోజులపాటు తిరుమల లోనే ఉండి భక్తులకు దర్శనం,వసతి, లడూ ప్రసాదాలు, ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, రద్దీ పెరిగినపుడు వెలుపల క్యూలైన్ల క్రమ బద్ధీకరణ ,ఆలయంలో స్వామివారికి సేవలు నిర్వహణ, కైంకర్యాలు వాటిపై పూర్తిస్థాయిలో పట్టుసాధించారు. సామాన్యభక్తులకు సంతృప్తికర సేవలందించినపుడే వారు గోవిందుని దర్శనం చేసుకుని సంతోషంగా తిరుగు ప్రయాణం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తిని ఉద్యోగులకు కలిగించారు. బుధవారం మధ్యాహ్నం తిరుపతికి చేరుకుని టిటిడి పరిపాలన భవనంలో ఇఒగా ఆయన తన విధులను నిర్వహించారు.

ఇక్కడ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని ఆప్యాయంగా పలకరించి వారినుండి అభినందనలు అందు కున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి తనవంతుగా పూర్తిస్థాయి సహాయసహకారాలు అందిస్తానని, సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించి,సంస్థకు మరింత మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావును టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహాకిశోర్, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, రామచంద్రయాదవ్, గోల్కొండ వెంకటేశ్, వంకీపురం పవన్, హేమలత, డిప్యూటీ ఇఒలు తదితరులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలోని 543గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమిస్తాం: ఎపి మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**- ఫిర్యాదుల స్వీకరణకు డబ్బాల ఏర్పాటు - బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరిస్తాం**




**విజయవాడ. జూన్ 26, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 543 గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియ మిం చను న్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు మేలు చేకూర్చే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని పునరుద్ధరించ నున్నట్లు 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం లో అమలైన విధంగానే దీన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ ఇచ్చేందుకు వైటీసీ కేంద్రాలను తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఐటీడీఏ ద్వారా గిరిజన గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాలని నిర్ణయించామన్నారు. గిరిజన సంక్షేమశాఖపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాటాడారు.. గిరిశిఖర గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఫీడర్ అంబులెన్స్‌లను తీసుకొస్తాం' అని మంత్రి తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో ఫిర్యాదుల స్వీకరణ, డబ్బాలు ఏర్పాటు చేస్తాం. ఆహార నాణ్యనత, వసతుల కొరత, భద్రత ఇతర ఏ ఇబ్బందులున్నా విద్యార్థులు ఫిర్యాదులు రాసి అందులో వేయవచ్చు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ప్రత్యేక అధికారులను నియమించి వాటిపై విచారణ చేయిస్తాం. గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ వాహనాలు సమయానికి రావడం లేదని తెలిసింది. రేషన్ దుకాణాల ద్వారా సరకులు అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

## వీఆర్ఎస్ తీసుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాసరాజు

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస రాజు వీఆర్ఎస్ తీసుకున్నారు కొద్దిరోజుల క్రితం వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు శ్రీనివాస రాజు..అయితే, శ్రీనివాస్ రాజు దరఖాస్తుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ అమోదం తెలిపారు. కాగా, టీడీపీ ఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావును నియమించింది. దీంతో ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లుగా తెనుస్తోంది. కొద్ది రోజుల క్రితమే తెలంగాణ నుంచి రిలీవై ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేసిన శ్రీనివాసరాజు..నాలుగేళ్ల పాటు తెలంగాణలో విధులు నిర్వహించారు.

## వెంకన్న దర్శనాలకు పెరుగుతున్న డిమాండ్

### ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదలైన గంటలోపే బుకింగ్



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ... కలియు గప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటే శ్వర స్వామిని మరింత దగ్గరగా తనివితీరా వీక్షించేందుకు వీలుగా అందుబాటులో ఉంచుతున్న ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సామాన్య భక్తుల నుండి భలే ఆదరణ లభిస్తోంది. శ్రీవారి దర్శనాలకు సంబంధించి 90రోజుల ముందు గానే ఆన్‌లైన్‌లో ప్రతినెల 18వతేదీ నుండి 26వతేదీ వరకు విడుదలచేసే అన్ని రకాల దర్శనాలను భక్తులు బుక్ చేసు కునేందుకు వేచిచూడటం, గంటల సమయం లోనే ఈ టిక్కెట్లన్నీ బుక్‌అయిపోవడం జరుగు తోంది. తాజాగా రానున్న సెప్టెంబర్ నెలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానమ్ విడుదల చేసిన అన్ని రకాల దర్శనాల ఆన్‌లైన్ టిక్కెట్ల లో పలు ఆర్జితసేవల టిక్కెట్లను 25నిమిషాల వ్యవధిలోనే భక్తులు బుక్‌చేసుకోవడం జరిగింది. ఆర్జితసేవల్లో వేకువజామున గోవిం దునికి జరిగే సుప్రభాత సేవ, తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, డోలో త్సవం, వసంతోత్స వం, సహస్రదీపాలం కార సేవలు ఉన్నాయి. ఇవిగాక వారపు సేవలు అష్ట దళ పాదపద్మా రాధన, సహస్రకళశాభిషేకం, తిరుప్పావడ సేవలు ఉంటాయి. ఈ సేవల టిక్కెట్లన్నీ సెప్టెంబర్‌నెల కోటా బుక్ అయ్యా యి. అలాగే వేకువజామున అంగప్ర దక్షణ టోకెన్లు శుక్రవారం మినహాయించి మిగి లిన అన్నిరోజుల్లోనూ 2.30గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యే క దర్శనాల టోకెన్లను రోజుకు వెయ్యి లెక్కన 10 నిమిషాల్లోనే బుక్‌చేసుకున్నారు. ప్రతిరోజూ 300 రపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లకు సంబంధించి రోజుకు 25వేల టిక్కెట్లు 2గంటల వ్యవధిలో బుక్ అయ్యాయి. దీన్నిబట్టి భక్తులు స్వామివారి దర్శ నాలకు ఏ మేరకు ఆసక్తిచూపు తున్నారనేది తెలుస్తుంది. టిటిడి కూడా ఎప్పటికప్పుడు భక్తు లకు సంతృప్తికర, సులభ దర్శనం చేయిం చేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతిరోజూ తిరు మలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు 90వేలమంది వరకు ఉండటం విశేషం.

## ఎపి సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి బాధ్యతల స్వీకారం

**సచివాలయం,జూన్ 26,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం,అభివృద్ధి ప్రజలు ఆశించిన మేరకు చేస్తుందని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.రాష్ట్ర సచివాలయం 3వ భవనం మొదటి అంతస్థులో కుటుంబ సభ్యులతో పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంఘీక సంక్షేమ, వికలాంగులు,వయోవృదు ్ధల సంక్షేమ,గ్రామ సచివాలయ,వాలంటీర్ల శాఖ మంత్రిగా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.తనపై నమ్మకంతో ముఖ్య మంత్రి అప్పగించిన ప్రజాసంక్షేమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లా శింగరాయకొండలో ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఆర్ట్ ్స గ్రూప్‌సిఈసి (80సీట్ ్స) తోపాటు ఎంపిసి 40సీట్స్, బైపిసీ 40సీట్స్ అదనంగా మంజూరు చేస్తూ,పైలట్ ప్రాజెక్టు క్రింద బాపట్ల జిల్లా నాగులపాలెం బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాలకు సరఫరా చేయ బడిన కూరగాయలు,పండ్లు,గ్రుడ్లు మొదలగు సామాగ్రి తాజాగా విద్యా ర్థులకు అందించేందుకు అనువుగా కోల్ట్ స్టోరేజ్ యూనిట్‌ను మంజూరు చేస్తూ,అదేవిధంగా విద్యార్థులకు వేడి నీటిని అందించేందుకు పాఠశాల్లో సోలార్ వాటర్ హీటర్ సౌకర్యం కూడా కల్పిస్తూ మూడు ఫైల్స్ పై మంత్రి సంతకాలు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం

మునిసిపల్ కౌన్సిల్ వేములవాడ

"ఇ"-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

E1/508/VMD/MGF/PT/2024. A) వేములవాడ మునిసిపాలిటీలోని జగిత్యాల బస్ స్టాండ్ ప్రాంగణంలో మునిసిపల్ సాధారణ నిధులతో బహిరంగ మరుగుదొడ్ల నిర్మాణం. B) మొత్తం అంచనా ధర: రూ.15.00 లక్షలు. 2) పనుల సంఖ్య (1). 3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 27.06.2024. 4) బిడ్స్ స్వీకరణకు చివరి తేది: 04.07.2024 సా.04.30గం. వరకు. 5) ప్రైస్ బిడ్ తెరచు తేదీ, సమయం : 04.07.2024 సా.04.45గం. ఆపైన.

సం/-. కమిషనర్, వేములవాడ మునిసిపాలిటీ తరఫున.

DIPR.No.1156-PP/CL/Advt/1/2024-25 తేదీ: 26.06.2024

వార్త

పనిని మరిచిపోవడం నేరం, సోమరిగా ఉండటం మరింత నేరం, పనిని విస్మరించి కుంటిసాకులు చెప్పడం మహానేరం.

-దిజ్రేలి

# నేతల ఫీట్లు పేదల పాట్లు

అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో కాలం గడుపుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు ఆందోళన కలిగించే సమస్యలపై దృష్టిసారించలేకపోతున్నారు.ప్రజలపై ఎలా భారం వేసి ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ధ్యేయంగా ప్రభుత్వంలోని పెద్దలు ఆలోచిస్తుంటే, వేసిన భారాన్ని ప్రభుత్వ వ్యతిరేకంగా మార్చడానికి ప్రతిపక్షనేతలు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకానీ సమస్యను పరిష్కరించడానికి రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా పని చేయలేకపోతున్నారు.ఇటీవలకాలంలో రేట్లు పెంచే కార్యక్రమం ఉధృతమైందని చెప్పొచ్చు. అంటే గత ప్రభుత్వాల కాలంలో పెంపు కార్యక్రమం లేదనికాదు. అప్పుడు కూడా ఉంది.గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధరలు పెంచినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ఇది అన్యాయం, అక్రమం అని నిలదీసి ప్రజలను సమీకరించి ఉద్యమానికి నడుంకట్టింది.పరిస్థితుల దృష్ట్యా పెంచక తప్పలేదని అప్పట్లో కాంగ్రెస్ పెద్దలు సెలవిచ్చారు. ఇప్పుడు అదే రివర్స్ జరుగుతోంది.ఇతర సమస్యలు ఎలా ఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ చేయడం లేదు.అదేమంటే సంస్కరణలు అంటారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటారు. ఏవేవో కార్యక్రమాలు ఏర్పాటు చేసి వందలాది కోట్ల ప్రజాధనంతో ఊదరగొడుతున్నారు. కానీ అదుపు తప్పిపోతున్న ధరలను నియంత్రించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్ననేతలు కూడా నిర్మాణాత్మకంగా ఒక నిర్దిష్ట కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రజా సమస్యలు అంతగా చోటు చేసుకోవడంలేదు. గత ఐదేళ్లలో తెలుగురాష్ట్రాల్లో జరిగిన సమావేశాల్లో కూడా ప్రజా సమస్యలపై చర్చ జరిగింది నామమాత్రమేనని చెప్పొచ్చు. ఒకరిపైనొకరు వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు, అరుపులు కేకలతోనే కాలం గడిపారు కానీ ప్రజాసమస్యలపై సమగ్ర చర్చ పరిష్కారంవైపు అడుగులు వేసే చర్యలు లేవనే చెప్పొచ్చు. ధరల విషయం అసలు ప్రస్తావనకే రాలేదు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకుచింత లేకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెల జీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇదీ అది అనికాదు. అన్నిరకాల నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఒకపక్క గ్యాస్‌ను నిరుపేదలకు కూడా అందించాలని సబ్సిడీతో ఇస్తూనే మరొకపక్క మధ్యతరగతి వారికి కూడా అందకుండా పెంచుకుంటూపోతున్నారు. 1980 సంవత్సరంలో గ్యాస్ ధర రూ.56 ఉంటే 1986 నాటికి ఆరేళ్లలో కేవలం ఆరురూపాయలు మాత్రమే పెరిగింది.కానీ ఆతర్వాత పెంపునకు అదుపులేకుండాపోయింది.ప్రస్తుతం రూ.855కు చేరింది. అంతకు ముందు రూ.1155వరకు పెరిగినా ఎన్నికలదృష్ట్యా తగ్గించారు.మళ్లీ ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో మళ్లీపెంచే అవకాశాలు ఉన్నట్లు చెప్తున్నారు. ఇక కిరోసిన్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్‌లో చేరుకుంటుందో అందరికి తెలిసిందే. కిరోసిన్ 1991సంవత్సరంలో లీటరు మూడు రూపాయలుంటే ఆతర్వాత అంచెలంచెలుగాపెరిగి నల్లబజారులో రూ.20కుపైగా అమ్ముకుంటున్నారు. రాను రాను కట్టెలు దొరకడం కష్టతరమైపోయింది. మరోవంక కిరోసిన్, గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో గృహిణులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మనుషుల అలవాట్లు కూడా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. ఒకటి, రెండు రోజులు భోజనం లేకుండా ఉండగలుగుతారేమో కానీ టీ,కాఫీ లేకుండా ఉండలేని పరిస్థితుల్లో సామాన్యులు సైతం ఇరుక్కుపోయారు.పప్పుబెల్లాలే కాదు, ఉప్పు, మిరపకాయలు కూడా భగ్గున మండుతున్నాయి. పప్పు దినుసులు కిలో రెండువందలకుపైగా చేరుకున్నాయి. ఇక బియ్యం గురించి చెప్పాల్సిన పనిలేదు. వాస్తవంగా గత నాలుగైదు సంవత్సరాలుగా తెలంగాణలోనూ, అటుఆంధ్రప్రదేశ్‌లోనూ వరి ధాన్యం దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. నిల్వ చేసుకోవడానికి గోదాములు కూడా సరిపడని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి సమయంలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి గతంలో ఎన్నడూలేని విధంగా కిలో అరవై, డెబ్బైరూపాయలకు చేరుకున్నది. ఇలా అదీఇది అని తేడా లేకుండా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.గతనెలలో ఉన్న ధర ఇప్పుడు ఉండడం లేదు. ఇప్పుడు ఉన్న ధర వచ్చే నెలలో ఉండదు. ఇలా ధరలన్నీ ఇష్టానుసారంగా ఒక వ్యూహం ప్రకారం పెంచుతూనే ఉన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు గత నెలరోజులుగా కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఇక కూరగాయల ధరల పరిస్థితి విచిత్రంగా తయారైంది. చిల్లరసామానుల కంటే కూరగాయల ధరలు నిప్పులేకుండా మండిపోతున్నాయి. టమాటో ధరలు మొన్నటివరకు కిలో ఇరవై రూపాయలు ఉంటే ఇప్పుడు అది వందరూపాయలకు చేరింది. మొత్తంమీద పరిస్థితి ఎలా ఉందంటే సంచి నిండా డబ్బులు తీసుకువెళ్తే జేబు నిండా అయిన సరుకులు వస్తాయో రావో అన్నట్లుగా ఉంది. ఏదిఏమైనా పెరిగిన, పెరుగుతున్న ఈ ధరలు అన్ని వర్గాలను అతలాకుతలం చేస్తున్నాయి. పాలకులు ఈ సమస్యపై దృష్టి సారించి అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

> సంకల్ప బలం ఉన్నవారు అన్నింటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు.
>
> 
>
> సోక్రటీస్

> సత్యం తెలియాలంటే హేతువు ఎంత ముఖ్యమో విశ్వాసం కూడా అంతే ముఖ్యం.
>
> 
>
> వివేకానంద

# ప్రజావాక్కు

## సంక్షేమం,అభివృద్ధిపై దృష్టిపెట్టండి

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు.ఓటర్లు విజ్ఞతతో ఆలోచించినిర్ణయాలు తీసుకున్నారు. కూటమికి పట్టంకట్టారు.కూటమి నాయకుడు చంద్రబాబు నాయుడు ఇక ప్రజాసంక్షేమంపై రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలి. నాయకులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేయాలి. ప్రజలకు కావలసినవి ముఖ్యంగా ఉపాధి, తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు.ప్రజాప్రతినిధులు,ప్రభుత్వాలు ముందుగా పరిస్థితులను అవగాహన చేసుకొని ప్రజల మౌలిక అవసరాలు తీర్చేందుకు నడుంకట్టాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజలు మౌలిక సౌకర్యాలు గురించి అడుగుతూనే ఉన్నారు. నిరుద్యోగ సమస్యతోపాటు ప్రధానమైన ప్రజావసరాలపై దృష్టి కేంద్రీకరించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## కల్తీ మద్యంపై విచారణ జరిపించాలి

తమ ప్రభుత్వహయాంలో నాసిరకంమద్యం సరఫరా చేయడంవలనే ఓటమి పాలయ్యామని వైకాపా నాయకులు ఇప్పుడువాపోతున్నారు. ఎన్నికైన నాటినుండి మొన్నటి ఎన్నికల వరకు రేపనేది లేదన్నట్లు అన్ని రకాల అక్రమాలకు పాల్పడ్డారు. అందులో ఈనాసిరకం మద్యం ఒకటి. నిజానికి సరఫరా అయింది నూటికి నూరుపాళ్లు నాసిరకమే. 2019లో అధికారంలోకి వచ్చినవెంటనే అంచెలంచెలుగా మద్య నిషేధం అమలు చేస్తామని నమ్మబలికి, మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టి, పాలకులు తమ బినామీ డిస్టలరీస్ ద్వారా పూర్తిగా నాసిరకం బ్రాండ్లు తీసుకువచ్చి అమ్మకాలు సాగించారు. అప్పటికే పేరొందిన బ్రాండ్లను స్వలాభపేక్షతో పలు నిబంధనలు విధించి నిలిపివేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

## స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శపాఠశాలలు సిబ్బంది సమస్యలఅంశాన్ని కూడా చేర్చిసమస్యలకు పరిష్కారం చూపిస్తారని రెగ్యులర్ టీచర్స్‌కోరుతున్నారు. సర్వీసు నిబంధనలు లేవనే కారణంతో కారుణ్య నియామకాల విధానం ఆగిపోయింది. జిల్లా యూనిట్‌తో పరిష్కారం దొరుకుతుందని అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

## విద్యారంగంపై ప్రభావం

వద్దన్నా కాలచక్రంతిరుగుతుంటుంది. ఈభ్రమణంలో పలురంగాలలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. అందులో ప్రధానమైనది రాజకీయ రంగం ఒకటి. బళ్లు ఓడలు, ఓడలు బళ్లుగా మారిపోతుంటాయి. అవి రాజకీయం వరకు పరిమితం చేస్తే మంచిదే.కానీప్రధానంగా విద్యారంగంమీద ప్రభావితం కావడం వలనభవిష్యత్తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవలసిన దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు ఆయా యూనివర్సిటీలలో చదివిన విద్యార్థులు ఒక నాయకుని పేరుమీద ఉన్నప్పుడుజాయినై,మరోనాయకుని పేరుతోఉన్నప్పుడు విద్యా సంవత్సరం ముగియడం వలన ఆ పేరు మీదుగా సర్టిఫికేట్ వస్తుంది.ఇప్పుడు ఆ విద్యార్థిని ఏ యూనివర్సిటీలో చదివావని అడిగితే రాజకీయ మార్పువలన ఏ యూనివర్సిటీ పేరు చెప్పాలో తెలియక తెల్లముఖం వేయాల్సి వస్తుంది.

-డా. దన్నాన అప్పలనాయుడు, చౌపురుపల్లి

## ప్రజావాణిలో ప్రజల ఇబ్బందులు

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం రోజున ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే వారంలో ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉండడంతో రైతులు, ప్రజలు వారికున్న వినతులను అధికారులకు తెలియచేయడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. దీనివల్ల వినతులను సమర్పించడానికి ఒకరోజు సమయం సరిపోవడంలేదు. అన్ని గ్రామాల్లోని ప్రజలందరూ జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటి పరిష్కారం కోసం అధికారులు కొన్ని చోట్ల తహసీల్దార్ ఆఫీసుల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇదే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో ఉన్న అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో త్వరగా అమలు చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామజిల్లా

## సోలార్ ప్లాంట్లను నెలకొల్పాలి

ఇండియా ప్రపంచ వేదికల మీద ఇంటర్నేషనల్ సోలార్ అలియన్స్, ఇంటర్ నేషనల్ బయో ఫ్యూయల్ అలియన్స్ క్రెడిట్ గ్యారెంటీస్కీం, గ్రీన్‌హౌస్ మిషన్ పంచామృత లాంటి స్కీమ్స్ ప్రతిపాదిస్తున్నా వాటి అమలు తీరుమరుస్తోంది. అసలు వాటికి సంబంధించిన రూట్‌మ్యాప్ ఇంతవరకు తయారు కాకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వ్యవసాయం లాభసాటయ్యేదెప్పుడు?

ఆహారోత్పత్తి పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహారధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు ఆధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్క రించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.

**దుంగ జయరామ్**

ప్రజల ఆహార అవసరాలు తీరడానికి వ్యవసాయం తప్పనిసరి. మనదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ యోగ్యమైన భూమిని కలిగి ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జనాభాలో యాభై శాతానికిపైగా జీవనోపాధిని కలిగిస్తుంది. యాభై ఎనిమిది శాతానికిపైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. దేశ జిడిపిలో వ్యవసాయం వాటా సుమారు పద్దెనిమిది శాతం. దేశం శ్రామిక శక్తిలో యాభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. ఆహార పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న మనదేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవా రంగాల వృద్ధికి వ్యవసాయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ ఇప్పుడు దేశంలో వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక సంస్థాగత, సాంకేతికపరంగా సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రపంచీకరణ వలన రైతు ఆదాయం తగ్గింది. దేశంలోని చాలా ప్రాంతాలలో సాగు విధానాలు ప్రాచీన పద్ధతిలోనే కొనసాగిస్తున్నారు. నాణ్యమైన విత్తనాల కొరత పెద్ద సమస్యగా మారింది. దేశంలోని దాదాపు అరవై ఐదు శాతం వ్యవసాయం రుతుపవనాల వర్షపాతంపై ఆధారపడి ఉంది. వాతావరణ మార్పులు అస్థిర రుతుపవనాలకు కారణమవుతున్నాయి. వర్షపాతంలో హెచ్చుతగ్గులు కరవులు లేదా వరదలకు దారితీస్తున్నాయి. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి యేటా అస్థిరత్వానికి గురవుతోంది. దేశంలో గణనీయమైన సంఖ్యలో చిన్న,సన్నకారు రైతులున్నారు. తరతరాలుగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భూ విభజనవలన, జనాభా ఒత్తిడి కారణంగా, చిన్న రైతులు అప్పులు తీర్చుకోవడానికి తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవడం వలన సాగుభూమి చిన్న కమతాలుగా మారిపోతున్నాయి. ఇంకా ఇవి చిన్నాభిన్నంగా ఉండటం వలన నీటి పారుదల సరిగా జరగడం లేదు. యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిణామం చాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు.భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనెగింజలతోసహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం, అస్తవ్యస్త నీటి పారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేలకోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదేపదే సాగుచేయడంవల్ల నేలపోషకాలను కోల్పోయినిస్సారంగా మారింది. చాలా ప్రాంతాలలో సాగునీరు కోసం



భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భ జల స్థాయిలు క్షీణించాయి. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతోపాటుగా లేబర్‌ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధికవడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, అధిక ఖర్చులువలన సగానికిపైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలామంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్య పంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరవు, పంటనష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నాణ్యమైన ఎరువులు ఉపయోగించకపోవడం వలన నిస్సారమైన నేలపంట ఆరోగ్యంపై ప్రతికూలప్రభావం చూపుతుంది. దీని వల్ల దిగుబడి తగ్గివ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వరవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చే ఆదాయంలో కొంతభాగం మధ్యవర్తులపాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటలవిధానం కొన్నిప్రధాన పంటలవైపు మాత్రమే మొగ్గు చూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడంవల్ల వ్యవసాయరంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడి దుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతిక తలు అమలుపరచడం లేదు. భారతీయ వ్యవసాయం సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయం పనితీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈసవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతులు అటుప్రభుత్వాలు వ్యవసాయానికి రెండుచక్రాల్లాంటి వారు. నేలక్షీణతను అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతోసహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. మారుతున్న వాతావరణ విధానాలకు అనుగుణంగా విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి.రసాయన ఎరువులస్థానే సేంద్రీయ ఎరువులు వాడాలి. వ్యవసాయ యంత్రాలనువాడాలి. సమర్థవంతమైన నీటిపా రుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తి పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహారధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహే తుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. •

# పథకాల అమలులో పారదర్శకత ఉండాలి

**రావుశ్రీ**

ఇటీవల ఎన్నికల ప్రచారంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని, అర్హులైన వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు. ఆ విధంగా కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. అయితే మన రాష్ట్రంలో అనేక గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారికి కూడా లక్షలసంఖ్యలో ప్రభుత్వ ఉచిత పథకాలు దశాబ్దాలుగా పొందుతున్నారు. ఉచిత పథకాలు, రాయితీలు పొందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన నియమాలను తుంగలోతొక్కి రాజకీయ నాయకుల సిఫార్సులతో రాష్ట్రంలో అనేక లక్షలమంది ఎన్నో ప్రభుత్వ ఉచిత పథకాలు రాయితీలు పొందటం చూస్తూనే ఉన్నాం.దీంతో వాస్తవంగా పేదరికంతో మగ్గిపోతున్న వారికి బి.పి.యల్‌లో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారు. అందరికీ కళ్లకు కనపడుతున్న ధనిక కుటుంబాల వారు, అనేకసొంత భవనాలు, ఇల్లు ఉన్నవారు ప్రతీనెలా వేల రూపాయలు అద్దె అందుకుంటున్న యజమానులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులుగా ఉండుట జరుగుతుంది. ఈ విషయంలో కొత్త ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకుని, నిజంగా అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు రాయితీలు అందించాలి. అప్పుడు మాత్రమే అప్పుల్లో మన రాష్ట్రం కొంత మేరకు ఆదాయాన్ని సమకూర్చుకోగలుగుతుంది. ప్రజాధనాన్ని వృధాకాకుండా చేయగలుగుతారు. అనేక ఎకరాలు సొంత భూమి ఉన్నవారు, అనేక సొంత భవనాలు ఉన్నవారు, నిబంధనల్లో ఉన్న చిన్న చిన్న లొసుగులను ఆసరాగా చేసుకుని వేల రూపాయలు రాయితీలు పొందుతున్నారు. అదే సమయంలో చిన్నచిన్న కారణాలతో ఒక నెల కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని, సామాజిక, రాజకీయ కారణాలతో అనేక మందిని అనర్హులుగా చేస్తూ, వాస్తవ పేదవారికి ప్రభుత్వ పథకాలు రాయితీలు అందకుండా చేయడం పరిపాటి అయిపోయింది. ఇకనైనా ఈ పద్ధతి మారాలి. ఆధార్ అనుసంధానం జరిగినా, అన్ని ఆస్తులు అంతస్తులు, ఆర్థికస్థితి ఇంకా పూర్తిగా బహిర్గతం కావడంలేదు. రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులుగా ఎన్నిక చేసేక్రమంలో అధికారులు, గ్రామసభలు, పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. తప్పులు జరిగినప్పుడు శిక్ష విధించాలి. లక్షల రూపాయల చర, స్థిరాస్తి ఉన్నవారు కూడా, పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వామ్యం అవటం సమంజసమా? ఇకనైనా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన వారు స్వచ్ఛందంగావారి రాయితీలు వదులుకోవాలి. తగిన సమయం ప్రభుత్వం ఇచ్చి, తరువాత చర్యలకు ఉపక్రమించాలి. అప్పుడు మాత్రమే నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అంది, ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి వీలు కలుగుతుంది. రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది.అలాగే పన్నులు వసూళ్లలో అవినీతికి తావు లేకుండా చూడాలి. రాయితీల పేరుతో బడా పారిశ్రామిక వేత్తలకు, సంస్థలకు ప్రభుత్వ ఖజానా దోచిపెట్టరాదు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాజకీయ జోక్యం తగ్గించాలి. ఇక బడికి వెళ్లే ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం విద్యాదీవెన, అమ్మఒడి పేరుతో ఆర్థికసహాయం చేస్తాం అని ప్రకటించారు. అయితే ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశాన్ని ఇవ్వాలి.తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెరిగి,ఉపాధ్యాయ నియామకాలు జరుగుతాయి.పేద మధ్య తరగతి వారికి ఉద్యోగఅవకాశాలు లభ్యమవుతాయి.రాజ్యాంగ ఆశయాలు ముఖ్యంగా అందరికీ విద్యలభిస్తుంది. అలాగే సన్నచిన్న కారు రైతులకు అందించే రాయితీలు, డ్వాక్రా, కుటీర పరిశ్రమలు,కౌలు రైతులకు, చిరు వ్యాపారులు, చిరు ఉద్యోగాలకు,అసంఘటిత కార్మికులకు,ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇలా అనేక రంగాల్లో అమలు చేయబోయే కార్యక్రమాల్లో పూర్తిపారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఎంపిక ప్రక్రియలో కూడా రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలి. రేషన్‌కార్డులు, అనేక సంక్షేమ పథకాల కార్డులు, ఆరోగ్య కార్డులు పునఃపరిశీలన చేయాలి. అనేక పథకాల్లో ఒకే వ్యక్తి ఒకే కుటుంబం లబ్ధి పొందే పరిస్థితిని మార్చాలి. అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలి. ఓటు బ్యాంకు రాజకీయాలు విడనాడాలి. తమ వారికే అన్ని దక్కాలి అని అందలం ఎక్కించే ప్రయత్నాలు జరగరాదు. ఈ విధంగా ఇకనైనా కొత్త ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేసి, వాస్తవ పేదవారికి న్యాయం జరిగేలా చూడాలి. •

# ఉప ముఖ్యమంత్రి అంటే ప్రభుత్వానికి ఆరోప్రాణం!

**అన్నవరపు బ్రహ్మయ్య**

రాజ్యాంగంలో ఉప ప్రధాని లేదా ఉప ముఖ్యమంత్రులకు సంబంధించిన విధి విధానాలకు సంబంధించిన ప్రస్తావన ప్రత్యేకంగా కనిపించదు. అయితే ముఖ్యమంత్రి పదవి ఆశించిన నేతను సంతృప్తిపర్చడానికి లేదా వివిధ సామాజికవర్గాలను సంతృప్తి పర్చడానికి వీలుగా ఉపప్రధాని లేదా ఉప ముఖ్యమంత్రి పదవిని వినియోగించడం ఒక ఆనవాయితీగా మారింది. ఈనేపథ్యంలో కేంద్రంలో ఉప ప్రధాన మంత్రి పదవిగానీ, రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పదవికానీ చేతికి ఉన్న ఆరోవేలు అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తుంటారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ మాత్రం ఉప ముఖ్యమంత్రి అంటే ఆరోవేలు కాదని ప్రభుత్వానికి ఆరో ప్రాణమనే భావన కలిగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాన్‌కు లభిస్తున్న ప్రోటోకాల్ చూస్తుంటే ఉప ముఖ్యమంత్రులలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ వేరయా అని చెప్పకతప్పదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లేదా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఉప ముఖ్యమంత్రి పదవి అనేక మంది నేతలు నిర్వహించారు. కానీ ఆ పదవికి గౌరవం తీసుకువచ్చిన ఘనత మాత్రం పవన్ కళ్యాన్‌దేనని చెప్పవచ్చు. రాష్ట్ర చరిత్రలో ఇంచుమించు ముఖ్యమంత్రితో సమానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు ప్రోటోకాల్ సదుపాయం ఏర్పాటు చేశారు. వైప్లస్ కేటగిరి సెక్యూరిటీ అత్యంత కీలకమైన వ్యక్తులకు మాత్రమే ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఏ ఉప ముఖ్యమంత్రికి ఈ స్థాయి సెక్యూరిటీ ఏర్పాటు చేయలేదు. ఈస్థాయి సెక్యూరిటీ, ప్రోటోకాల్ పొందిన ఘనత రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే పవన్‌కళ్యాన్‌కు దక్కుతుంది. కేంద్రప్రభుత్వంలో మొత్తం ఏడుగురు నేతలు ఉప ప్రధానులుగా పనిచేశారు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ కేబినెట్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తొలి ఉపప్రధానిగా పనిచేశారు. ఆ తర్వాత కాలంలో మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్, బాబూ జగ్జీవన్ రామ్, యశ్వంతరావు చవాన్, దేవిలాల్, ఎల్.కె. అద్వానీలు ఉప ప్రధానాలుగా పనిచేశారు. ఇక మన రాష్ట్రం విషయానికి వస్తే ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి 1953లో కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన రాష్ట్రానికి డాక్టర్ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆశపడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆనాడు కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులను ఎంపిక చేసింది. దాంతో సంజీవరెడ్డికి తొలిగా ఆనాటి కేబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి పదవిని కేటాయించడం ద్వారా బుజ్జగించారు. ఇదేవిధంగా బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో కూడా నీలం సంజీవరెడ్డిని ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. ఆ తర్వాత 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలిగా ఉపముఖ్యమంత్రి అయ్యారు. 1972లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి. నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామి రెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాథరావు,1992లో కోట్ల విజయ భాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు కోనేరు రంగారావు, 2011 లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన సందర్భంలో దామోదర రాజ నరసింహలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు.ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోయిన తర్వాత 2014లో తెలుగు దేశంపార్టీ తరపున ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కాపుసామాజిక వర్గానికి చెందిన చింతకాయల చిన రాజప్ప,బిసి సామాజిక వర్గానికి చెందిన కె.ఇ. కృష్ణమూర్తిలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు.2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలో తొలి దఫాగా కాపువర్గం నుంచి ఆళ్లనానీ, ఎస్‌సి సామాజిక వర్గం నుంచి కె. నారాయణస్వామి, మైనారిటీల నుంచి అంజాద్ భాషా, బిసి సామాజిక వర్గం నుంచి పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎస్సీసామాజిక వర్గం పి.పుష్ప శ్రీవాణిలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు. రెండున్నర సంవత్సరాల తర్వాత అంటే 2022,ఏప్రిల్‌లో జరిగిన మంత్రివర్గమార్పులలో మైనారిటీల నుంచి అంజాద్ భాషా, కాపు సామాజిక వర్గం నుంచి కొట్టు సత్యనారాయణ, బిసి సామాజిక వర్గం నుంచి బుడి ముత్యాల నాయుడు, ఎస్సీ సామాజికవర్గం నుంచి నారాయణస్వామి, గిరిజన సామాజిక వర్గం నుంచి రాజన్న దొరలు ఉపముఖ్యమంత్రులుగా నియమితులయ్యారు. ఒక విధంగా చెప్పాలంటే వీరందరూ ఆయాసామాజిక వర్గాలను సంతృప్తి పర్చడం కోసం ఆయా సామాజిక వర్గాల నుంచి ఉపముఖ్యమంత్రులను నియమించారని చెప్పక తప్పదు. వాస్తవానికి పైన తెలిపిన వివరాలను బట్టి కాపు సామాజిక వర్గం నుంచి పవన్ కళ్యాన్ కంటే ముందే ఉప ముఖ్యమంత్రి అయిన నాయకులు ఉన్నారు. కానీ కేవలం పవన్ కళ్యాన్‌ను మాత్రమే పదవికి తగినట్టుగా ఎంపిక చేశారని చెప్పవచ్చు.సహజంగా సభకు స్పీకర్ హాజరుకాని పక్షంలో డిప్యూటీ స్పీకర్ సభను నిర్వహిస్తారు. కానీ ఆచరణలో ముఖ్యమంత్రి సెలవులో ఉంటే ఉపముఖ్యమంత్రులు ఇన్‌ఛార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలునిర్వహించిన ఉదాహరణలు లేవు. కాకపోతే ఇతర మంత్రులు మాదిరిగానే ఉప ముఖ్యమంత్రికూడా ఏదో ఒకశాఖకు బాధ్యులుగా ఉంటారు.అయితే ప్రస్తుం ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాన్ పంచాయతీరాజ్, అటవీ పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను నిర్వహిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ఇన్ని శాఖలు నిర్వహించడం కూడా విశేషమని చెప్పాలి.అయితే ఇక్కడ తెలంగాణ రాష్ట్రానికి చెందిన విషయం ప్రస్తావించాలి. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీవిజయం సాధించిన సందర్భంగా ముఖ్యమంత్రి పదవి ఆరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటుగా భట్టి విక్రమార్క కూడా పోటీ పడ్డారు. పాత సంప్రదాయం ప్రకారం కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం భట్టి విక్రమార్కకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి సంతృప్తి పర్చింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేషజానికి వెళ్లకుండాఉప ముఖ్యమంత్రికి పరిపాలనలో సముచితస్థానం కల్పించారు. సహజంగా సమాచారశాఖ వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి విడుదల చేసే వాల్‌పోస్టర్లలో ఆయా శాఖల మంత్రుల ఫొటోలను కింద భాగంలోవేసి ముఖ్యమంత్రి ఫొటో పెద్దగాపై భాగంలో ముద్రిస్తారు. కానీ తెలంగాణలోప్రస్తుతం ప్రతిప్రభుత్వ వాల్‌పోస్టర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోతో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫొటోకూడా ముద్రిస్తున్నారు. చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిలను గురుశిష్యులుగా చెబుతారు. గురుశిష్యులిరువురు ఉపముఖ్యమంత్రిపదవి ఆరో వేలువంటిది కాదనే రీతిలోనూతన సంప్రదాయానికి నాంది పలకడం అభినందించదగిన విషయం. •



# కేజ్రీవాల్‌కు 3 రోజుల సిబిఐ కస్టడీ

## • మద్యం పాలసీ కేసులో ఢిల్లీ హైకోర్టు • ఐదు రోజుల కస్టడీ కోరిన సిబిఐ



**న్యూఢిల్లీ, జూన్ 26:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టుమూడురోజుల సిబిఐ కస్టడీకి అనుమతినిచ్చింది. మద్యం పాలసీ కేసులో సిబిఐ ఆయనను బుధవారం తీహార్ జైలువద్ద అరెస్టుచేసి కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరిచిన సిబిఐ ఐదురోజుల కస్టడీకి కోరింది.
అయితే కోర్టు మూడురోజుల కస్టడీని మాత్రమే అనుమతించింది. ఆయనను 29న సాయంత్రం ఏడు గంటల్లోగా కోర్టులో హాజరుపరచాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. కోర్టులో విచారణ సమయంలో కేజ్రీవాల్‌తన వాదనలను తానే వినిపించారు. మనీష్‌సిసోడియాపై తాను వాంగ్మూలం ఇచ్చానని సిబిఐ చెపుతోందని ఇందులో వాస్తవం లేదన్నారు. మనీష్‌సిసోడియా నిర్దోషి అని ఆమ్ ఆద్మీపార్టీసైతం ఎలాంటి తప్పుచేయలేదని తానుసైతం నిర్దోషినేనన్నారు. కేసు విచారణ సమయంలో ఆయన స్వయంగా నిలుచుని మాట్లాడారు.
సిసోడియాపై వాంగ్మూలం ఇచ్చానని మీడియాకు సిబిఐ లీకులు ఇస్తోందని అభ్యంతరం వ్యక్తం చేసారు. తాను ఎలాంటిప్రకటన వాంగ్మూలం ఇవ్వలేదని తనను ఇప్పుడే అరెస్టుచేసారని రాబోయే మూడు నాలుగురోజులు ఇవే చెపుతారని ఈ విషయం మీడియాలో ప్రస్తావించి ఎలా పరువుతీస్తున్నారో కూడా రికార్డుల్లోకి తీసుకోవాలని కోరారు. విశ్వసనీయ వర్గాలు అన్న పేరుతో సిబిఐ నకిలీ సమాచారం వ్యాప్తిచేసి సంచలనాలకు కుట్రలు చేస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను సిబిఐ ఖండించింది. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచిన తర్వాత సిబిఐ తమ వాదనలు వినిపిస్తూ మద్యం దుకాణాలను ప్రైవేటీకరించాలని కేబినెట్‌సహచరుడు సిసోడియాను ఉద్దేశిస్తూ సిఫారసుచేసినట్లు కేజ్రీవాల్ చెప్పారని కోర్టుకు నివేదించింది. అయితే ఈ అంశాన్నే కేజ్రీవాల్ ఖండించారు. ఈకేసులో తనను సిబిఐ గత ఏడాది సాక్షిగా విచారించిన అంశాన్ని గుర్తు చేసారు. మద్యం విధానానికి సంబంధించి తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అప్పుడే దర్యాప్తుసంస్థకు వివరించానని చెప్పారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఢిల్లీ మంత్రి అతిశిని పరామర్శిస్తున్న అఖిలేష్ యాదవ్ తదితరులు

## ప్రతిపక్షాన్ని అనుమతిస్తారనే భావిస్తున్నాం

### స్పీకర్ అభినందన ప్రసంగంలో రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇండియా కూటమి తరపున రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైనందుకు అభినందనలని ఎఐసిసి నాయకుడు కూటమి నేత రాహుల్‌గాంధీ స్పీకర్ ఓంబిర్లాను అభినందించారు. సభ ప్రజల గొంతును సూచిస్తుందని సభలోప్రజల గొంతును లేవనెత్తడానికి ప్రతిపక్షానికి అనుమతులు ఉంటాయని ఆశిస్తున్నట్లు రాహుల్ అన్నారు. ఈసభ భారత దేశ ప్రజల గొంతును ప్రతిబింబిస్తుందని, వాస్తవానికి ప్రభుత్వానికిరాజకీయ అధికారం ఉందని, కానీ ప్రతిపక్షం కూడా భారతప్రజల స్వరానికి ప్రాతినిధ్యం వహిస్తుందని రాహుల్ అన్నారు. గతసారికంటే ఈసారి ప్రతిపక్షం భారతీయ ప్రజల్లో గణనీయమైన విస్తృత వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందని ఎత్తిచూపిన గాంధీ సభలోప్రతిపక్షాల వాణిని వినిపించడం చాలా ముఖ్యమని అన్నారు.
ప్రతిపక్ష గొంతును మూయించడం ద్వారా మీరు సభను సమర్థ వంతంగా నడిపించగలరనే వాదన అప్రజాస్వా మికమని ఈ ఎన్నికల్లో భారత ప్రజలు ప్రతిపక్షం ఈ దేశ రాజ్యాంగాన్ని రక్షించాలని ఆశిస్తున్నారని, ప్రతిపక్షాలను అనుమతించడం ద్వారా అది సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసి స్తున్నారన్నారు. మీరు భారత రాజ్యాంగన్ని రక్షించే మీ కర్తవ్యం నిర్వర్తించాలని కొత్తగా ఎన్నికైన స్పీకర్‌నుద్దేశించి అన్నారు. కొత్తగా రెండోసారి ఎన్నికయిన స్పీకర్ ఓం బిర్లాను విపక్ష నేతలు అందరూ కలిసి అభినందించారు. ప్రతి పక్షాలను సభలో అనుమతించి సభా గౌరవాన్ని మరింత ఇనుమడింపచేయగలరని భావిస్తున్నట్లు చెప్పారు.



### ఎపి ఎలక్ట్రీషియన్‌కు

## దుబాయిలో జాక్‌పాట్

**దుబాయి, జూన్ 26:** ఉపాధికోసం దుబాయికి వెళ్లిన ఎపికి చెందిన ఒక తెలుగు వ్యక్తిని అదృష్టం వరించింది. నెలనెలా తానుచేసిన పొదుపుతో ఏకంగా రూ.2.25 కోట్లు గెలుచుకున్నాడు. బ్యాంకుల్లో సేవింగ్స్ స్కీమ్‌చందాదారులకు ఆఫర్‌కింద లక్కీడ్రా నిర్వహించగా అందులోమనోడు విజేతగా నిలిచాడు. దీనితో 46 ఏళ్ల ఎలక్ట్రీషియన్ బోరుగడ్డ నాగేంద్రం దుబాయిలో మిలియన్ డాలర్ల అంటే సుమారు 2.25 కోట్ల రూపాయల నగదు బహుమతం సొంతంచేసుకున్నట్లు ఖలీజ్‌టైమ్స్ ప్రకటించింది. ఏపీకి చెందిన బోరుగడ్డ నాగేంద్రం ఉపాధికోసం 2017లో యుఎఇ వెళ్లాడు. దుబాయిలో ఎలక్రీషియన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలా కరెంటుపనిచేస్తున్న ఆయన 2019 నుంచి తాను సంపాదించిన జీతంనుంచి నెలనెలా కొంత డబ్బు అంటే సుమారు 100 యుఎఇ దిర్హమ్స్‌ను నేషనల్ బాండ్స్‌లో పొదుపుచేస్తూ వచ్చాడు. అయితేఈ స్కీమ్ కట్టేవారికి బ్యాంకు అధికారులు రివార్డుప్రోగ్రామ్‌కింద లక్కీడ్రా తీసారు.
ఈ డ్రాలోనాగేంద్రం రూ.2.25 కోట్లు ఆతని సొంతం అయ్యాయి. తన కుటుంబానికిమెరుగైన జీవితాన్నిచ్చి పిల్లలకు మంచి విద్యను అందించేందుకు యుఎఇకి వచ్చాననినాగేంద్రం ఖలీజ్‌టైమ్స్‌తో చెప్పాడు. ఆతనికి 18 ఏళ్లకుమార్తె 16 ఏళ్లకొడుకు ఉన్నారు. ఇంతభారీ మొత్తం గెలవడంపట్ల ఆయన హర్షం ప్రకటించాడు. ఆ డబ్బు తన పిల్లల ఉన్నత చదువులకోసం తనకు అక్కరకు వస్తుందని, వారి భవిష్యత్తు బంగారంగా ఉంటుందని నాగేంద్రం ఆనందం వ్యక్తంచేసాడు. ఇదేకోవలో ఈఏడాది మేలో నిర్వహించిన దుబాయ్ డ్యూటీఫ్రీ మిలీనియం డ్రాలో పంజాబ్‌కు చెందిన మహిళకు మిలియన్ డాలర్ల బహుమతి వచ్చింది.

## ఒకే కుటుంబంనుంచి ఎంపిలుగా ఐదుగురు ప్రమాణం



**లక్నో,జూన్ 26:** ఎన్నికల్లో గెలవడం నేటి పరిస్థితుల్లో అంత సులువేమీ కాదు. వార్డుసభ్యుడుగా గెలవాలంటేనే అష్టకష్టాలు ఎదుర్కొంటుంటారు. అదే ఎమ్మెల్యే, ఎంపి కావడం అంటే మాములు విషయం కాదు. కానీ ఒక కుటుంబలో ఎమ్మెల్యే, ఎంపిలుకావడం ఎంతో సులువు. ఒక కుటుంబం నుంచి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు కావడడమే కష్టం. సుదీర్ఘ రాజకీయ అనుభవంనుంచి ప్రజల ఆదరాభిమానాలు పొందితేనే ఒకే కుటుంబలో ఎక్కువమంది ప్రజాప్రతినిధులు అవుతారు. ఉత్తరప్రదేశ్‌నుంచి దివంగత సీఎం ములాయం సింగ్ కుటుంబానికిచెందిన వారు ఇపుడు ఐదుగురు ఎంపిలయ్యారు.
ఈ ఐదుగురు కూడా ఎంపిలుగా లోక్‌సభలో ప్రమాణంచేసారు. వాస్తవానికి యుపి మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ తండ్రి ములాయంగ్‌సింగ్ యాదవ్ సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్నారు. మూడుసార్లుయుపి ముఖ్యమంత్రిగా పనిచేసారు. ములాయంసింగ్ రాజకీయ వారసుడిగా అఖిలేష్‌యాదవ్ సమాజ్ వాదిపార్టీ బాధ్యతలు స్వీకరించి యుపి సీఎంగా కూడా పనిచేసారు. యాదవ్‌కుటుంబానికి యుపిలో గట్టి పట్టు ఉన్నది. ఈసారి ఎన్నికల్లో అఖిలేష్‌యాదవ్ కుటుంబా నికిచెందిన ఐదుగురు ఎంపిలుగా పోటీచేసి గెలిచారు. ఎస్పీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ యుపిలోని కన్నౌజ్ నుంచి గెలిస్తే ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి 2.21 లక్షల మెజార్టీతో గెలిచారు.
అఖిలేష్ యాదవ్ బంధువే అయిన ధర్మేంద్ర యాదవ్ ఆజంఘుడ్‌నుంచి అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్‌నుంచి ఆదిత్యయాదవ్ బదౌన్ నియోజక వర్గాలనుంచిగెలిచి పార్లమెంటులో ప్రవేశించారు. ఈ విధంగా యుపిలో ఒక బలమైన సామాజికవర్గానికి చెందిన రాజకీయ దురంధరుల కుటుంబంనుంచి మొత్తం ఐదుగురు ఒకేసారి పార్లమెంటుకు ఎన్నికకకావడం విశేషం. అది స్వర్గీయ ములాయం సింగ్‌యాదవ్ కుటుంబానికే ఆ ఘనత దక్కింది.

## రూ.650 కోట్లతో అయోధ్యలో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'!



**లక్‌నవ్, జూన్ 26:** అయోధ్యలో రూ.650 కోట్లతో 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్' నిర్మాణానికి టాటా సన్స్ చేసిన ప్రతిపాదనకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నిన్న సిఎం యోగి ఆదిత్యనాథ్ అధ్యక్షతన నిర్వహించిన ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదించారు. 'మ్యూజియం ఆఫ్ టెంపుల్స్'కోసం రూ.1 నామమాత్రపు అద్దె ప్రాతిపదికన టూరిజం శాఖకు సంబంధించిన స్థలాన్ని 90 ఏళ్లపాటు లీజుకు ఇవ్వనున్నామన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్)లో భాగంగా టాటా సన్స్ ప్రతినిధులు గతంలోనే తమ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లగా .. యూపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలిన సూచించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రముఖ ఆలయాల నమూనాలను ఇక్కడ తీర్చిదిద్దినట్లు తెలిపారు. దీంతోపాటు టెంపుల్ సిటీ అయోధ్యలో మరో రూ.100 కోట్లతో టాటా సన్స్ చేపట్టన్ను వివిధ అభివృద్ధి పనులకూ మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. పురాతన చారిత్రక కట్టడాలను పర్యాటక ప్రాంతాలుగా లఖ్‌నవ్, ప్రయాగ్ రాజ్, కపిలవాస్తు ప్రాంతాల్లో పిపిపి పద్ధతిలో హెలికాప్టర్ సేవలను అందుబాలులోకి తీసుకురావాలని క్యాబినెట్ నిర్ణయించినట్లు మంత్రి వివరించారు.

## ఉక్రెయిన్‌లోకి అమెరికా మిలిటరీ కాంట్రాక్టర్లు

### కీలక నిర్ణయం దిశగా బైడెన్ సర్కార్!



**వాషింగ్టన్, జూన్ 26:** ఉక్రెయిన్‌కు సాయంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కీవ్‌కు మద్దతుగా అమెరికా మిలటరీ కాంట్రాక్టర్లను తరలించేందుకు బైడెన్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న అప్రకటిత నిషేధాన్ని తొలగించనున్నట్లు సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ పాలసీకి సంబంధించి అమెరికా ప్రభుత్వం తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటిగా నిలవనుంది. రష్యా సైన్యంపై కీవ్ ఆధిపత్యం సాధించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఒక్కసారి ఆమోదముద్ర పడితే ఈ యేడాదే అమల్లోకి రావచ్చు. దీంతో పెంటగాన్‌లోని పలు అమెరికా కంపెనీలు ఉక్రెయిన్ సైన్యానికి మద్దతుగా అక్కడ పనిచేసేందుకు అనుమతి ఇవ్వనుంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ ఆయుధ వ్యవస్థల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేసే అవకాశం ఈ నిర్ణయంతో లభిస్తుంది.
దాదాపు రెండేళ్లుగా బైడెన్ సర్కార్ అమెరికా జాతీయులను, సైనికులను ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి పంపించేందుకు తటపటాయిస్తోంది. అంతేకాదు తమతో అమెరికా మిలటరీ నేరుగా తల పడిందన్న భావన రష్యా వారికి కలగకూడదని ఇన్నాళ్లు వేచిచూసింది. ముఖ్యంగా విదేశాంగశాఖ కూడా ఈవిషయంలో విముఖంగానే ఉంది. దీంతో ఇన్నాళ్లు అమెరికా ఇచ్చిన ఆయుధ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భాల్లోనూ వాటిని పోలాండ్, రొమానియా లేదా సమీపంలోని ఇతర నాటో దేశాలకు తరలించాల్సి రావడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకొంటోంది. ఇక అమెరికా దళాలు వీటి రిపేర్లకు ఉక్రెయిన్ సేనకు వీడియో కాల్స్ లేదా సెక్యూర్ ఫోన్ల ద్వారానే సాయం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రష్యా దళాలు క్రమంగా ముందుకు సాగడం, ఉక్రెయిన్‌కు అందాల్సిన నిధులను కాంగ్రెస్‌లో చాలాకాలం నిలిపేయడం వంటి సమస్యలు మొదలయ్యాయి. దీంతో ప్రభుత్వ నిధులతో పనిచేసే కాంట్రాక్టర్లను అక్కడకు పంపి ఆయుధాల మరమ్మతులు చేపట్టాలని భావిస్తున్నారు. దీనికి ఈ యేడాది చివర్లో అమెరికా ఎఫ్16 కీవ్‌కు చేరనుండడంతో వాటి నిర్వహణకు కూడా ఈ సిబ్బంది ఉపయోగ పడనున్నారు. తమ ఆయుధాలతో రష్యా భూభాగంపై కీవ్ దాడులు చేయవచ్చని మే నెలలో బైడెన్ సర్కార్ అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత నెల రోజుల్లోనే మిలిటరీ కాంట్రాక్టర్లను పంపే ప్రతిపాదనను పరిశీలించడం గమనార్హం. దీనిపై అమెరికా అధికారులు మాట్లాడుతూ ముందే స్పందించడం తొందరపాటవుతుందన్నారు.

## స్పీకర్ ఎన్నికలో ఓటు వేయలేకపోయిన ఏడుగురు ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్ 26:** లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపిలు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు. బుధవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నికనిర్వహించారు. మూజువాణి ఓటుతో ఎన్డీఎకూటమి అభ్యర్థి ఓంబిర్లా స్పీకర్‌గా నెగ్గినట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు. దాంతో ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కెసురేష్ ఓడిపోయినట్లయింది. అయితే స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభలోని ఏడుగురు ఎంపి లకు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఎందుకంటే ఆ ఏడుగురు ఇంకా లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తొలి రెండు రోజుల్లో ప్రొటెం స్పీకర్ మొత్తం 235 మంది సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మరో ఏడుగురు మిగిలిపోయారు. ఇవాళ మిగతా ఏడుగురి ప్రమాణ స్వీకారాలు పూర్తికాకుండానే స్పీకర్ ఎన్నికల నిర్వహించారు. దాంతో ఆ ఏడుగురు ఎంపిలకు స్పీకర్ ఎన్నిక సందర్భంగా ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం దక్కలేదు. ఈ అవకాశం దక్కని ఎంపిల్లో ఇద్దరు ప్రముఖులు కూడా ఉన్నారు.
వారిలో ఒకరు కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, మరొకరు తృణమూల్ కాంగ్రెస్ ఎంపి శత్రుఘ్నసిన్హా. వీరితో పాటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీకే చెందిన దీపక్ అధికారి, నురుల్ ఇస్లామ్, సమాజ్‌వాది పార్టీకి చెందిన అఫ్జల్ అన్సారీ, మరో ఇద్దరు ఇండిపెండెంట్‌లు ఓటింగ్‌లో పాల్గొనలేకపోయారు.

## మహారాష్ట్ర సిఎం నివాసానికి ముకేశ్ అంబానీ!

**ముంబయి, జూన్ 26 :** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర సీంఎం ఎకనాథ్ షిండేను కలిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ బుధవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను ఆయన నివాసంలో కలిశారు. జులై 12న జరగనున్న తన కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి హాజరుకావాలని ముకేశ్ సీఎంను ఆహ్వానించారు. ఆయనతోపాటు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ శిందేను కలిశారు. కాగా అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ముంబయిలోని అజయ్‌దేవగన్ ఇంటికివెళ్లి వివాహానికి రావల్సిందిగా స్వయంగా ఆహ్వానించారు. రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్, వ్యవస్థాపకురాలు నీతా అంబానీ కాశీ విశ్వనాథుడిని దర్శించి తొలి వివాహ పత్రిక సమర్పించి ఆశీస్సులు పొందారు. దర్శనా నంతరం ఆమె మీడియోతో మాట్లాడుతూ 'మన సంప్రదాయం ప్రకారం ముందుగా భగవంతుడి ఆశీస్సులు తీసుకుంటాము. భగవంతుడికి వివాహ ఆహ్వాన పత్రికను సమర్పించాను. 10 ఏళ్ల తర్వాత ఇక్కడికి వచ్చాను ఇక్కడ జరుగుతున్న అభివృద్ధ కాశీ విశ్వనాథ్ కారిడార్, నమో ఘాట్, సోలార్ ఎనర్జీ ప్లాంట్లు పరిశుభ్రం చూస్తుంటే సంతోషంగా ఉంది' అని తెలిపారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ చిన్నకుమారుడు అనంత్ అంబానీ పారిశ్రామికవేత్త వీరేన్ మర్చంట్‌కుమార్తె రాధికా మర్చంట్‌ల వివాహం జులై 12న ముంబయి లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనుంది.

## అమెరికాలో కాల్పులు

### అయిదుగురి మృతి దుండగుడి ఆత్మహత్య

**వాషింగ్టన్, జూన్ 26:** అమెరికాలోని లాస్‌వెగాస్ సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్లలో అయిదుగురిని కాల్చి చంపి, 13 ఏళ్ల బాలికను తీవ్రంగా గాయపరిచిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని అధికారులు వెల్లడించారు. నార్త్ లాస్ వెగాస్ పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎదురుపడడంతో నిందితుడు ఎరిక్ ఆడమ్స్ (57) తనని తాను కాల్చుకున్నట్లు తెలిపారు. వేర్వేరు అపార్ట్‌మెంట్లలో కాల్పులు జరిగినట్లు వచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు మహిళలు చనిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. పోలీసులు మరింత లోపలికి వెళ్లగా 13 ఏళ్ల బాలిక తీవ్రమైన గాయాలతో ఉండడం గమనించారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమీపంలోని మరో అపార్ట్‌మెంట్లో ఇద్దరు మహిళలు, ఓయువకుడి మృతదేహాలను గుర్తించారు. దుండగుడి కాల్పుల్లో మొత్తం అయిదుగురు చనిపోయారని పోలీసులు నిర్ధారించారు. దీంతో ప్రమాదకారి అయిన ఓ సాయుధుడు సమీపంలో ఉన్నాడంటూ స్థానికులను పోలీసులు అప్రమత్తంచేశారు. అతడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఒక దుకాణం దగ్గర్లో నిందితుడు కనిపించాడని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకోగా దుండగుడు తుపాకీతో సమీపంలోని ఇంటి పెరట్లోకి పరిగెత్తాడు. తుపాకీ విడిచిపెట్టి లొంగిపోవాలని కోరినప్పటికీ అతడు నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. చివరకు తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు.

## వికీలీక్స్ వ్యవస్థాపకుడు అసాంజేకు విముక్తి

### సొంతదేశం ఆస్ట్రేలియాకు పయనం



**వాషింగ్టన్, జూన్ 26:** వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజేకు విముక్తి లభించింది. గూఢచర్యం ఆరోపణలను ఎదుర్కొంటూ ఇన్నాళ్ల బ్రిటన్‌లో తలదాచుకున్న ఆయనను విడిచిపెట్టాలని అమెరికా న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దీంతో ప్రత్యేక విమానంలో ఆయన తన సొంత దేశం ఆస్ట్రేలియాకు చేరుకోనున్నారు. అంతకుముందు అమెరికా న్యాయ విభాగంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గూఢచర్యం చట్టానికి విరుద్ధంగా జాతీయ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పొందడం, వ్యాప్తి చేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు కోర్టులో అసాంజే అంగీకరించారు. మూడు గంటలపాటు జరిగిన విచారణలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యాన్ని తాను విశ్వసిస్తానంటూ పరోక్షంగా తన చర్యలను సమర్థించుకున్నారు. ఒక జర్నలిస్టుగా రహస్య పత్రాలను సేకరించి ప్రచురించినట్లు వెల్లడించారు. భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగానే తాను ఈ పని చేసినట్లు వెల్లడించారు. కానీ అది గూఢచర్య చట్టానికి విరుద్ధమని అంగీకరిస్తున్నానని పేర్కొన్నారు.
ఈ కేసును విచారించిన యూఎస్ డిస్ట్రిక్ట్ చీఫ్ జడ్జి జస్టిస్ రమోనా వి.మంగ్లోనా అసాంజే నేరాంగీకారానికి ఆమోదం తెలిపారు. ఇప్పటికే బ్రిటన్‌లో గడిపిన నిర్బంధ కాలాన్ని శిక్షగా పరిగణిస్తూ విడుదల చేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. యుకె, యూఎస్‌లోని ఆస్ట్రేలియా రాయబారులతో కలిసి ఆయన కాన్‌బెర్రాకు ప్రత్యేక విమానంలో బయలుదేరారు. యూఎస్‌కు చెందిన ఉత్తర మారియానా ద్వీపం రాజధాని అయిన సైపన్‌లో ఉన్న కోర్టులో అసాంజే విచారణకు హాజరయ్యారు. అమెరికాకు రావడానికి ఆయన నిరాకరించడం వల్లే విచారణ అక్కడ చేపట్టారు. పైగా ఆ భూభాగం ఆస్ట్రేలియా సమీపంలో ఉంటుంది. అసాంజే, అమెరికా న్యాయవిభాగం మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ స్వాగతించారు.
ఇది సున్నితమైన అంశమైన నేపథ్యంలో దీనిపై మరిన్ని వ్యాఖ్యలు చేయలేమని పేర్కొ న్నారు. ఈ కేసులో ఓ సానుకూల పరిణామం కోసం ప్రభుత్వం తరఫున అన్ని ప్రయత్నాలు చేశామని తెలిపారు. కేసు పూర్వాపరాలను పక్కనపెడితే విచారణ మాత్రం చాలా సుదీ ర్ఘంగా కొనసాగిందని అభిప్రాయపడ్డారు.
అసాంజేను మరింత కాలం బందీగా ఉంచడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టమైందన్నారు.

### అలనాటి సహనటులు

## నేడు చట్టసభకు ప్రతినిధులు



**న్యూఢిల్లీ, జూన్ 26:** ఒకనాటి సహనటులు నేడు ఎంపిలుగా పార్లమెంటులోకి అడుగుపెట్టారు. వీరిలో ఒకరు కేంద్ర మంత్రి కాగా మరొకరు సినీరంగంనుంచి రాజకీయాల్లోకి అరంగేట్రంచేసి తొలిసారి పార్లమెంటులోకి ప్రవేశించిన వారు. వారే హిమాచల్‌ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్, మరొకరు హాజీపూర్‌నుంచి ఎన్నికైన లోక్‌జనశక్తిపార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్. వీరిద్దరు పార్లమెంటులోకి ప్రవేశిస్తూ ఒకరినొకరు కరచాలనం చేసుకున్నారు. పలకరిం పులు పరామర్శలతో నవ్వుకుంటూ ఇద్దరూ లోపలికి ప్రవేశించడం అక్కడున్న కెమేరాలకు చిక్కారు. వీరద్దిరూ 2011లో మిలేనా మిలే హమ్ అనే చిత్రంలో నటించారు. తన్వీర్‌ఖాన్ దర్శకత్వం వహించినచిత్రంద్వారా చిరాగ్‌పాశ్వాన్ అరంగేట్రంచేసారు. నటుడిగా మారిన రాజకీయవేత్తచిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీ అద్యక్షుడు అయ్యారు. ఆయన ఇపుడు కేబినెట్‌మంత్రిగా ఆహారశుద్ధి పరిశ్రమల పోర్టుఫోలియోకు బాద్యత వహిస్తున్నారు.

## దోషులను కఠినంగా శిక్షిస్తాం: మంత్రి సీతక్క

### నిమ్స్‌లో ఈశ్వరమ్మను పరామర్శించిన మంత్రి

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 26 ప్రభాతవార్త:** పూణ్యల్ మనస్తత్వం ఉన్నవారే మానవ మృగాలుగా మారి పేద మహిళలపై ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని, నిందితులు ఎవరైనా మా ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని రాష్ట్ర మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. బుధవారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మను పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇటీవల కొల్లాపూర్ పరిధిలోని మొల చింతపల్లిలో పొలం పనులకు రాలేదన్న కారణంతో కొంతమంది ఈశ్వరమ్మపై దాడి చేసి విక్షణారహితంగా గాయపరిచిన ఘటన విదితమే. ఆమెను ప్రభుత్వం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నిమ్స్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇది హేయమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ఈ వివాదానికి భూ వివాదమే కారణమని తెలుస్తోందన్నారు.

ఈ సందర్భంగా వైద్యులు ఆమెకు చేస్తున్న చికిత్స తీరుతెన్నుల గురించి తెలుసుకుని ఆమె పూర్తిగా నయమయ్యే వరకు డిశ్చార్జ్ చేయవద్దని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఎంఎస్ సత్యనారాయణ, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



బుధవారం విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో థాయిలాండ్ ప్రొఫెసర్లు

## వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన థాయిలాండ్ ప్రొఫెసర్లు

**అత్తాపూర్ జూన్26,ప్రభాతవార్త :** థాయిలాండ్‌కు చెందిన స్కూల్ ఆఫ్ ఆగ్రో ఇండస్ట్రీ ఆఫ్ మేఫా యూనివర్సిటీ ప్రొఫెసర్లు బుధవారం రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ డాక్టర్ రఘు రామిరెడ్డి,ఇతర విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. మేఫా యూనివర్సిటీ చేపడుతున్న అకడమిక్ కార్యక్రమాల గురించి ప్రొఫెసర్ల బృందం వివరించింది. పండ్లు, కూరగాయలలో పంటకోత అనంతర టెక్నాలజీ,ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,వంటి అంశాలలో ఉన్న అవకాశాల గురించి చర్చించారు.అలాగే విద్యార్థులు ,ఫ్యాకల్టీ ,ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ గురించి చర్చించారు.అలాగే విద్యార్థులు,ఫ్యాకల్టీ,ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ గురించి కూడా చర్చించారు.ఇరు సంస్థలు పరస్పర సహకారంతో ఏయే అంశాలలో కలిసి పనిచేయాలన్న అంశాలపై కూడా ఇరు సంస్థల అధికారులు చర్చలు జరిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ కార్యక్రమాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికా రులు,ఇక్రిశాట్‌కు చెందిన ఇన్నోవేషన్ హబ్, డిజిటల్ అగ్రికల్చర్ హెడ్‌డాక్టర్ ఆర్.శ్రీకాంత్ పాల్గొన్నారు.



బుధవారం ప్రజాభవన్‌లో చిన్నారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులు

## నగదురహిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోండి

### చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వినతి

**హైదరాదాద్,జూన్ 26,ప్రభాతవార్త:** పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉదోయగుల సంఘం కోరింది. ఈమేరకు బుధవారం ప్రజాభవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి ,సెక్రటరీ సి.చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృదం ఉపాధ్యాయ,పెన్షనర్ల గ్రీవెన్స్ కమిటీ చైర్మన్ అయిన చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘంప్రతినిధులు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి తమ సమస్య త్వరగా పరిష్కరించాలన్నారు.

అలాగే త్వరలో 25వేలమందితో ఏర్పాటు చేసే పెన్షనర్ల ఆత్మీయ అభినందన సత్కారసమ్మేళనానికి సిఎం వచ్చేవి ధంగా చిన్నారెడ్డి నేతృత్వం వహించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతిని ధులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చందులాల్, భాగ్యలక్ష్మీ, ఎం.సిలింగన్న, సీతారామయ్య, సుదర్శన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికను వేధించిన కేసులో యువకుడికి రెండేళ్ల జైలు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జూన్ 26 ప్రభాతవార్త:** మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన కేసులో ఓ నిందితుడికి జైలు శిక్ష పడింది. ఈ సంఘటన ఎల్‌బినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడినట్లు పోలీసులు వెల్లడించారు. నాగోల్ డివిజన్ జైపూర్ కాలనీ నువ్వులబండకు చెందిన తన్నీరు సాయి కుమార్(19)అనే యువకుడు నాగోల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అయిన ఒక మైనర్ బాలికను ప్రేమపేరుతో వేధించడంతో పాటు అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయమై బాలిక తల్లి దండ్రులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపరచగా పోక్సో చట్టం ప్రకారం సాయికు మార్‌కు శిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడిని బుధవాం దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి రెండేళ్ళ కఠిన కారాగార శిక్ష రూ. 2వేల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి నష్టపరిహారం కింద లక్ష రూపాయలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.



సాయికుమార్(ఫైల్)



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

## ఎపి సిఎం చంద్రబాబు ఎస్సీవర్గీకరణ చేస్తామనడం సరికాదు

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్,జూన్ 26, ప్రభాతవార్త:** ఏపీసిఎం నారా చంద్రబాబునాయుడు మాలలపై వివక్ష చూపుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పడం సరికాదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు బుధవారం బంజారాహిల్స్‌లోని జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును నాయుడు ఏపీలో జిల్లాలవారీగా వర్గీకరణ చేస్తామని చెప్పడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. గతంలో చంద్రబాబు చేసిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయాన్ని గుర్తుంచుకుని దాన్ని విరమించుకోవాలన్నారు. లేకుంటే మాలమహానాడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిజిల్లాల్లో ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. అలాగే మాలలు అందరూ అంబేడ్కర్‌విగ్రహాల వద్ద నిరసన చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ నాయకుడు గోపూజు రమేష్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బింగి ఆనంద్‌కుమార్, గ్రేటర్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ గోకల్ కళ్యాణ్,జెట్టిగిరి, భాను, ఓబులేష్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో బ్యాక్ లాగ్ లేకుండా పోస్టులు భర్తీ చేయాలి

**రేవంత్ ఇంటి సమీపానికి వందలాదిగా నిరుద్యోగులు**
**వారు అక్కడకు చేరుకోకుండా నిలువరించిన పోలీసులు**
**చివరకు పెదమ్మ గుడివద్దకు చేరుకుని న్యాయం చేయాలంటూ భిక్షాటన**

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 26 పభాతవార్త:** గురుకులాల్లో బ్యాక్ లాగ్ లేకుండా పోస్టులు భర్తీ చేయాలంటూ వందలాది మంది నిరుద్యోగులు బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీయం రేవంత్‌రెడ్డి నివాస సమీపానికి చేరుకున్నారు.గురుకులాల్లో మొత్తం 9210 పోస్టులను భర్తీ చేయాలని, సీయం మాకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు వారిని అక్కడ నుంచి చెదరగొట్టడంతో మళ్ళీ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మోకాళ్లపై భిక్షాటన చేశారు. పోలీసులు ఎంతచెప్పినా ఆందోళన విరమించకపోవడంతో ఆందోళనకారులను బలవంతంగా పోలీసుస్టేషన్‌కు తరలించారు. ముందస్తు సమాచారం లేకుండా పెద్దఎత్తున నిరుద్యోగులు ఆందోళన చేయడంతో పోలీసులు కొద్దిసేపు హైరానా పడ్డారు.

# ట్రిపుల్ ఆర్‌కు భూములు ఇవ్వం

### గత ప్రభుత్వంలో ఇచ్చిన అలైన్‌మెంట్‌ను మార్చాలి, ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, ఐఓసి కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న రైతులు

**గజ్వేల్, జూన్ 26 ప్రభాతవార్త:** రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి తమ భూములు ఇచ్చేదిలేదని పీర్లపల్లి, లింగారెడ్డిపల్లి, ఇటిక్యాల, అలిరాజపేట, నర్సన్నపేట, చేబర్తి, పాతూరు, మక్తమాసాన్ పల్లి, సామలపల్లి, నెంటూర్, బంగ్లావెంకటాపూర్, ఎల్కంటి, బేగంపేట గ్రామాల్లోని రైతులు బుధవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అక్కడి నుండి నేరుగా ఐఓసి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ బన్సిలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ నిర్మాణం వద్దు అని, మా భూములు మేము ఇవ్వమని ముక్త కంఠంతో తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తన ఫాంహౌజ్ దగ్గరలో ట్రిపుల్ ఆర్ నిర్మాణం ఉండాలనే దురుద్దేశంతో రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ చేశారని వాపోయారు. ఔటర్ రింగ్‌రోడ్డు నుండి రీజినల్ రింగ్‌రోడ్డు కనీసం 60 కిలోమీటర్ల దూరంలో ఉండాలని, దానికి విరుద్ధంగా గజ్వేల్ ఔటర్ రింగ్‌రోడ్డు నుండి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ట్రిపుల్ ఆర్ రావ డంతో అత్యధికంగా పేద రైతుల భూములు కోల్పోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో కెనాల్ లు, సొరంగాల పేరుతో, ప్రాజెక్టుల పేరుతో, రైల్వేలైన్ పేరుతో ఇలా ఎన్నో రకాలుగా రైతుల నుండి భూములు సేకరించారని, ఇప్పటికైనా రైతుల భూములను విడిచిపెట్టి ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చు చేయాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలల క్రితం మంత్రి కోమ టిరెడ్డిని కలిసి ట్రిపుల్ ఆర్ నిర్మాణం గురించి వివరించగా తాను సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతులను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ఆర్ రోడ్డును మార్చాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు బింగి భాస్కర్, మల్లేశం, సాయిబాబా, నాగరాజు, బాల కృష్ణారెడ్డి, వెంకటేష్, ప్రభాకర్, నర్సింలు, నరేష్, బాలయ్య, యాదగిరి, కార్తిక్, యాదగిరి, జోసేఫ్,విక్టోరియా పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

### 19 మోటార్ సైకిళ్లు, రూ.45 వేల నగదు స్వాధీనం: సిపి డా॥అనురాధ



మీడియాకు వివరాలను అందిస్తున్న సీపీ డా॥అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్ రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగను జిల్లా కేంద్రంలో వన్‌టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని 19 మోటార్ సైకిళ్లు,రూ. 45 వేల నగదు స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు సీపీ డా॥ అనురాధ తెలిపారు. బుధవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అందించిన వివరాలు.నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కుమ్మరి సాయికుమార్(26) గత కొంతకాలం నుంచి అంతర్ జిల్లాలో మోటార్ సైకిళ్లను దొంగిలించడమే పనిగా పెట్టుకున్నట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని గణేష్‌నగర్‌లో గత మూడు నెలల క్రితం రవి కుమార్ మోటార్ సైకిళ్ చోరికి గురి కావడంతో బాధితుడు వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మోటార్ సైకిళ్ల దొంగలను పట్టుకోవడానికి వన్‌టౌన్ సీఐ లక్ష్మీబాబు, సీసీ ఎస్ సీఐ ప్రవీణ్‌కుమార్, వన్‌టౌన్ ఎస్ఐ నరసింహారావు, సిబ్బంది యాదగిరి, కిషన్, కనకరాజు, భూమలింగం, యాదగిరిలతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా కేం ద్రంలోని పాత బస్టాండు వద్ద అనుమానస్పదంగా కనిపించిన సాయికుమార్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా మోటార్ సైకిళ్లను దొంగిలిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. సాయికుమార్ పలు మార్లు జైలుకు వెళ్లివచ్చినట్లు పేర్కొన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత హైదారాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నిర్మల్, సిరిసిల్ల, సూర్యా పేట, సిద్దిపేటల జిల్లాలో 19 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తెలిపారు. మోటార్ సైకిళ్ల దొంగను పట్టుకున్న వన్‌టౌన్ సీఐ లక్ష్మీబాబు, సీసీఎస్ సీఐ ప్రవీణ్‌కుమార్, వన్‌టౌన్ ఎస్ఐ నరసింహారావు, సిసిఎస్, వన్‌టౌన్ సిబ్బంది కనకరాజు, భూమ లింగం,యాదగిరి, శ్రీకాంత్‌లను అభినందించి త్వరలోనే రివార్డులు అందిస్తా మన్నారు. విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి, ఏసీపీ మధు, వన్‌టౌన్ సీఐ లక్ష్మీబాబు, సీసీఎస్ సీఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పర్యటనకు వచ్చిన 10 దేశాల మీడియా ప్రతినిధులు




**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెస్తున్న పర్యాటక, సాంస్కృతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలను సందర్శించడానికి 21 మంది విదేశీ మీడియా ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. వారికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, ప్రోటోకాల్ విభాగం అధికారులు స్వాగతం పలికారు. ఈస్ట్ ఆసియా, యూరేసియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని జార్జియా, ఆర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్కెస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, మంగోలియా, కజకిస్తాన్ దేశాలకు చెందిన ప్రముఖ మీడియా ప్రతినిధులు 4రోజుల పర్యటనకు వచ్చారు. పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, శిల్పారామం, డా.రెడ్డీస్ ల్యాబ్స్, స్కైరూట్ ఎయిరో స్పేస్, టి హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటీలను మీడియా బృందం సందర్శించనుంది.

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ డిప్లొమసి డివిజన్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

## రాహుల్‌గాంధీని ప్రధాని చేసి ఉంటే మేమే ఐటిఐఆర్ తెచ్చేవాళ్లం

**బిజెపి ఎంపిలు పూనుకొని తెలంగాణకు ఐటిఐఆర్ తీసుకొని రావాలి**

**బండిసంజయ్ కిషన్‌రెడ్డిలను కలిసి విజ్ఞాపనలు చేస్తా: టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి**

**హైదరాబాద్, జూన్ 26,ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీని ప్రధాని చేసి ఉంటే మేమే ఐటిఐఆర్ హైదరాబాద్‌కు తీసుకొచ్చేవాళ్ళం అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజయప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్ విభజనహామిలో భాగంగా రాష్ట్రానికి ఐటిఐఆర్ రాష్ట్రానికి ప్రతిపాదించగా 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ అమిత్‌షా ప్రభుత్వం రద్దుచేసిందని వాస్తవం కాబట్టి మాట్లాడినా అవగాహనలేకుండా అనాలోచితంగా మాట్లాడలేదని బిజెపి ఎంపిలు భావించాలని ఆయన కోరారు. మోడీ ఐటిఐఆర్ రద్దుచేసి ఉండకపోతే రాష్ట్రంలోని 15లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవని ఆధారాలతోనే ఈ విషయం బిజెపి ఎంపిలకు చెబుతున్నానని వారైనా పూనుకోవాలని ఆయన కోరారు.ఇది రాజకీయ విమర్శకాదు,కేంద్ర ప్రభుత్వంపై విమర్శ చేయాలని చేస్తున్నది కాదు అని ఆయన వివరించారు. ఐటిఐఆర్ తీసుకొని రావాలని హైదరాబాద్ ఆనుకొని ఉన్న నాలుగు ఎంపి సీట్లు బిజెపికి ఇచ్చారని జగ్గారెడ్డి కొత్త భాష్యం చెప్పారు. రఘునందన్‌రావు మీకు ప్రజలు బాధ్యత ఇచ్చారు కాబట్టి అడుగుతున్నాను రాహుల్ గాంధీ ఐతే మేం తీసుకొనివచ్చేవాళ్ళం మీరు ఒత్తిడిపెంచి ఆ క్రెడిట్ మీరు తీసుకోవాలి అని ఆయన సూచించారు.పార్లమెంట్ సమావేశాలు పూర్తి అయిన తరువాత కేంద్రమంతులు బండిసంజయ్, కిషన్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం ఇస్తాను .రాజ్యసభ సభ్యుడితో కలిపిప బిజెపికి రాష్ట్రంలో 9మంది ఎంపిలు ఉన్నారని ప్రత్యేక శ్రద్దతీసుకోవాలని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఐదురోజులకోసారి మాట్లాడుతాని ఆయన అన్నారు.

## ఆహార ఉత్పత్తుల పేరుతో నకిలీ మందుల విక్రయాలు

### పలు చోట్ల డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** ఆహార ఉత్పత్తులు న్యూట్రాస్యూటికల్ పేరుతో అనుమతులు లేకుండా అమ్మకాలు సాగిస్తున్న తయారీదారులపై రెండు రోజులుగా డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత ధరలకు కాకుండా అధిక ధరలకు మందులు విక్రయాలు జరుపుతున్నట్లు అందిన సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈమేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాప్రాలో మూపిపాన్ అనే ఆయింట్‌మెంట్, కామారెడ్డిలో జాండి క్యాప్సూల్స్ 200 గ్రాములను నిబంధనకు విరుద్ధంగా అమ్ముతున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. అలాగే, మరికొన్ని మందులను కూడా తప్పుడు ప్రకటనలతో విక్రయాలు జరుపుతున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. ఇదే విధంగా సుప్రాల్ పిల్లల అల్లోపతి ఔషదం జ్వరానికి పనికి వస్తుందనీ, శ్రీతులసి డ్రాప్స్ జ్వరానికి పని చేస్తుందని తప్పుడు అమ్మకాలు సాగిస్తున్నది గుర్తించారు. దీంతో డ్రగ్ కంట్రోల్ అధికారులు చర్యలు చేపట్టారు. అలాగే, వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం తాడిపర్తిలో ఓ క్లినిక్‌పై దాడులు నిర్వహించి అమ్మకానికి నిల్వ చేసిన మందులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, సిద్దిపేట జిల్లాలో కాల్‌గ్రిప్ ట్యాబ్లెట్లను గుర్తించారు. ఈ టాబ్లెట్లు ఫుడ్ లైసెన్స్ కింద తప్పుగా అమ్ముతున్నట్లు గుర్తించారు. ఈ దాడులు నిర్వహించిన వారిలో ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, షామీర్‌పేట, మెహిదీపట్నం డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు ఎ.శైలజా. బి.ప్రవీణ్, పి.సంతోష్ ఉన్నారు.

### లైసెన్స్ లేకుండా మందులు నిల్వ చేస్తే చట్టపరమైన చర్యలు : కమలాసన్ రెడ్డి

తెలంగాణ డ్రగ్స్, కాస్మెటిక్స్ నిబంధనల మేరకు అమ్మకాలు జరుపకుంటే చర్యలు తీసుకుంటామని లైసెన్స్ లేకుండా మందులు నిల్వ చేయడం చట్టవిరుద్ధమన్నారు. అనుమతులు లేకుండా డ్రగ్ నిల్వలు, అమ్మకాలు చేపట్టడం నేరమనీ, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై టోల్‌ఫ్రీ నం.18005996969కు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**తెలంగాణవ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎక్సైజ్ పోలీసులు, అధికారులు, సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, యువత, పలు స్వచ్ఛంద సంస్థలతో కలసి అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించారు. సభలు, సమావేశాలు నిర్వహించి డ్రగ్స్ వాడకం, అమ్మకం, రవాణా ఎన్‌పిడిఎస్ యాక్ట్ కింద నేరంగా పరిగణించబడుతుందని ప్రజలకు వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. డ్రగ్స్‌పై ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బందికి ఆబ్కారీ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి అభినందించారు.




బుధవారం భిక్షాటన చేస్తున్న నిరుద్యోగులు

## రీడింగ్ లేటయినా నెలకే కరెంటు బిల్లు

### విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** మీటర్ రీడింగ్‌ను ఆలస్యంగా తీయం వల్ల యూనిట్లు పెరిగి స్లాబ్ రేటు మారుతుందని, తద్వారా భారీగా కరెంటు బిల్లులు వస్తున్నాయనే అపోహ ఉందని, ఇందులో ఎంత మాత్రం వాస్తం లేదని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖీ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో రీడింగ్ ఆలస్యంగా తీసినా నెల రోజులకు మాత్రమే బిల్లు వేయబడుతుందన్నారు. దాదాపు 99.5 శాతం బిల్లులు నెల రోజులకే ఇస్తున్నారని చెప్పారు. వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. **ఇంధన శాఖ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రోనాల్డ్ రోస్ :** ఇంధన శాఖ కార్యదర్శిగా రోనాల్డ్ రోస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం తన ఛాంబర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్మూర్‌లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, జూన్ 26 ప్రభాతవార్త:** ఆర్మూర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కోరారు. బుధవారం ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాసారు. అదేవిధంగా డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కకు లేఖ రాసారు. మోడల్ స్కూల్‌పై గతంలో స్వయంగాకలిసి లేఖ ఇచ్చానని,ఈ మేరకు సానుకూలంగా స్పందించారన్నారు. ఆర్మూర్‌లో పైలెట్‌ప్రాజెక్టు కింద చేపడతామని హామి ఇచ్చారన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కొడంగల్, మధిరలో మొదటి విడుదల చేపడుతున్నారని,రెండవవిడతలో అయినా ఆర్మూర్‌కు అవకాశం ఇవ్వాలని రాసిన లేఖలో కోరారు.

## రాష్ట్ర సర్కార్ మరో రూ.వెయ్యి కోట్ల అప్పు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ తాజాగా 1,000 కోట్ల రూపాయల మేర రుణం తీసుకుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా ఈ నెలలో తీసుకున్న అప్పు 2 వేల కోట్ల రూపాయలకు చేరింది. ఇదే ఆదనపు నెలల కాలంలో చేసిన అప్పు మొత్తం 28 వేల కోట్ల రూపాయలకు చేరింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంటున్న రుణాలకు అదనంగా వివిధ కార్పొరేషన్ల ద్వారా మరింత అప్పులను సేకరించాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా 5 వేల కోట్ల రూపాయల మేర రుణాలు తీసుకోనుంది. ఈ మేరకు దీనికి సంబంధించిన ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ మేరకు దీనిపై ఆదివారం నుండి బిడ్డింగ్ కూడా మొదలైంది. జులై 1వ తేదీలోగా బిడ్డుదాఖలు చేయాలని సూచించింది.

## భారీగా పెరిగిన మిర్చి ధర

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రమంగా ఎండు మిర్చి ధరలు పెరుగుతున్నాయి. క్వింటాలుకు రోజుకు 100 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు పెరుగుతుండటంతో మిర్చి రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. తేజా రకం క్వింటాలు నిన్నటి వరకు 18,800 రూపాయలు పలికిన ధర అప్పుడు 19,300 రూపాయిలకు చేరింది. 341 రకం మిర్చి 15,500 రూపాయల నుండి 17 వేల రూపా యలకు పెరిగింది. ఇక వండర్ హాట్ రకం క్వింటాలుకు 17,500 రూపాయల నుండి 18 వేల రూపాయల చొప్పున ఒక్క రోజులో 500 రూపాయలు పెరిగింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

## సింగరేణి ఐటీ సిబ్బంది మెరుపు సమ్మె

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) నెట్ వర్క్ మేనేజ్‌మెంట్ సిబ్బంది మెరుపు సమ్మెకు దిగారు. ఓం సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కాంట్రాక్టు పద్ధతిలో సింగరేణిలో యాన్యువల్ మెయింటెనెన్స్ ద్వారా ఐటీ నెట్ వర్క్ సేవలను అందిస్తోంది. ఇటీవల కాలంలో కాంట్రాక్ట్ పనులను ఈ ఏడాది కూడా సంస్థ దక్కించుకుంది. ఈ సంస్థలో సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మె చేపట్టారు. ప్రధానంగా జీత బత్యాలు, క్యాజువల్ లీవ్‌లు, ఓటీ తదితర బెనిఫిట్స్‌ను కాంట్రాక్ట్ అవార్డులో పొందుపర్చకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని సిబ్బంది చెబుతున్నారు.

## తుక్కుగూడ హామీ ప్రకారం రుణమాఫీ చేయాల్సిందే

### రెండు లక్షల రుణమాఫీపై షరతులు విధించడం సరికాదు

**బిజెపి కిసాన్ మార్చో రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తుక్కుగూడ సభలో హామి ఇచ్చిన విధంగా సంపూర్ణంగా రెండు లక్షల రుణమాఫీ చేయకపోతే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పనిపట్టడం ఖాయం అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పధాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు, నాట్లు వేస్తూ పెట్టుబడికి డబ్బులు లేక అల్లాడుతున్నారన్నారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ అంటూ రైతుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం షరతులు లేకుండా రుణమాఫీ చేయకపోతే రైతుల చూస్తూ ఊరుకోరన్నారు. ఈ పధాదికారుల సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్‌రెడ్డి, బస్వ పాపయ్యగౌడ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి జగన్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బూనేటి మారుతి కిరణ్ గౌడ్, కార్యదర్శులు కరివేద మహిపాల్‌రెడ్డి, చిలుకూరి రమేష్, సర్విగారి నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సమస్యలు పరిష్కారంపై దృష్టి పెడతాం

### ఢిల్లీలో మీడియాతో ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, జూన్ 26,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో మిగిలిపోయిన సమస్యలు పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసు కొని రావడంలో గత పాలకులు పూర్తిగా విఫలమైనారని ఆయన అన్నారు. ఆర్అండ్‌బి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మూడు రోజులకే నేను తెలంగాణ భవన్‌ను పరిశీలించానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. ఢిల్లీలోని ఆంధ్రభవన్ విభజనపై స్పష్టత వచ్చిందని ,హైదరాబాద్ హౌజ్ పక్కన తెలం గాణభవన్ నిర్మాణం జరుగనుందన్నారు. ఇప్పటికే కొన్ని మోడల్స్ పరిశీలి స్తున్నామని, త్వరలోనే ఫైనల్ చేస్తామని కోమటిరెడ్డి తెలిపారు. రెండు నెల్లలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు టెండర్లు పిలుస్తామని ఢిల్లీలో భవన నిర్మాణాల అనుమతులకు కొంత సమయం పడుతుందని వాటిని కూడా త్వరగా పొందేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. జీఎంఆర్ బివోటి సంస్థ వివాదం కోర్టులో పరిష్కారం కోసం తొందరగా చర్యలు చేపట్టాలని లేదంటే విజయవాడ- హైదరాబాద్ రోడ్ విస్తరణ చేపడుతునే ఉంటుందని రోజుకు సగటున ఇద్దరు మృత్యువాత, మరో నలుగురు శాశ్వతవికలాంగులుగా అవుతు ఇం టింటా శోకం పెట్టేలా తయారైందని ఆవేదన వెంకటరెడ్డి వ్యక్తం చేశారు. వాహనాల రద్దీతో చనిపోతున్న అమాయకులను కాపాడాలంటే ఆరువరుసల రహదారి బ్లాక్ స్పాట్ వద్ద ప్రమాదరహిత నిర్మాణాలను చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎన్‌హెచ్ 163 (హైదరాబాద్-మన్నెగూడ) రోడ్డుకు ఉన్న ఎన్‌జీటి సం బంధించిన సమస్యను సత్వర పరిష్కారం కనుగొనాలని కోరారు. ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉన్న నాగులపల్లి నిర్మాణపనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అధిక వాహన రద్దీమూలంగా తీవ్ర ప్రమాదాలకు కారణ మవుతున్న హెచ్‌హెచ్765(కల్వకుర్తి-హైదరాబాద్) నాలుగు లైన్లుగా నిర్మించేందుకు కావాల్సిన డిపిఆర్ తయారీప్రక్రియవేగంగా చేయాలని సంస్థచైర్మన్ సంతోష్ కుమార్ కోరామని తెలిపారు.తక్షణమనే డిపిఆర్ తయారీ ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయనహామీఇచ్చినట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై తీర్పు రిజర్వ్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై నాంపల్లి కోర్టులో బుధవారం వాదనలు ముగియగా దీనిపై న్యాయమూర్తి తీర్పు రిజర్వ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మూడు నెల ల క్రితం అరెస్టయిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలు జైల్లో రిమాండు ఖైదీలుగా వుండడం తెలిసిందే. వీరిద్దరు ఇదివరకు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేయడం విదితమే. అయితే తాము అరెస్టయి మూడు నెలలు ముగియడం, ఇప్పటి వరకు ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయ క పోవడంతో డీఫాల్ట్ కింద తమకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని భుజంగరావు, తిరుపతన్నలు కోర్టును అభ్యర్థించారు. అయితే వీరి అభ్యర్థనలను పబ్లిక్ ప్రా సిక్యూటర్ తిప్పికొట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుప తన్నలు కీలక నిందితులని, ఈ కేసులో మరింత మంది నిందితులు పట్టుబడాల్సి వుందని పిపి కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఛార్జిషీట్ దాఖలు చేయలేదనడం సరికాదని, రెండుసార్లు దాఖలు చేయ డం జరిగిందని, అయితే సాంకేతిక కారణాల వల్ల వెనక్కు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. కోర్టు చెప్పినట్లుగా అన్ని ఆధారాలతో మూడు బాక్స్‌ల్లో సిడిలు, పెన్ డ్రైవ్‌లతో కూడిన ఛార్జిషీట్ ను మంగళవారం సమర్పించడం జరిగిందని పిపి తెలిపారు. కేసు విచారణ కీలక దశలో వున్న తరుణంలో అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలకు బెయిల్ ఇవ్వరాదని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు. గురువారం అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్లపై తీర్పు రానుంది.

## ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా జితేందర్‌రెడ్డి బాధ్యతల స్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన దీపాదాస్ మున్షీ, కోమటిరెడ్డి, హర్కర వేణుగోపాల్‌రావు



బుధవారం న్యూఢిల్లీలో బాధ్యతలు స్వీకరిస్తున్న జితేందర్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 26,ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వానికి వారధిగా ఉంటాని విభజనచట్టంలో పెట్టిన అంశాలను పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా న్యూఢిల్లీలో బుధవారం మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంకు విభజన చట్టంలో పెట్టిన అంశాల పరిష్కారంకు తెలంగాణకు న్యాయంగా లభించే వాటా ఇప్పించడంలో కేంద్ర ప్రభుత్వంకు చిత్తశుద్దిలేదని అరోపించారు.తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. కృష్ణానది నీటివాటాను సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా పంపిణీ జరుగాలని తెలంగాణలోని మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాలో నీటి అవసరాలు తీర్చిన తరువాతనే ఇతర బేసిన్‌లకు నీటిని సరఫరా చేసేలా ఒప్పించి మన వాటా నీటి కోసం రాజీలేని ప్రయత్నం చేస్తానని చెప్పారు. బిబినగర్ ఏయిమ్స్ విషయంలో కూడా చాలా అంశాలనుపెండింగ్‌లో పెట్టినారని ఆయన గుర్తుచేశారు. కేంద్రంలోని అన్ని మంత్రిత్వశాఖలపై ఒత్తిడి పెంచుతామని పెండింగ్ సమస్యల పరిష్కారంకు నా పదవిని సమర్థవంతంగా ఉపయోగించి తెలంగాణ అభివృద్దికోసం కృషిచేస్తానని తెలిపారు. తెలంగాణ భవన్ నిర్మాణం కోసం ఎటువంటి అనుమతి అవసరం లేదని అన్నారు.త్వరలోనే ఢిల్లీలో కొత్త భవనం నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాపై విశ్వాసంతో పెట్టిన అపారమైన భారంను తప్పకుండా నిర్వహించి తెలంగాణ అభివృద్దికి నావంతు కృషిచేసి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటానని జితేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి బాధ్యలు స్వీకరణ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, రోడ్లుభవనాలు మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు, ఎంపి మల్లురవి, రఘురామిరెడ్డి, బలరాంనాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ మంత్రి జానారెడ్డి హాజరయ్యారు.

# 5లోగా ఆషాఢ బోనాల పనులు పూర్తి చేయాలి

### బోనాల జాతరతో తెలంగాణ ఖ్యాతి జగద్విదితం కావాలి

### సకాలంలో పనులు పూర్తి చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు

### బోనాలకు రూ.20 కోట్లు మంజూరు

### ఆషాఢ బోనాల జాతర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సురేఖ సమీక్ష



బుధవారం ఆషాఢ బోనాల జాతరపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త :** బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆయా శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశాలను తప్పనిసరిగా పాటించి బోనాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. బుధవారం ఆషాఢ బోనాల జాతర నిర్వహణ ఏర్లాట్లపై హరిత ప్లాజాలో మంత్రి కొండా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, డిజిపి రవి గుప్తా, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావు, జీహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ సిపి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ బోనాల పండుగ నిర్వహణలో జీహెచ్ఎంసిదే కీలక పాత్ర అన్నారు. శానిటేషన్, ఫాగింగ్, పార్కింగ్ స్థలాలు, రోడ్ల నిర్వహణ, మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు వంటి ఏర్పాట్లన్నీ ప్రణాళికాబద్ధంగా చేయాలన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు సప్లై చేయడంతో పాటు మురుగునీటి నిర్వహణలో శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఆరోగ్య శాఖ అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ఇచ్చేలా దేవాలయాల వద్ద సేవలు అందిస్తున్న ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే, వృద్ధులు, వికలాంగులకు దైవ దర్శనం కల్పించేందుకు బ్యాటరీ వాహనాలను వినియోగించాలని ఆదేశించారు. బోనాల జాతరను శోభాయమానంగా తీర్చిదిద్దడంలో సాంస్కృతిక శాఖది ప్రత్యేక పాత్ర అని మంత్రి అన్నారు. బోనాల జాతర సందర్భంగా జానపద కళాకారులకు తగిన అవకాశాలు కల్పించి వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, బోనాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరు కాని అధికారులపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల మంది జరుపుకునే పండుగకు సంబంధించి నిర్వహించిన సమీక్షా సమావేశానికి మంత్రులు, మేయర్ వస్తే అధికారులు రారా అని ప్రశ్నించారు. సమావేశానికి హాజరు కాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు.

**ఆషాఢ బోనాలకు రూ.20 కోట్లు మంజూరు**

ఆషాఢ బోనాల ఉత్సవాలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఉత్సవాల నిర్వహణకు రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈమేరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దారెటు?

### ఢిల్లీలో ప్రత్యక్షమవ్వడంతో జిల్లాలో ఆసక్తికరంగా రాజకీయ పరిణామాలు



ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు/సంగారెడ్డి బ్యూరో, జూన్26 ప్రభాతవార్త:** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ మారుతున్నట్లు రాజకీయ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మూడవ సారి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయన పార్టీని వీడనున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్‌లో చేరతారా, లేక బీజేపీలో చేరతారా అనే చర్చలు కొనసాగుతున్నాయి. పార్టీలో చేరడానికి ఆయన ఢిల్లీ వెళ్లారని మంగళవార మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే తన వ్యక్తిగత పనిమీద ఢిల్లీకి వెళ్లానని ఆయన వివరణ ఇచ్చారు. అయినప్పటికీ రాజకీయంగా ప్రచారం మాత్రం తగ్గడం లేదు. అక్రమ మైనింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తనిఖీలు, ఆస్తుల విషయంలో కేంద్రంలోని ఈడీ విచారణలతో గూడెం మహిపాల్‌రెడ్డి కుటుంబ ఉక్కిరిబిక్కిరి అవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీ మారే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**అక్రమ మైనింగ్.. తమ్ముడి అరెస్టు...**

మహిపాల్‌రెడ్డి సోదరుడు మధుసూదన్‌రెడ్డి క్రషర్‌లు నిర్వహిస్తున్నారు. లకుడారం ప్రాంతంలో సంతోష్ సాండ్ పేరుతో క్రషర్లు ఉన్న విషయం తెలిసిందే. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లా అధికారులు కంకర క్రషర్లు, అక్రమ మైనింగ్‌పై దృష్టి సారించారు. మధుసూదన్‌రెడ్డి సంస్థ పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ చేపట్టారని గుర్తించి కేసు నమోదు చేశారు. మధుసూదన్‌రెడ్డి ఈ ఘటనలో అరెస్టు కూడా అయ్యారు. రూ.300 కోట్ల మేర అక్రమ మైనింగ్ చేశారని అధికారులు తమ దర్యాప్తులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డి క్రషర్లను సీజ్ చేశారు. ఆయన అరెస్టు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది తెలిసిందే. ఈ పరిణామం మహి పాల్‌రెడ్డిని తీవ్రంగా ఆందోళనకు గురి చేసింది. తన సోదరుడి అరెస్టుతో కంటతడి పెట్టుకున్నారు.ఈ దాడులతో గూడెం కుటుంబం ఒక్కసారిగా ఉలిక్కిపడిందని చెప్పుకోవచ్చు. దాడుల అనంతరం మహిపాల్‌రెడ్డి స్పందించారు. కక్ష్యపూరితంగా ఈ దాడులు కొనసాగాయని, తన వద్ద ఎలాంటి అక్రమ ఆస్తులు, అక్రమ నగదు గానీ లభించలేదని ఆయన వెల్లడించారు. తులం బంగారం కూడా లభించలేదని ఆయన తెలిపారు. గూడెం మహిపాల్‌రెడ్డి ఢిల్లీలో ప్రత్యక్షమవ్వడంతో రాజకీయంగా ఆసక్తి రేపింది. దాదాపు ఆయన కాంగ్రెస్‌లో చేరుతారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బీజేపీలో చేరుతారని మరొక వాదన జరుగుతుంది. ఏ పార్టీలో చేరుతారనే విషయం త్వరలోనే స్పష్టత రానుంది.

# తెలంగాణ ఫుల్‌టైం గవర్నర్‌గా సిసి రాధాకృష్ణన్?

### 3,4 నెలల్లో 9 రాష్ట్రాల గవర్నర్ల పదవీకాలం పూర్తి

### టిక్కెట్లు దక్కని సీనియర్లకు గవర్నర్లుగా అవకాశం

### పార్లమెంట్ సమావేశాల తర్వాత ప్రకటించే చాన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్26:** సీసీ రాధాకృష్ణన్‌ను తెలంగాణ పూర్తిస్థాయి గవర్నర్‌గా కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. జార్ఖండ్ గవర్నర్‌గా కొనసాగుతున్న రాధాకృష్ణన్ ప్రస్తుతం తెలంగాణ పుదుచ్చేరికి ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఆయన తెలంగాణలో పూర్తి స్థాయి గవర్నర్‌గా కొనసాగాలని కోరుకుంటున్నారని తెలుస్తోంది. ఈ విషయంపై ఆయన ఇటీ వల ఢిల్లీలో కేంద్ర పెద్దలను కలిసి వచ్చారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదే జరిగితే తెలంగాణ ఆవిర్భావం తర్వాత వచ్చిన ముగ్గురు గవర్నర్లు తమిళులే అవుతారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర గవర్నర్‌గా ఈఎస్ఎల్ నరసింహన్ కొనసాగారు. ఆ తర్వాత బిజెపి తమిళనాడు అధ్యక్షురాలిగా కొనసాగిన తమిళిసై సౌందరరాజన్‌ను తెలంగాణ గవర్నర్‌గా కేంద్రం నియమించింది. పార్లమెంటగ్ ఎన్నికలకు ముందు ఆమె గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో జార్కండ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా నియమించింది. దాదాపు మూడు నెలలుగా సీపీ రాధాకృష్ణన్ ఇన్‌చార్జీ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. కేరళ,ఉత్తరప్రదేశ్,హర్యానా, రాజస్థాన్, గుజరాత్ సహా 9 రాష్ట్రాల గవర్నర్ల పదవీకాలం మరో మూడు,నాలుగు నెలల్లో ముగియనుంది. కర్ణాటక,తెలంగాణ గవర్నర్లుగా మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి,అశ్విన్ కుమార్ చౌబేలను నియమిస్తారనే ప్రచారంకూడా ఓవైపు సాగుతోంది. హర్యానా, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత లేదా అంతకన్నా ముందే గవర్నర్ల నియామకాలు చేపట్ట వచ్చని సమాచారం.

ఎంపీలుగా అవకాశం దక్కని వా రిని ఈ రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించే అవకాశం ఉంది. తెలంగాణ నుంచి సీనియర్ నేతలు సిహెచ్ విద్యాసాగర్‌రావు (మహారాష్ట్ర),బండారు దత్తాత్రే య(హర్యానా),ఎన్,ఇంద్రసేనారెడ్డి(త్రిపుర)లను గవర్నర్లుగా కేంద్రం నియమించింది. విద్యాసాగర్‌రావు పదవీకాలం పూర్తి చేసుకుని స్వరాష్ట్రానికి తిరిగి రాగా, మరో ఇద్దరు గవర్నర్లుగా పనిచేస్తున్నారు.

ప్రస్తుతం తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌ను నియమిస్తే రాధాకృష్ణన్‌కే మొదటి ప్రాధానం ఉంటుందని సమాచారం.

# అమెరికాలో వీసా గడువు పొడిగించుకున్న ప్రభాకర్ రావు?

### భారత్‌కు రప్పించేందుకు ఇక ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసే శరణ్యం

### నాలుగు నెలలు కావస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగు చూసి నాలుగు నెలలు కావస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా వుండి అమెరికాలో ఆరు నెలలుగా తలదాచుకున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) మాజీ బాస్ ప్రభాకర్ రావు వీసా గడువును మరికొంత కాలం పొడిగించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసు శాఖకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మీడియా అధిపతి శ్రవణ్ రావు కూడా వీసాను పొడిగించుకున్నట్లు సమాచారం. ఈ లెక్కన వీరిద్దరు ఇప్పట్లో భారత్‌కు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో వీరిని వెనక్కు రప్పించేందుకు ఇంటర్ పోల్ జారీచేసే రెడ్ కార్నర్ నోటీసుపైనే పోలీసు శాఖ ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయమై రాష్ట్ర సిఐడి అధికా రులు సిబిఐతో మాట్లాడుతూ ఇంటర్‌పోల్‌ను రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయడం వేగవంతం చేయాలని కోరసాగారు.

రాష్ట్ర పోలీసు శాఖలో పెను దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి నిందితుడు,ఎస్ఐబి నాటి బాస్ ప్రభాకర్ రావును విచారించి, అరెస్టు చేయాలన్న నాలుగు నెలలుగా పోలీసుల ఎదురుచూపు మరికొంత కాలం పట్టేటట్లు కనిపి స్తోంది.అప్పట్లో ఇక్కడ డిఎస్పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు ఇక్కడి కంప్యూటర్లను, హార్డ్ డిస్కులను, ఇతర వస్తువులను ధ్వంసం చేయడం, కొన్నింటిని కాల్చి వేయడం చేయడంతో ఈ వ్యవహారం బయటకు వచ్చింది. ప్రణీత్‌రావు మరోచోటికి బదిలీ అయిన తరువాత వేరే అధికారి ఎస్ఐబికి వచ్చాక ఇక్కడ జరిగిన విధ్వంసంపై ఆరా తీయగా ఫోన్ ట్యాపింగ్ విషయం రట్టయ్యింది. అనంతరం దీనిపై ఎస్ఐబి అదనపు ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు ఫోన్ ట్యాపింగ్‌పై కే సు నమోదు చేసి మొదట ప్రణీత్ రావును, ఆ తరువాత అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతతన్నలు అనంతరం టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను అరెస్టు చేశారు. వీరిని కస్టడీలోకి తీసుకుని విచారించిన తరువాతే ఈ గోల్‌మాల్ వ్యవహారం మొత్తం నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు జరిగిందనేది రూఢీ అయ్యింది. ఇదే సమయంలో అప్పట్లో మీడియా అధిపతిగా ఒక ఛానల్‌కు బాస్‌గా వున్న శ్రవణ్ రావు పాత్ర కూడా వెల్లడయ్యింది. దీంతో వీరిద్దరిని నిందితులు గా చేర్చడంతో పాటు వారిని విచారించేందుకు యత్నించగా అప్పటికే వారు అమెరికాకు ఉడాయించినట్లు తేలడంతో మొదట లుకవుట్ నోటీసు జారీ చేశారు. దీనివల్ల ఎ లాంటి ఉపయోగం లేక పోవడంతో నాంపల్లి కోర్టు నుంచి అరెస్టు వారంట్ పొంది, సిఐడి చేత ఇంటర్‌పోల్‌కు లేఖ రాయించి రెడ్ కార్నర్ నోటీసు జారీకి అధికారిక ప్రయత్నాలు చేబట్టారు. ఇది జరిగి నెల రోజులు దాటుతోంది. ఇంటర్‌పోల్‌లో ఈ ప్రక్రియ వేగంగా సాగుతోందని తెలుస్తున్నా రెడ్ కార్నర్ నోటీసు జారీ అధికారికంగా ఎ ప్పుడనేది సమాచారం లేదు. ఇదే సమయంలో అమెరికాలో వుండేందుకు ప్రభాకర్ రావుకు వున్న వీసా బుధవారంతో ముగిసింది. వీసా గడువు ముగిసేలోపే తాను భారత్‌కు వస్తానని ప్రభాకర్ రావు పోలీసు శాఖకు సమాచారం అందించగా ఆ లెక్కన బుధవారం నాటి వరకు ఆయన లొంగిపోవాల్సి వుంది. ఒకవేళ ప్రభాకర్ రావు భారత్‌లోని ఏదైనా నగరంలో దిగితే వెంటనే అరెస్టుచేసేందుకు విమానాశ్రయ అధికారులు రెడీగా వున్నా ఆయన మాత్రం బుధవారం రాత్రి వరకు రాలేదు. ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావు ఆచూకీ కూడా తెలియరాలేదు.

**అమెరికాలో విసా గడువు పొడిగించుకున్న ప్రభాకర్ రావు?** ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ప్రభాకర్ రావు అమెరికాలో తన విసా గడువును పొడిగించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసు శాఖకు సమాచారం అందినట్లుగా తెలుస్తోంది. ఆరోగ్య కారణాలతో ప్రభాకర్‌రావు వీసా గడువును మరికొంత కాలం పొడిగిం చుకున్నట్లు తెలిసింది. పాటు శ్రవణ్‌రావు కూడా వీసా గడువును పొడిగించుకున్నట్లు తెలిసింది. వీరిద్దరిని భారత్‌కు రప్పించేందుకు పోలీసు శాఖ వద్ద వున్న చివరి అస్త్రం ఇంటర్‌పోల్ జారీ చేసే రెడ్ కార్నర్ నోటీసు కావడం గమనార్హం. వీరిద్దరిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయిన తరువాత పోలీసు శాఖ తదుపరి చర్యలు తీసుకునే వీలుంది.

## బోనస్ వరి సన్నాల జాబితా సిద్ధం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో వాటి వరిలోకి ఏ రకాలు వస్తాయనేదానిపై స్పష్టత వచ్చింది. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ దీనిపై కసరత్తు చేసి సర్కార్ బోనస్ అందించే సన్న రకం వరి వంగడాల జాబితాను సిద్ధం చేసింది. ఈ సన్నాల్లో 40 పబ్లిక్ వెరైటీలతో పాటు, మరికొన్ని ప్రైవేటు రకాల వంగాలు కూడా ఉన్నాయి. కాగా ఈ వానాకాలం మార్కెటింగ్ సీజను నుండే బోనస్ అమల్లోకి రానుంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మాత్రమే క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనుంది. ఈ పంట కాలానికి సంబంధించి ఎ గ్రేడ్‌కు క్వింటాలుకు 2,329 రూపాయలు, సాధారణ రకానికి 2,300 రూపాయలు చొప్పున కేంద్రం వరికి కనీస మద్దతు ధరలు ప్రకటిం చింది. అయితే తెలంగాణలో ఈ మద్దతు ధరను కలిపితే క్వింటాలు 2,829 రూపాయలకు చేరనుంది.

## రాహుల్ గాంధీకి యూపీ కోర్టుసమన్లు



**లక్నో,జూన్ 26:** కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి యూపీ కోర్టు బుధవారం సమ న్లు జారీ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై పరువునష్టంకేసు నమోదయింది. ఈకేసులో జూలై రెండున తమ ఎదుట హాజరుకావాలని ఎంపీ ఎమ్మెల్యే కోర్టు రాహుల్ గాంధీని కోరింది.కేసు తదుపరి విచారణ జులై రెండున జరగనున్నది.

## ఎమ్మెల్యే సత్యంను పరామర్శించిన కెటిఆర్



**అల్వాల్, జూన్ 26 ప్రభాతవార్త:** చొప్పదండి ఎమ్మెల్యే సత్యంను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పరామర్శించారు. ఎమ్మెల్యే భార్య ఇటీవల మం ణించిన సంగతి తెలిసిందే. బుధవారం సాయంత్రం అల్వాల్‌లోని ఎమ్మెల్యే సత్యం నివాసానికి కెటిఆర్‌తో పాటుగా ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేక్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, బాల్కసుమన్‌లు రావడం జరిగింది. సత్యంను ఓదార్చిన కెటిఆర్ ఆయన కుమారుడు, కూతురితో ఆప్యాయంగా మాట్లాడి ధైర్యంగా ఉండాలని కోరారు.

## ఇంగ్లీష్ ఛానల్‌ను స్విమ్ చేసిన తొలి తెలుగు మహిళ గంధం క్వీన్ విక్టోరియా

### ఇంగ్లండ్ డోవర్ కోస్టు నుంచి ఫ్రెంచ్‌కోస్టు వరకు 16 గంటలు రిలే స్విమ్మింగ్



జాతీయ జెండాతో గంధం క్వీన్ విక్టోరియా

**హైదరాబాద్, జూన్ 26 ప్రభాత వార్త:** హైదరాబాద్ బర్కత్‌పురకు చెందిన పిన్ స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా ప్రపంచమంతా స్వీమ్ ఎవరెస్ట్‌గఆ పిలువబడే ఇంగ్లీష్‌ఛానల్‌ను స్విమ్ చేసి తొలి తెలుగు మహిళగా రికార్డు నెలకొల్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అమన్‌గల్‌కు చెందిన క్వీన్ విక్టోరియా బర్కత్‌పురలో స్థిరపడి పిన్ స్విమ్మర్‌గా రాణిస్తూ బంగారు, రజిత, కాంస్యపథకాలను సాధించి దేశానికి పేరును తీసుకువచ్చారు. 44ఏళ్ళ వయస్సులో ఇంగ్లీష్ ఛానల్‌ను స్విమ్ చేసి రికార్డు నెలకొలిపారు. ఇంగ్లీష్ ఛానల్‌ను స్విమ్ చేయడానికి 8 మంది బృందంతో కలిసి ఇంగ్లండ్‌కు వెళ్లింది. ఈ నెల 24న బ్రిటీష్ కాలమానం ప్రకారం రాత్రి 10 గంటల 46నిమిషాలకు ఇంగ్లండ్‌లోని డోవర్‌కోస్టునుంచి రిలే స్విమ్మింగ్ ప్రారంభించి ఈ నెల 25న సాయంత్రం నాలుగు గంటల 16నిమిషాలకు ఫ్రాన్స్ దేశంలోని ఫ్రెంచ్ కోస్టుకు చేరుకుంది. రెండు దేశాలమద్య ఉన్న ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రాన్ని ఇంగ్లీష్ ఛానల్‌గా పిలుస్తారు. ఈ రెండు దేశాలమద్య దూరం 36 కిలోమీటర్లుండగా రాత్రి వవేళల్లో అలల తాకిడి అధికంగా ఉండడం వలన్ల 71 కిలోమీటర్ల మేర క్రాస్ స్విమ్మింగ్‌చేసి 16 గంటల 50 నిమిషాలలోఇంగ్లీష్ చానల్‌ను స్విమ్ చేశారు. ఇంగ్లీష్ ఛానల్‌ను స్విమ్ చేయడం సంతోషంగా ఉందని, తెలుగు ప్రజలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. గంధం క్వీన్ విక్టోరియా బ్లూడాల్ఫింగ్ స్విమ్మింగ్ క్లబ్‌లో కోచ్‌లు దినేష్ రాజోరియా, రాధిక మండవ వద్ద శిక్షణ పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.చంద్రశేఖర్‌రెడ్డి, స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు ఎం.సతీష్‌లు అభినందించారు.త్వరలోనే చానల్స్ స్విమ్మింగ్ అండ్ ప్లాటింగ్ ఫెడరేషన్ నుంచి గురువారం సర్టిఫికేట్ గంధం రాణి పొందనున్నారు.

# జీవన్‌రెడ్డికి సోనియా ఫోన్

### ఢిల్లీకి చేరిన పంచాయితీ

**హైదరాబాద్, జూన్ 26,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంను బిఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీఫిరాయింపుతో కుదిపివేస్తున్నది. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను పార్టీలోకి తీసుకోవడంతో అలకవ హించడంతో ఏఐసిసిలో ప్రకంపనలకు దారితీసింది. బుధవారం ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పంచాయతీ చేరింది. ఏఐసిసి కాంగ్రెస్ నేతలు కూడా తెలంగాణలో వరుసగా జరుగుత్ను పరిణామాలపై నిశితంగా పరిశీలించాలని భావించినట్లు తెలిసింది. సీనియర్లను పక్కకు బెట్ట దానికి కాంగ్రెస్‌లోని కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా ప్రతిపక్షాలతో కలిసి మంత్రులపై ఆరోపణలు చేయిస్తున్నారని ఢిల్లీకి కొంత మంది సీనియర్లు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. పౌరసరఫరాలశాఖలో ఇటీవల ఒక రూమర్‌ను వివాదంగా మలిచి ఓ సీనియర్ మంత్రిని ఇరుకున పెట్టేందుకు ఇంటిదొంగలు తోడైనట్లు ఏఐసిసి అధినాయకత్వం గ్రహించిందని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. ఇదే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను పార్టీలో చేర్చుకోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వంతో విభేదించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి బుధవారం ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ ఫోన్‌చేసి ఓదార్పు ప్రకటించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని వెంటనే ఢిల్లీకి రావాల్సిందిగా ఆమె కోరడంతో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆయనను వెంటపెట్టుకొని బుధవారం సాయంత్రం ఆరుగంటలకు వెళ్ళారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో భేటి అయ్యారు. ఆయన వెంట కరీంనగర్ ఉమ్మడిజిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కూడా దీపాదాస్‌తో సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే,కెసివేణుగోపాల్‌తో భేటి అయ్యారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో ఎమ్మెల్యే పార్టీ మారితే సభ్యత్వంరద్దు చేస్తామని పెట్టారని, ఇప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో ఎలా చేర్చుకుంటారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భావోద్వేగంతో కంట తడిపెట్టుకొన్నారు. ఇన్నేండ్లు ఎవరి మీద కొట్లాడానో వారినే నాకు మాట కూడా చెప్పకుండా చేర్చుకున్నారని అన్నారు. తన భవిష్యత్‌ను కాలమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌లో ఎవరు అసంతృప్తితో లేరు : దీపాదాస్ మున్షి : ఐవిల్ టాక్ లేటర్ : జీవన్‌రెడ్డి**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు అసంతృప్తితో లేరని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. జీవన్‌రెడ్డి మాత్రం దీపాదాస్ మున్షీతో సమావేశమైన తరువాత విలేఖరులతో మాట్లాడకుండా ఏఐసిసి అగ్రనేతలను కలిసేందుకు శ్రీధర్‌బాబు కారులో బయలుదేరారు. శ్రీధర్‌బాబు కారులోనే దీపాదాస్ మున్షికూడా ఉన్నారు. విలేఖరులు తెలంగాణ కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తిని పదేపదే దీపను ప్రశ్నించగా మీ ఊహాజనిత ప్రశ్నలకు నేను సమాధానం చెప్పలేనని తిరస్కరించారు. అనంతరం జీవన్‌రెడ్డితో ముగ్గురు కలిసి ఒకే ప్రయాణంలో బయలు దేరారు.

# ‘నేను-కీర్తన’తో విజయభేరి మోగించాలి!

## ‘జయభేరి అధినేత మురళీమోహన్’



‘ఏ భాషలోనైనా డైరెక్టర్స్ కమ్ హీరోస్ చాలా అరుదుగా ఉంటారు. చిమటా రమేష్‌బాబు హీరోగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన ‘నేను – కీర్తన’ ట్రైలర్, సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. మరీ ముఖ్యంగా నేను విడుదల చేసిన ఐటమ్ సాంగ్ థియేటర్స్‌లో కచ్చితంగా విజిల్స్ వేయిస్తుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను’ అన్నారు ప్రముఖ నటులు, మాజీ పార్లమెంటు సభ్యులు, జయభేరి అధినేత మాగంటి మురళీమోహన్. ‘నేను – కీర్తన’ చిత్రం నుంచి ‘కొంచెం కొంచెం గుడుగుడు గుంజం’ అనే ఐటమ్ సాంగ్‌ను మురళీమోహన్ ఆవిష్కరించారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిటా రమేష్ బాబు (‘సి.హెచ్ఆర్’)ను దర్శకుడిగా పరిచయం చేస్తూ.. చిమటా రమేష్‌బాబు (సి.హెచ్.ఆర్) – రిషిత – మేఘన హీరోహీరోయిన్లుగా చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన ‘నేను–కీర్తన’ చిత్రాన్ని అతిత్వరలో విడుదలకానుంది.

సినిమాలు, స్థిరాస్తి, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రతిభాశాలి మాగంటి మురళీమోహన్ తమ చిత్రం నుంచి ఐటమ్ సాంగ్ విడుదల చేసి, తమ సినిమా ఘన విజయం సాధించాలని అభిలషించడం పట్ల చిత్ర దర్శకుడు కమ్ కథానాయకుడు చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ‘నేను – కీర్తన’ చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని, కులుమనాలిలో చిత్రీక రించిన పాటలతో పాటలు ఆరు రోప్ ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయిని ఆయన అన్నారు.

సంధ్య, జీవా, విజయరంగ రాజు, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, రాజ్‌కుమార్ ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: దీరజ్ – అప్పాజీ, డి.ఐ: భాను ప్రకాష్, వి.ఎఫ్.ఎక్స్: నవీన్, ఎస్.ఎఫ్.ఎక్స్: ఎ. నవీన్ రెడ్డి, పోరాటాలు: నూనె దేవరాజ్, నృత్యాలు: అమిత్ కుమార్– సి.హెచ్.ఆర్, పాటలు: సి.హెచ్. ఆర్ – అంచుల నాగేశ్వరరావు – శ్రీరాములు, సంగీతం: ఎం.ఎల్.రాజా, ఛాయాగ్రహణం: కె.రమణ, కూర్పు: వినయ్‌రెడ్డి బండారపు, సమర్పణ: చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఎ).

# ‘భారతీయుడు 2’ ట్రైలర్ విడుదల

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం ‘భారతీయుడు 2’ జీరో టాలరెన్స్ ట్యాగ్‌లైన్. ‘భారతీయుడు 2’ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రీలీజ్ కానుంది. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో ‘భారతీయుడు2’ ట్రైలర్‌ను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. ‘ఊరూరా ఇది..చదువుకు తగ్గ జాబ్ లేదు.. జాబ్‌కు తగ్గ జీతం లేదు. కట్టిన ట్యాక్స్ తగ్గినట్లు సౌకర్యాలు లేవు. దొంగిలించేవాడు. దొంగిలిస్తూనే ఉన్నాడు. తప్పు చేస్తున్నవాడు తప్పు చేస్తూనే ఉంటాడు’ అని ఓ మహిళ తన ఆవేదనను వ్యక్తం చేస్తుంది. మరో వైపు హీరో సిద్ధార్థ్ ‘మనం ఒక్కొక్కరినీ తప్పు పడుతూనే ఉంటాం. సిస్టమ్ సరిగా లేదు.సరిచేయాలని నోటికొచ్చిట్లు మాట్లాడుతుంటాం. కానీ దాన్ని సరిచేయడానికి కొంచెం కూడా ప్రయత్నించటం లేదు’ తన బాధను వ్యక్తం చేస్తాడు. కొంతమంది యువత రోడ్ల పైకి వచ్చి పోరాటం చేస్తుంటే పోలీసులు వారిపై కాల్పులు జరుపుతారు. మనం మొరిగే కుక్కల ఒమాత్రమే.. అందుకే అరుస్తున్నా అని అందులో ఓ యువకుడు తన ఆక్రోశాన్ని వెళ్లగక్కు తాడు. ఇలా దేశమంతా అల్లర్లతో అట్టుడికి పోతుంటుంది. ఆ సమయంలో వీరందరినీ చీల్చి చెండాడే ఓ వేట కుక్క రావాలి అని సిద్ధార్థ్ అంటాడు. అలా ఎవరుంటార్రా అని ప్రియా భవానీ శంకర్ అంటే ఉండేవారు. అని సిద్ధార్థ్ సమాధానం చెబుతాడు. ఆయన మళ్లీ రావాలి. ఒతప్పు చేస్తే దాన్నుంచి తప్పించుకోలేమనే భయం రావాలి అంటూ సిద్ధార్థ్ చెబుతాడు. అప్పుడు సేనాపతి (కమల్‌హాసన్)ని చూపించారు. పార్ట్‌వన్ భారతీయుడులో ఆయనేం చేశాడనే దాన్ని సింపుల్‌గా చూపించారు. సేనాపతి తనొక ఫ్రీడమ్ ఫైటర్‌గా తన గురించి చెబుతూ ఇది రెండో స్వాతంత్ర్య పోరాటం. గాంధీజీ మార్గంలో మీరు.. నేతాజీమార్గంలో నేను అనే పవర్‌ఫుల్, ఎమోషనల్ డైలాగ్స్ ‘భారతీయుడు2’ ట్రైలర్‌లో ఉన్నాయి. ఒక ట్రైలర్‌లో సేనాపతి పాత్రలో కమల్‌హాసన్ యాక్షన్ సన్నివేశాలు, వాటిని అత్యద్భుతంగా తెరకెక్కించిన శంకర్ మేకింగ్ స్టైల్ నెక్స్ట్ రేంజ్ ఉన్నాయి. సినిమాను ఎప్పుడెప్పుడూ చూద్దామా అనే ఆసిక్తిని ట్రైలర్ రేకెత్తిస్తోంది. ‘భారతీయుడు 2’ ట్రైలర్‌లో సేనాపతి పాత్రతో పాటు డిఫరెంట్ లుక్స్‌లో కమల్ హాసన్ తనదైన అభినయాన్ని ప్రదర్శించారు. ఇక మర్మకళతో విలన్స్ భరతం పట్టడాన్ని కూడా ఈ సినిమాలో మరింత విస్తృతంగా చూపించినట్లు స్పష్టమవుతుంది. రవివర్మన్ సినిమాటోగ్రఫీ, అనిరుద్ సంగీతం, నేపథ్య సంగీతం సన్నివేశాలను మరో లెవల్‌లో ఆవిష్కరించాయి. దీంతో సేనాపతిగా మరోసారి కమల్‌హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ ట్రైలర్ చూస్తూంటేనే అర్థమవుతుంది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె. సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.



# థీమ్ ఆఫ్ కల్కి లిరికల్ వీడియో రిలీజ్

భారీ అంచనాల మధ్య మరో రెండు రోజుల్లో ‘కల్కి 2898 ఏడీ’ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విపరీతమైన బజ్ ఏర్పడింది. దానికి తోడు ప్రమోషన్ కంటెంట్‌తో చిత్రబృందం ఆ అంచనాల్ని ఎప్పటి కప్పుడు రెట్టింపు చేస్తోంది. తాజాగా ‘థీమ్ ఆఫ్ కల్కి’ లిరికల్ డియోని విడుదల చేశారు. సంతోష్ నారా యణ్ స్వరపరచిన ఈ గీతాన్ని కాలభైరవ రాగ యుక్తంగా, భావోద్వేగంగా ఆలపించారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ తన అద్భు తమైన సాహిత్యాన్ని అందించారు. ‘కల్కి 2898 ఏడీ’ చిత్ర సారాంశం, పాత్రల తాలుకూ నేపథ్యం, వాటి సంఘర్షణఇవన్నీ.. చంద్రబోస్ తన సాహిత్యంలో పొందు పరిచిన విధానం శ్రోతలను అబ్బుర పరుస్తోంది. ఇటీవల ఈ పాటని మధురలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. శ్రీకృష్ణుడి జన్మ స్థలంలో ఈ పాటని పరిచయం చేయడం, ఈ పాటలో కృష్ణుడి శక్తియుక్తుల్ని అక్షరాలలో మలచడం కాకతాళియం కాదు. ప్రముఖ నటి, నర్తకి శోభనా చంద్రకుమార్ ఈ పాట కోసం గజ్జె కట్టడం వీక్షకులకు మరింత హాయిని కలిగించింది. ఆ దృశ్యం కనుల పండుగలా కనిపించింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ కీలక పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. నేడు విడుదలై ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.



# షణ్ముఖ షూటింగ్ పూర్తి

వైవిధ్యమైన చిత్రాలకు, విభిన్నమైన కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంలో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగంసాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన చివరి షెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం కోసం ఎంతో రిచ్‌గా వేసిన ఓ సెట్‌లో చివరి షెడ్యూల్‌ను పూర్తిచేసాం. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణాంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలు రాయిగా నిలిచిపోతుంది అన్నారు.



# ‘స్వయంభూ’ షెడ్యూల్ షురూ

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ ‘స్వయంభూ’ మారేడుమిల్లిలోని బ్యూటీ ఫుల్ లొకేషన్స్‌లో కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది. మారేడుమిల్లిలోని దట్టమైన అడవులలో నిఖిల్‌పై కొన్ని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు నెరేటివ్‌కి కీలకం. ఛాలెంజ్‌తో కూడిన లాండ్‌స్కేప్ మూవీ అథెంటిసిటీ, ఇంటన్సిటీని పెంచుతుంది. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ‘స్వయంభూ’ నిఖిల్ 20వ మైల్‌స్టోన్ మూవీగా గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ప్రామిస్ చేస్తూ గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కుతున్న పీరియాడికల్ ఫిల్మ్. నిఖిల్ లెజెండరీ వారియన్ పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్ర కోసం నిఖిల్ ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. పాత్ర పట్ల అతని అంకితభావం, డైనమిక్ పెర్ఫార్మెన్స్‌ని తెర పైకి తీసుకొస్తుంది. ఈ మూవీలో సంయుక్త, నభా నటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సింథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం. ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్. ఠాగూర్ మధు సమర్పణలో పికెల్స్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ‘స్వయంభూ’ అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోంది.

తారాగణం: నిఖిల్, సంయక్త, నభానటేష్.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర, బ్యానర్: పిక్సిల్ స్టూడియోస్, సమర్పణ: ఠాగూర్ మధు, సంగీతం: రవి బస్రూర్, డీవోపీ: కెకె సింథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాకరన్.






# ‘బడ్డీ’ సినిమా ట్రైలర్ లాంచ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘బడ్డీ’. గాయత్రిభరద్వాజ్, ప్రిషా, రాజేష్‌సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్‌ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమా తెరకెక్కింది. 26న ‘బడ్డీ’ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ అయింది. సినిమా రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ రూబెన్ మాట్లాడుతూ, బడ్డీ సినిమాకు వర్క్ చేయడం కష్టంగానే అనిపించింది. ఎడిటింగ్ టేబుల్‌పై నేను దర్శకుడు శామ్ రోజూ డిస్కస్ చేసుకునేవాళ్లం. ఇదొక డిఫరెంట్ మూవీ. బడ్డీ లాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి. ఈసినిమాలో మంచి కాస్టింగ్‌ఉంది. వాళ్లతో పాటు మూవీలో బడ్డీది ఒక ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్. ఇలాంటి కొత్త తరహా సినిమాను నిర్మించిన ప్రొడ్యూసర్ జ్ఞానవేల్‌కి అభినందనలు. రైటర్ సాయి హేమంత్ మాట్లాడుతూ, నేను చిన్నప్పుడు యముడు, నా పేరు శివ సినిమాల్లో కేఈ జ్ఞానవేల్ రాజా ప్రొడ్లీ ప్రెజెంట్స్ అని చూసేవాడిని. ఇదేదో కొత్తగా ఉందని అనిపించేది. ఆయన తెలుగులో ప్రొడ్యూస్ చేసిన సినిమాకు నేను రైటర్‌ను కావడం గర్వంగాఉంది. ఈ సినిమాలో గుర్తుండే డైలాగ్స్ చాలాఉన్నాయి. బడ్డీ చెప్పే ప్రతి డైలాగ్ పంచ్‌లా పేలుతుంది. డైరెక్టర్ శామ్ మరిన్ని తెలుగు సినిమాలు చేయాలని నేను వర్క్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని మీడియా మిత్రులను, తెలుగు ఆడియెన్స్‌ను, ఇక్కడి మంచి ఫుడ్‌ను మిస్ అవుతుంటాను. మీరంతా ఎన్నో యేళ్లుగా మా స్టూడియో గ్రీన్ సంస్థను ఆదరిస్తున్నారు. ఇప్పుడు బడ్డీ మూవీ చేస్తున్నామన్నారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, నా ఫ్రెండ్ జ్ఞానవేల్ రాజా తమిళ చిత్రాలను తెలుగులోకి తీసుకొచ్చి సక్సెస్ అందుకున్నారు. బడ్డీతో ఆయన స్ట్రైట్ తెలుగు సినిమా చేయడం సంతోషంగా ఉంది. అల్లు శిరీష్ కొత్త తరహా కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ఎప్పుడూ ప్రయత్నిస్తుంటారు. బడ్డీ సినిమాకు ఆ సపోర్ట్ దక్కుతుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ కృష్ణన్ వసంత్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా ట్రైలర్‌ను మీ అందరి ముందు రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ చిత్రానికి వర్క్ చేయడం మా అందరికీ కొత్త ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. బడ్డీ సినిమా యాక్షన్ అడ్వెంచర్‌గా ఉంటుంది. బడ్డీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది అనేది ఊహించుకుంటూ విజువల్స్‌క్యాప్చర్ చేశారు. విజువల్ ఎఫెక్టుల ప్రాధాన్యత ఉండే చిత్రమిది. ప్రేక్షకులకు బడ్డీ సినిమా న్యూఫీల్ కలిగిస్తుంది అన్నారు. హీరోయిన్ గాయిత్రి భరద్వాజ్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా కథను దర్శకుడు శామ్ చెప్పినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అవుతుందని నమ్మాను. ఈ కథ వైడ్ రేంజ్ ఆఫ్ ఆడియెన్స్ రీచ్ అయ్యేలా ఉంటుంది. డైరెక్టర్ శామ్, రైటర్ హేమంత్ కలిసి మరింత ఇంట్రెస్టింగ్‌గా స్క్రిప్ట్ చేశారు. పిల్లలు, పెద్దలు, యూత్ ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది. బడ్డీని థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.హీరోయిన్ గాయిత్రి భరద్వాజ్ మాట్లాడుతూ, బడ్డీ సినిమా కథను దర్శకుడు శామ్ చెప్పినప్పుడే ఇదొక స్పెషల్ ఫిల్మ్ అవుతుందని నమ్మా ను. పిల్లలు యూత్ ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది. బడ్డీని థియేటర్‌లో చూసిఎంజాయ్ చేయండి అన్నారు. యాక్టర్ అజ్మల్ మాట్లాడుతూ, స్టూడియో గ్రీన్ సంస్థలో ఇప్పటికే నేను ఒక సినిమా చేయాల్సిఉంది. అనివార్య కారణాలతో చేయలేకపోయాను. ఈ మూవీకీ జ్ఞానవేల్ ఫోన్ చేసి పిలిచినప్పుడు హ్యాపీగా అనిపించింది. థియేటర్‌లో మీరంతా లవ్ చేస్తారని అన్నారు. దర్శకుడు అలీ మాట్లాడుతూ, దర్శకుడు శామ్ నాకు ఈ సినిమా గురించి ఫోన్ చేసినప్పుడు తమిళ్ మూవీ అనుకున్నా. ఈ సినిమాలో బడ్డీ స్పెషల్‌గా ఉంటుంది.



# ‘మట్కా’ మూడో షెడ్యూల్

వరుణ్‌తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ ‘మట్కా’ ప్రస్తుతం మూడో షెడ్యూల్ జరుపుకుంటోంది. ఇది 35 రోజుల లాంగ్ షూటింగ్ షెడ్యూల్, ఈ ఒక్క ఫేజ్‌కే 15 కోట్ల మ్యాసీవ్ బడ్జెట్‌ను కేటాయించారు. ప్రొడక్షన్ టీం వింటెజ్ వైజాగ్ లొకేషన్స్ రామోజీ ఫిల్మ్ సిటీ (ఆర్ఎఫ్‌సి)లో మ్యాసీవ్ సెట్‌లలో రిక్రియేట్ చేస్తోంది. ప్రేక్షకులకు అథెంటిసిటీ, గ్రాండియర్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే లక్ష్యంతో టీం వర్క్ చేస్తోంది. ‘మట్కా’ హై బడ్జెట్ పాన్ – ఇండియా చిత్రంగా రూపొందుతోంది. వింటేజ్ సెట్లలో ఇన్వెస్ట్‌మెంట్ విజువల్ వండర్‌ని అందిస్తోంది. వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్‌లు సినిమా హైలైట్‌లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియా ఇంటెన్సీ వీ ప్రీ -ప్రొడక్షన్, గ్రాండ్ - స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వైజాగ్‌లోని ఎసెన్స్‌ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ సెట్‌లు సినిమా హైలైట్‌లలో ఒకటిగా నిలుస్తాయి. మేకింగ్ వీడియో ఇంటెన్సీ ప్రీ- ప్రొడక్షన్, గ్రాండ్- స్కేల్ మేకింగ్‌ను ప్రజెంట్ చేసింది. ఇందులో వరుణ్ తేజ్ గ్లింప్స్ కూడా చూపించారు. వెర్సటైల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకునే వరుణ్‌తేజ్ ‘మట్కా’లో మరో మరుపురాని పాత్రకు జీవం పోయనున్నారు. ఈ చిత్రంలో అతని పాత్ర దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించబోతుంది. దేశాన్ని కదిలించిన యధార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణకుమార్ మ్యాసీవ్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరాఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది. హ్యూజ్ బడ్జెట్‌తో నిర్మించిన సెట్స్‌తో పాటు యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతంగా అలరిస్తుందని ‘మట్కా’ మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. వారి లక్ష్యం కేవలం ఎంటర్‌టైన్మెంట్ మాత్రమే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలో నిలిచిపోయే సినిమాటిక్ అనుభూతిని క్రియేట్ చేయడం, టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, వింటేజ్ వైజాగ్ రిక్రియేషన్ హైలైట్‌గా ఉంటూ వరుణ్ తేజ్ కెరీర్‌లో ‘మట్కా’ ఒకమైల్ స్టోన్ మూవీ కాబోతోంది.

నటీనటులు : వరుణ్ తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, అజయ్ ఘోష్, కన్నడకిషోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్.



# పెట్టుబడి పాఠాలు చెబుతున్నారు!



నా దగ్గర తగినంత డబ్బు ఉంటేనా.. ఏదైనా చేయలేకపోయినప్పుడు ఈ మాట అనుకోవడం సహజమే కదా!కొన్నేళ్ల క్రితం సిమ్రన్ కూడా అలానే అనుకునేదట. కానీ ఆ ఆలోచన తప్పని కొద్దిరోజుల్లోనే అర్థమైంది తనకు. దాంతోపాటే ఆర్థిక విషయాల్లో అమ్మాయిలు ఎంత వెనకబడి ఉన్నారో కూడా తెలిసొచ్చింది. స్నేహితురాలితో కలిసి ఆమె చేసిన ప్రయత్నం పేరు ప్రఖాతులే కాదు.. ఎంతమందిని ఆర్థికబాటలో నడిపిస్తోంది.

అమ్మాయిలు డబ్బు విషయాలు మీకెందుకు? పెట్టుబడి గురించి మీకేం తెలుస్తుంది? ఎంతో మంది అమ్మాయిలకు ఈ ప్రశ్నలు ఎదురవ్వడం సిమ్రన్ కౌర్ గమనించింది. తను సొంతంగా ఏదైనా చేయాలన్నా నీకెందుకమ్మా నేనున్నాగా అనే నాన్న సమాధానం కూడా తనకు నచ్చేది కాదు. నా కాళ్ల మీద నేను నిలబడ బాగా సంపాదించనీ..అప్పుడు నీకే అడ్డూ ఉండదు. అనుకునేదట. న్యూజీలాండ్‌లో స్థిరపడిన భారతీయ కుటుంబం వీళ్లది. యూనిర్సిటీ ఆఫ్ ఆక్లాండ్ నుంచి ఆప్టోమెట్రీలో బ్యాచిలర్స్, యేల్ యూనివర్సిటీ నుంచి ఫైనాన్షియల్ మార్కెట్స్‌లో కోర్సు పూర్తిచేసింది. మిలియన్ డాలర్లు సంపాదించాలి అని లక్ష్యం పెట్టుకుంది. ఉద్యోగం, స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో త్వరలోనే సంపాదించేసింది.

అప్పుడే నా ఆలోచనకు నేనే సిగ్గుపడ్డా. డబ్బుతో విమానాల్లో బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించొచ్చు. ఖరీదైన ఆహారం, అయిన వాళ్లందరికీ మంచి బహుమతులు,మెచ్చిన గ్యాడ్జెట్లు అన్నీ వచ్చేసాయనుకున్నా. అవసరాలు తీరాయి కానీ. ఏదో వెలితి గమనించా. బాగా ఆలోచిస్తే ఆనందం లేదని అర్థమైంది. అప్పుడే డబ్బొక మాధ్యమం మాత్రమే అని తెలిసొచ్చింది. ఏం చేయాలి అనుకుంటున్నప్పుడు..ఎంతోమంది అమ్మాయిలు డబ్బు నిర్వహణలో వెనకబడటం గమనించా. నా స్నేహితురాలు సోనియాతో కలిసి 2020లో 'గర్ల్ దట్ ఇన్వెస్ట్' ప్రారంభించానని గుర్తుచేసుకుంటుంది 25 ఏళ్ల సిమ్రన్.

**పుస్తకం..పాడ్‌కాస్ట్..** సోనియా భారతీయ అమ్మాయే. ఇద్దరూ చిన్నప్పట్నుంచీ ప్రాణ స్నేహితులు. సిమ్రన్ తన ఆలోచన పంచుకున్నాక ఇద్దరూ కలిసి ఆర్థిక అంశాలపై పరిశోధన చేశారు. మొదట టిక్‌టాక్, తర్వాత ఒక పాడ్‌కాస్ట్‌నీ ప్రారంభించారు. సిమ్రాన్ 'గర్ల్స్ దట్ ఇన్వెస్ట్' పేరుతో పుస్తకాన్నీ రచించింది. ఇది అమెజాన్‌లో బెస్ట్ సెల్లర్‌గా నిలవడమే కాదు. ప్రపంచవ్యాప్తంగా లక్షల కాపీలు అమ్ముడయ్యాయి. ప్రాణ స్నేహితుల మధ్య చర్చ. చిన్నచిన్న అంశాలను అర్థమయ్యేలా చెప్పే తీరే ఎంతోమందిని ఆకర్షించాయంటారీ ద్వయం. పెట్టుబడి విషయంలో చేసిన పొరపాట్లు వంటివీ చెబుతారట. 40 లక్షల పాడ్‌కాస్ట్ డౌన్‌లోడ్స్ 3 లక్షలకుపైగా సోషల్‌మీడియా ఫాలోయర్లున్నారు. మీ ఆర్థిక విషయాలను మీరే నిర్వహించుకోండి. అన్న నినాదంతో సాగుతున్నాం. సరదా సంభాషణలతో సాగుతుండటంతోనే ఆదరణ. అందుకే కొంత మొత్తం తీసుకొని చిన్న చిన్న కోర్సులనూ అందిస్తున్నాం. సంపాదించుకుంటూనే ఎందరో ఆడవాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం చాలా సంతృప్తినిస్తోందనే సిమ్రన్ ఫోర్బ్స్ 30 అండ్ 30, విమెన్ లీడర్‌షిప్‌తోపాటు సోనియాతో కలిసి ఆసియా 30 అండర్ 30 జాబితాల్లోనూ నిలిచింది. దక్షిణాసియా మహిళల కోసం ఇండియన్ ఫెమినిస్ట్ ప్రారంభించింది. తమ గళాన్ని, సంస్కృతిని చాటిచెప్పే అవకాశమిచ్చే ఈ నెట్‌వర్క్‌లో ప్రియాంక చోప్రా, మోడల్ పద్మా లక్ష్మి వంటివారూ సభ్యులే. ఎన్నో అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న సిమ్రన్, సోనియా టెడెక్స్ స్పీకర్లు కూడా.

# మహిళలను సాధికారత దిశగా..



**పిల్లలకు అమ్మానాన్నలే ధైర్యం ! ఏ ఆపద ఎదురైనా వాళ్లు తోడుంటారని నమ్మకం ఉంటుంది. కానీ వందనా సక్సేనా పరిస్థితి అది కాదు. చిన్న తప్పుకి శిక్ష తప్పదు. పెళ్లయ్యాకేమో ఆంక్షలు. అలాంటి జీవితం ఎంత నరకంగా తోస్తుంది.**

కానీ ఆమె వాటిని తట్టుకుని నిలవడమే కాదు..ఎంతోమంది ఆడవాళ్లను సాధికారత దిశగా నడిపిస్తున్నారు.

స్నేహితురాలు బలవంతపెడితే ఇంటికి దగ్గర్లో ఉన్న మార్కెట్‌కి వెళ్లా. అలా ఇంట్లో అడుగు పెట్టానో లేదో.. చెంప మీద దెబ్బపడింది. చెప్పేది కూడా వినలేదు. పోనీ చిన్నపిల్లనా అంటే అప్పటికే టీనేజర్‌ని. ఇంకోసారి స్కూలు నుంచి వస్తోంటే ఎవరో ఏడిపించారు. ఏడుస్తూ వచ్చి ఇలా జరిగిందని చెప్పానంతే! వాళ్లని ఏమీ అనలేదు. నువ్వేమీ అనకపోతే ఎందుకు ఏడిపిస్తా'రంటూ నన్నే తప్పుపట్టారు. ఇల్లంటే ఎవరికైనా భద్రతాభావం కలుగుతుంది. నాకు మాత్రం నరకంలా తోచేది. అప్పుడు నేను పెట్టుకున్న లక్ష్యం ఒకటే. బాగా చదివి, ఉద్యోగం సాధించాలి. ఈ అంక్షల నుంచి బయటపడాలనే అంటారు వందన. ఈమెది దిల్లీ. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ, బిజినెస్ కమ్యూనికేషన్, డిజిటల్ మార్కెటింగ్ అండ్ కంటెంట్ రైటింగ్‌ల్లో డిప్లొమా చేశారు. ఉద్యోగం చేయాలని ఆమె..పెళ్లి చేయాలని ఇంట్లోవాళ్లు. ఈ క్రమంలో తోటివిద్యార్థిని ఇంట్లోవాళ్ల ఇష్టానికి వ్యతిరేకంగా పెళ్లిచేసుకున్నారు. 'సమస్య ఏదైనా ఆయన నాకు తోడుగా ఉండేవారు.కానీ అత్తమామలకే నేనే నచ్చలేదు. ఉద్యోగం చేస్తున్నా, ఇంట్లో పనులన్నీ నావే. కనీసం కొట్టడం, తిట్టడాల్లేవని సంతోషించాననే వందన హెచ్‌ఆర్ విభాగంలో అంచెలంచెలుగా ఎదిగారు. అయితే అమ్మయ్యాక మాత్రం పాప కోసం విరామం తీసుకున్నారు. తనకు దక్కని ప్రేమ, స్వేచ్ఛ, ప్రోత్సాహం తన పాపకు అందించాలనుకున్నారామె. పాపని చూసుకుంటూనే కొన్ని కోర్సులు చేశారు. పుస్తకాలూ రాశారు. ఆన్‌లైన్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్, కంటెంట్ రైటింగ్‌లపైక్లాసులు నిర్వహించేవారు. ఆమె ప్రతిభ చూసిన ఓ సంస్థ అవకాశమిచ్చింది. బ్లాగింత్‌తోపాటు సంస్థల తరపున శిక్షణ తరగతులు నిర్వహించేవారు. సొంతంగా చేయగలనని నమ్మకం వచ్చాక గత ఏడాది వోయేజ్ ఎహెడ్ సొల్యూషన్స్ ఎల్‌ఎల్‌పినీ ప్రారంభించారు. ఇప్పటివరకూ 2 వేలకు పైగా వర్క్‌షాప్‌లు నిర్వహించా. కార్పొరేట్ ట్రైనర్‌గా స్కిల్ డెవలప్‌మెంట్, బిజినెస్ రైటింగ్, టీమ్ బిల్డింగ్, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలైన అంశాల్లో విద్యార్థులు, ఉద్యోగులకు శిక్షణనిస్తూంటా. ఎల్‌జీ, హామిల్టన్,సుజుకీ, ఏరియల్,కోల్గేట్ వంటి సంస్థలు.. ఎస్‌ఆర్‌ఎం, గల్గోతియా వంటి విశ్వవిద్యాలయాలు మాకు వినియోగదారులే. నీకోసం నువ్వే కష్టపడాలి. సమస్యలకు వెనకడుగు వేయొద్దు అని సలహానిస్తాననే వందన ప్రయాణం. స్ఫూర్తిదాయకమే కదూ.







# జుట్టు లేకపోయినా ముడి



జుట్టున్నమ్మ ఏ కొప్పైనా పెడుతుందన్న సామెత! కానీ, ఇప్పుడు కురులున్నా లేకున్నా.. కూడా ఈ స్క్రంచీ బన్స్‌తో ముడి పెట్టేయొచ్చు. అలాగని ఇవి అమ్మమ్మలు పెట్టుకునే వేలు ముడి ఏమో అని తీసిపారేయకండి. ఈ స్క్రంచీ బన్.. పెట్టుకున్నవారికి స్టైలిష్ లుక్‌ని తెచ్చిపెడుతుంది. స్క్రంచీ అనేది జుట్టుని ముడివేసే క్లాత్ రబ్బర్ బ్యాండ్. ఇది పోనీటైల్ చుట్టూ రఫుల్ డిజైన్‌లా కనిపిస్తుంది. ఆ డిజైన్ ఆధారంగానే అచ్చంగా జుట్టుతోనే రకరకాల డిజైన్లలో బన్‌లను తయారు చేస్తున్నారు. వీటిని పోనీటెయిల్, జడ, ముడి.. దేనిమీదకైనా ఎంచుకోవచ్చు. ఎలాస్టిక్ బ్యాండ్ సాయంతో తయారైన ఈ బన్‌లను సులువుగా జడకి లేదా కొప్పుకి చుట్టేసుకోవచ్చు. కొన్ని క్లచ్, క్లిప్‌ల సాయంతోనూ తయారువుతున్నాయి. కాబట్టి మన సౌకర్యానికి తగ్గట్లు ఎంచుకోవచ్చు. తారలు వేసుకునే హాఫ్ బన్ హెయిర్ స్టైల్, లేదా సౌకర్యంగా ఉండే సింపుల్ నాట్,అదీ కాదంటే వెడ్డింగ్ లుక్.. ఇలా సందర్భానికి తగ్గట్లు మనకు నచ్చిన బన్‌ని ప్రయత్నించొచ్చు. ఫ్యాషన్‌కోసం పూర్తి భిన్నమైనవీ ఎంపిక చేసుకోవచ్చు. ఇంకాస్త ఆధునికతను కోరుకునేవారికోసం కలర్ స్ట్రీకింగ్ చేసినవీ, రకరకాల ఛాయల్లో డై చేసినవీ దొరుకుతున్నాయి. ఉంగరాల జుట్టు, సాఫ్ట్ హెయిర్.. నప్పుతుందో లేదో అన్న బెంగా అక్కర్లేదు. మీ శిరోజాల తత్వానికి దగ్గరగా ఉండే రకాల్నీ ఎంచుకోవచ్చు. పార్టీ అయినా, ఫంక్షన్ అయినా.. నచ్చిన కొప్పు పెట్టుకుని మెప్పించడమే తరవాయి. మరి వీటినోసారి చూసేయండిక!













# పాలు తాగుతుంటే తేన్పులా..



పిల్లలు మొదటి ఆరు నెలలు తల్లి పాల మీదే ఆధారపడతారు. కొన్ని సందర్భాల్లో తల్లికి పాలు ఎక్కువగా ఉత్పత్త వుతాయి. ఇలాంటప్పుడు పిల్లలు కూడా గబాగాబా పాలు తాగుతుంటారు. కొన్ని సందర్భాల్లో తల్లి ఆహారంలో లోపం ఉన్నట్లయితే పాలు తక్కువగా వస్తుంటాయి. ఇలాంటప్పుడు పాలు సరిపోకనఖాళీ రొమ్మునే సక్ చేస్తుంటారు. ఈ క్రమంలో ఎక్కువ గాలి పొట్టలోకి చేరుతుంది. మరికొన్ని సందర్భాల్లో పాపాయిని బుజ్జగించ డానికి తేనె పీకను ఉపయోగిస్తుంటారు. ఈ పీక పెట్టినప్పుడు కూడా గాలిని మింగుతుంటాపా పాపల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయోమే పరిశీలించుకోవాలి. ఇలా పొట్టలో గ్యాస్ ఎక్కువైనప్పుడు తేన్పుల ద్వారా గాలి బయటకు వెళుతుంది. దీనివల్ల బేబీకి కాస్త ఉపశమనం కలుగుతుంది. అయితే ఇలాంటి సమస్య ఉన్నప్పుడు పాపలను ఒక పక్కకు తిప్పి పడుకోబెట్టడం లేదా భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయడం.. వంటి పద్ధతులు పాటించాలి. ఫలితంగా గాలి బయటికి వెళ్లిపోతుంది. అప్పటి సమస్య తగ్గుముఖం పట్టకపోతే తల్లి తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా స్పైసీ ఫుడ్‌కి దూరంగా ఉండడం. బాగా ఉడికించిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వంటివి చేయాలి.

## చెలి చిట్కా

పుదీనా ఆకులను మెత్తగానూరి ప్రతిరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుట గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధముగా చేయడం వలన మొటిమలు మచ్చలు పోతాయి.

# వ్యక్తిత్వ లోపం యువతకు శాపం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: ఇటీవల చెన్నైలో ఒక యువకుడు తన తల్లి తమ్ముడిని హత్య చేశాడు. డిగ్రీ ఫెయిలయిన అతన్ని తల్లి మందలించడంతో కోపం పెంచుకున్నాడు. తీవ్రమైన ఉద్వేగానికిలోనై కన్నతల్లిని, రక్తం పంచుకుని పుట్టిన తమ్ముని అతి కిరాతకంగా హత్య చేశాడు. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. పత్రికల్లో ఈ తరహా వార్తలు చూసినపుడు మా అబ్బాయి ప్రవర్తన గుర్తుకు వచ్చి భయమేస్తున్నది. మా వాడు బి,టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. చదువులో బాగా వెనకపడుతున్నాడు. గత కొంత కాలంగా అయిన దానికి కానిదానికి కోపం ప్రదర్శిస్తున్నాడు. ఒక్కోసారి తీవ్రమైన ఆవేశానికి లోనై చేతిలో ఉన్న వస్తువులను ఇతరుల మీదికి విసరడం, నేలకేసి కొట్టడం చేస్తున్నాడు. ఇప్పటికే రెండు సెల్ ఫోన్లు పగులకొట్టాడు. పట్టుబట్టి బుల్లెట్ మోటార్ సైకిల్ కొన్నాడు. అతి వేగంగా వెళుతుంటాడు. ఒకటి రెండు సార్లు కిందపడి దెబ్బలు తగిలించుకున్నాడు. అయినా అతనిలో మార్పు రాలేదు. మేము ఏది చెప్పినా వినడం లేదు. అసలు కొందరు యువకులు ఎందుకు ఇలా తయారు అవుతున్నారు. మా అబ్బాయిని మార్చడం ఎలా అన్న దానిపై అవగాహన కలిగించగలరు. **- ఒక సోదరి, చిత్తూరు.**



జవాబు: అమ్మా, మీ ఆవేదన అర్థం అయ్యింది. కొందరు యువతలో ప్రవర్తన, ఉద్వేగలోపాలు తలెత్తుతుంటాయి. ఇందుకు ప్రధాన కారణం హార్మోన్లలోపం. అలాగే పెంపక లోపం, పరిసరాల ప్రభావం, మానసిక రుగ్మతలు కారణం కావచ్చు. చెన్నైలో తల్లిని, తమ్ముడిని చంపిన యువకునిలో యాంటీ సోషియల్ పర్సనాలిటీ డిజార్డర్ ఉండవచ్చు. అలాగే కుటుంబ వాతావరణం, చెడు స్నేహాలు కారణంగా చెప్పవచ్చు. అతన్ని ముందుగానే గుర్తించి చికిత్స చేయించి ఉండే బాగుండేది. ఇక మీ అబ్బాయి కూడ ప్రవర్తనా లోపంతో సతమతం అవుతున్నాడు. అతనిలో సైకోసిస్ లక్షణాలు కూడ ఉన్నాయి. తక్షణం సైకియాట్రిస్టును సంప్రదించి చికిత్స చేయించండి. ఇలాంటివారు ఉత్తుత్తి సలహాలతో మారరు. అతను కాదన్నా బలవంతంగా అయినా చికిత్స చేయించడం మంచిది. అలాగే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించండి. వ్యక్తిత్వ లోపాలను సరిదిద్దండి.

వ్యథ

# గులాబ్ ఫిర్నీ



**కావలసినవి :** పాలు: లీటరు, యాలకుపొడి : అరటీస్పూను, బాస్మతి బియనయం: పావు కప్పు, పంచదార: కప్పు, రోజ్ సిరప్:2 టేబుల్‌స్పూన్లు, బాదం : టేబుల్‌స్పూన్లు, ఎండిన గులాబీ రేకులు : కొద్దిగా .

**తయారుచేసే విధానం :** బియ్యం కడిగి అరగంటసేపు నాననివ్వాలి. తరవాత మెత్తగా రుబ్బాలి. మధ్యలో నాలుగైదు టేబుల్‌స్పూన్ల పాలు కూడా పోయాలి. మందపాటి బాణలిలో పాలు పోసి కాగనివ్వాలి.అవి మరిగిన తరవాత రుబ్బిన బియ్యం ముద్ద వేసి సిమ్‌లో ఉడికించాలి. ఉండలు కట్టకుండా మధ్యమధ్యలో తిప్పుతూ మిశ్రమం చికనకబడేవరకూ సుమారు అరగంటసేపు ఉడికించాలి. తరవాత పంచదార, రోజ్‌సిరప్ వేసి కలపాలి. ఇష్టానినబట్టి పంచదార, రోజ్‌సిరప్ మరికాస్త వేసుకోవచ్చు. తరవాత స్టవ్ ఆఫ్ చేసి కాసేపు అలాగే ఉంచి చిన్న చిన్న బౌల్స్‌లో చల్లారాక ఫ్రిజ్‌లో పెట్టి తీయాలి. ఇప్పుడు ఒక్కోదాంట్లో సన్నగా తరిగిన డ్రైనట్స్ గులాబీ రేకులు చల్లి అందించాలి.

# అమ్మ ఎవ్వరికైనా అమ్మ



సాయి అపార కరుణకు నోచుకున్న కుటుంబాలలో ఒకటి సాయి సచ్చరిత్ర రచయిత హేమాడ్‌పంత్ కుటుంబం ఒకటి. హేమాడ్‌పంత్ కుమార్తె కృష్ణాబాయి. ఆమెకు 1861లో రాజారాం వాలవాలకర్‌తో వివాహమైంది. కాన్పు కష్టమవుతుందని హేమాడ్‌పంత్ భయపడ్డాడు. అట్లానే జరిగింది. సాయి ఉండగ దైన్యమేల? సాయి ఆయనకు ధైర్యానిచ్చారు. బిడ్డ జన్మించాడు. పాలు త్రాగడు. పసిబిడ్డను తెచ్చి సాయి చరణాల వద్ద ఉంచాడు హేమాడ్‌పత్. అంతవరకు పాలు తాగని ఆ పసిబిడ్డ నోటిలో తన అంగుష్టాన్నుంచాడు సాయి. ఆ పసికందు అంగుష్టానుంచి వచ్చిన పాలను త్రాగాడు! అది సాయి అమృత హస్తం. ఆ చిన్నవాడు సాయి భక్తుడైనాడు. అనంతీ ప్రభు వాలవాలకర్ అతని నామం, సాయి అతనికి సిద్ధులను కూడా ప్రసాదించారు. ఆయన షిరిడీని దర్శించే వాడు. ఒకసారి ఆయన తల్లికి జబ్బు చేసింది. ఇక ఆమె కాలం సమీపించిందని అనంత గ్రహించాడు. ఆమెకు ఒక మంత్రాన్ని ఉపదేశించి షిరిడికి బయలుదేరాడు. ఆమె ఆ మంత్రాన్ని జపించ సాగింది. అనంత షిరిడి చేరి సాయి సమాధి మందిరంలో శ్రీ సాయి సచ్చరిత్ర (తన తాత వ్రాసినదే) పారాయణ చేయసాగాడు. పారాయణ కొనసాగుతోంది. ఒక రోజు పారాయణ చేస్తుండగా తన తల్లి ఆరోగ్యం చరమ స్థాయికి చేరుకున్నదని తంతి వచ్చింది. మాతృదేవో భవ అని కదా సూక్తి. సర్వసంగపరిత్యాగి అయిన అది శంకరులకు ఇటువంటి పరిస్థితే కలిగింది. తల్లి అవసాన కాలమున నీ వద్దకు వత్తునని శంకరులు తల్లికి మాట ఇచ్చారు. తన యోగ మహిమచే సూక్ష్మ శరీరంతో తన తల్లి వద్దకు చేరాడు అది శంకరుడు. కానీ, అనంతకు అట్టి శక్తులు లేవు. దూరం ఎంతో ఉన్నది. సమయం తక్కువ. పరబ్రహ్మ స్వరూపి సాయికి తల్లిదండ్రులున్నా లేకున్నా మాతృ దేవికి పెద్ద పీట వేయిస్తాడు భక్తులతో. వెంటనే సాయి ఒక గుర్రాన్ని తెచ్చాడు. దానిపై సాయి, అనంతలు వాయువేగ మనోవేగాలతో దాదర్‌లో ఉన్న తల్లి వద్దకు చేరి తల్లిని సంతోషపరచాడు. ఆమె సాయిలో లీనమైంది. అనంత ఆ తర్వాత కాలంలో దేవ్‌బాబా అయ్యాడు. దేవ్‌బాబా 25 మే, 1894లో సాయిలో ఐక్యం అయ్యాడు. మనం మనకి జన్మ నొసంగిన మాతృమూర్తికి సపర్యలు చేసి కొంతైనా ఆమె రుణం తీర్చుకుంటే సాయి మనకు ఆశీర్వదిస్తాడు.

**- యం.పి.సాయినాథ్**



ఆధ్యాత్మికం

# పాక్‌తో భారత్ ఢీ



## జులై 19న రెంటి మధ్య తొలి పోరు
## 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్
### మహిళల టి 20 ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ మహిళా జట్టు తొలిసారి తలపడనుంది. మహిళల టీ 20 ఆసియా కప్ టోర్నీ టైటిల్ మ్యాచ్‌ల్లో భాగంగా పాక్, భారతన మధ్య పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌తో డిఫెండింగ్ ఛాంపియన్ భారత మహిళల జట్టు ఆసియా కప్ టీ 20 టైటిల్ వేటను ఆరంభించనుంది. దీనికి సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. జూలై 19వ తేదీ నుండి 28వ తేదీ వరకూ శ్రీలంకలోని దంబుల్లా నగరంలో ఈ టోర్నీ జగరనుంది. ఈ టోర్నీలో మొత్తం 8 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేషియా జట్లు ఉన్నాయి. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం భారత్ జట్టు 21వ తేదీన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో, 23వ తేదీన నేపాల్‌తో ఆడతాయి. రెండు గ్రూప్‌ల్లో తొలి రెండు స్తానాల్లో నిలిచిన జట్టు సెమీ ఫైనల్‌కు చేరతాయి. ఈ టోర్నీలో భాగంగా జూలై 19వ తేదీన ఇండియా-పాకిస్థాన్ మధ్య రాత్రి 7 గంటలకు తొలిపోరు ప్రారంభం కానుండగా, 20వ తేదీన మలేషియా-థాయల్‌లాండ్ మధ్య రెండో మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు, 20వ తేదీన శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య రాత్రి 7 గంటలకు, 21న ఇండియా-యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్ తో మధ్యాహ్నం 2 గంటలకు, అదే రోజు రాత్రి 7 గంటలకు పాకిస్థాన్-నేపాల్ మధ్య, 22వ తేదీన శ్రీలంక-మలేషియా మధ్య మధ్యాహ్నం 2 గంటలకు, రాత్రి 7 గంటలకు బంగ్లాదేవ్-థాయ్‌లాండ్ మధ్య, 23వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాకిస్థాన్-యునెటైడ్ ఆరబిక్ ఎమిరేట్స్ మధ్య, రాత్రి 7 గంటలకు ఇండియా-నేపాల్ మధ్య, 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బంగ్లాదేశ్-మలేషియా మధ్య, రాత్రి 7 గంటలకు శ్రీలంక-థాయ్‌లాండ్ మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సెమీఫైనల్-1, రాత్రి 7 గంటలకు సెమీ ఫైనల్-2 జరుగనుండగా, 28వ తేదీ రాత్రి 7 గంటలకు ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.



## వన్డే బ్యాటింగ్స్‌లో టాప్ 10లో మంధాన, హర్మన్ ప్రీత్

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే బ్యాటింగ్ రాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ స్టార్ స్మృతి మంధాన, హర్మన్ ప్రీత్ కౌర్ టాప్-10లో ఉన్నారు. గత వారం మూడో స్థానంలో ఉన్న స్మృతి ఒక స్థానం పడిపోయి నాలుగో ర్యాంక్‌లో నిలువగా, హర్మన్ ప్రీత్ రెండు స్థానాలు ఎగబాకి తొమ్మిదో ర్యాంక్‌కు చేరుకుంది. కాగా అగ్రస్థానంలో ఇంగ్లండ్‌కు చెందిన నటాలీ స్కివర్ బ్రంట్ 772 రేటింగ్‌లో కొనసాగుతోంది. రెండో స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్ట్ 756 రేటింగ్‌తో, మూడో స్థానంలో శ్రీలంకు చెందిన చమారీ ఆటపట్టు 755 రేటింగ్‌తోను, 738 రేటింగ్‌తో ఇండియ బ్యాటర్ స్మృతి మంధాన నాల్గవ స్థానంలో, 704 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన బెత్ మూనీ 5వ స్థానంలో, 689 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన ఇలేసే ప్రే 6వ స్థానంలో, 683 రేటింగ్‌తో దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్ 7వ స్థానంలో, 663 రేటింగ్‌తో ఆస్ట్రేలియాకు చెందిన అల్సా హెలే 8వ స్థానంలో, 648 రేటింగ్‌తో ఇండియాకు చెందిన హర్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో, 647 రేటింగ్‌తో వెస్టిండీస్‌కు చెందని హెలే మాథ్యూస్ 10 స్థానంలో ఉన్నారు.




## ఆసియా ఛాంపియన్‌కు భారత్ జట్టు ఖరారు

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్-2024 టోర్నీలో ఆడేందుకు భారత్ తన జట్టును ఎంపిక చేసింది. ఈ నెల 28వ తేదీ నుండి ఇండోనేషియా వేదికగా ఈ బ్యాడ్మింటన్ టోర్నీలు జరుగనున్నాయి. దీనికి సంబంధించి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన జట్టును ప్రకటించింది. సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి 18 మందితో కూడిన జట్టును వెల్లడించింది. సీనియర్ షట్లర్ తన్వి శర్మ ఈ జట్టుకు నాయకత్వం వహించనుంది. సింగిల్స్‌లో ప్రణయ్ శెట్టిగార్, అలీషా నాయకర్, ధ్రువ్ నెగి, నవ్య కందేరీలపై అంచనాలు ఉన్నాయి. ఈ టోర్నీలో మిక్స్‌డ్ టీమ్ కేటగిరిలో భారత్ ఆతిథ్య ఇండోనేషియా, వియత్నం, ఫిలిఫ్పీన్స్ జట్లతో కలిసి గ్రూప్-సిలో ఉంది. తొలి మ్యాచ్‌లో వియత్నంతో భారత్ షట్లర్లు తలపడనున్నారు. టీమ్ ఈవెంట్ తర్వాత వ్యక్తిగత ఈవెంట్ ప్రారంభం కానుంది. అసోసియేషన్ ప్రకటించిన జట్లలో గర్ల్స్ సింగిల్స్ టీమ్‌లో తన్వి శర్మ, నవ్య, అలీషా నాయక్, ఆదర్శని శ్రీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్గవ్ రామ్-వెన్నెల, వంశ్ దేవ్-శ్రావణి, బాయ్స్ సింగిల్స్‌లో ప్రణయ్, ధ్రువ్, రౌనక్ చౌహాన్, ప్రణవ్ రామ్, బాయ్స్ డబుల్స్‌లో అర్ష్ మహ్మద్-సంస్కర్ సరస్వత్, భార్గవ్ రామ్-విశ్వ తేజ ఉన్నారు.

## దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు భారత్ రెడీ



**ఢిల్లీ:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో మహిళల వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ మహిళా జట్టు మరో మ్యాచ్ కోసం రెడీ అవుతోంది. అదే జట్టుతో ఏకైక టెస్ట్‌మ్యాచ్‌కోసం సిద్ధమవుతోంది. ఈ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్ భారత్-దక్షిణాఫ్రికా మహిళల మధ్య ఈ నెల 28వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్-దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను వీక్షించేందుకు ఫ్యాన్స్‌కు ఉచితంగా ఎంట్రీ ఇవ్వనుంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మహిళా క్రికెట్ పట్ల ఆదరణ పెంచేందుకు ఈ నిర్ణం తీసుకున్నట్లు తెలిపింది. అదే విధంగా దక్షిణాఫ్రికా-భారత్ మహిళా జట్ల మధ్య మూడు టీ 20ల సిరీస్ కూడా ఇదే వేదికలో జరగనుంది. ఈ సిరీస్ జూలై 1 నుండి ప్రారంభం కానుంది.

# సెంచరీలు లేని టి 20

### ఈ సీజన్‌లో బౌలర్లదే ఆధిపత్యం
### నిస్సాహాయంగా బ్యాటర్లు
### గత వరల్డ్ కప్పుల్లో శతకాలు నమోదు



**ఢిల్లీ:** ఈ ఏడాది ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకూ బ్యాటర్లు ఎవరూ సెంచరీలు చేయలేకపోయారు. ఇంకో మూడు మ్యాచ్‌లతో ప్రపంచ కప్-2024, ఎడిషన్ 9 ముగియనుంది. ఈ నెల 29న బార్బడోస్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌తో విశ్వ విజేత ఎవరో తేలిపోనుంది. సాధారణంగా టీ 20 అనగానే బ్యాటర్ల ఆధిపత్యం కనిపిస్తుంది. కానీ ఈ ఎడిషన్‌లో బ్యాటర్ల ఆధిపత్యం ఎక్కడా కనిపించడం లేదు. కేవలం బౌలర్లదే పై చేయి అయింది. ఇప్పటి వరకూ వరకూ ఒక్క బ్యాటరు కూడా సెంచరీ చేయలేదంటే ఈ వరల్డ్ కప్ టోర్నీలో బ్యాటర్ల నిస్సాహాయత ఏపాటిదో అర్థమవుతోంది. అసలు ఈ ఎడిషనల్‌లో ఎవరైనా ఒక్క సెంచరీ అయినా కొడతారా అనేదానిపై ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో జరిగిన ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో పలువురు బ్యాటర్లు శతకాలు నమోదు చేశారు. 2007లో తొలిసారి జరిగిన టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో 117 పరుగులతో మొదటి సెంచరీని బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్ నమోదు చేశాడు. ఈ టోర్నీ మొత్తంగా 2 మ్యాచ్‌ల్లో 117 పరుగులు చేసి టీ ప్రపంచ కప్‌లో సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా రికార్డుకెక్కాడు. అలాగే 2009లో జరిగిన రెండో ఎడిషన్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా సెంచరీ చేయలేదు. కేవలం 96 పరుగులు చసి అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా శ్రీలంకకు చెందిన దిల్షాన్ ఉన్నాడు. 2010 మూడో ఎడిషనల్‌లో భారత్ ప్లేయర్ సురేశ్ రైనా 101 పరుగులు, శ్రీలంక ఓపెనర్ మహేల జయవర్ధనే 100 పరుగులతో సెంచరీ చేశారు. ఇక 2012 నాల్గవ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బ్రెండన్ మెక్లమ్ 123 పరుగులతో శతకం బాదాడు. 2014 వరల్డ్ కప్‌లో 5వ ఎడిషనల్‌లో ఇంగ్లండ్ ఓపెనర్ అలెక్స్ హెల్స్ 116 పరుగులు, పాకిస్థాన్ ప్లేయర్ షాజాద్ అహ్మద్ 111 పరుగులతో సెంచరీ చేశారు. 2016, 6వ ఎడిషన్‌లో బంగ్లాదేవ్‌కు చెందిన లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్ 103 పరుగులు, వెస్టిండీస్ ఓపెనర్ క్రిస్ గేల్ 100 పరుగులు బాదారు. 2021లో జరిగిన 7వ ఎడిషన్ వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ కెప్టెన్, వికెట్ కీపర్ జోస్ బట్లర్ 101 పరుగులు చేసి సెంచరీ కొట్టాడు. ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2022, ఎడిషన్ 8లో న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిఫ్స్ 104 పరుగులు చేసి సెంచరీ బాదాడు. అయితే ఈ 9వ ఎడిషన్‌లో ఇప్పటి వరకూ ఏ బ్యాటర్ కూడా సెంచరీ చేయ లేదు. ఇంకా ఈ ఎడిషన్‌లో మిగిలి ఉన్న 3 మ్యాచ్‌ల్లో అయినా ఒక్కరైనా సెంచరీ చేస్తారేమో వేచి చూడాల్సిందే.

# టోల్ వసూళ్లపై గడ్కరీ కీలక వ్యాఖ్యలు..




**న్యూఢిల్లీ, జూన్ 26:** టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ, ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు. 'మీరు మంచి సేవలు అందించ లేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొ ద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించారు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్ల పై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయ కులుగా మేం ప్రజల ఆగ్రహా నికి గురికావాల్సి వస్తుంది అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆల స్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచిం చారు. శాటిలైట్ ఆధా రిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవ త్సరంలోనే ప్రారంభించ నున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటు లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అను మతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉం టుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సి న అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకు రానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి 10 వేల కోట్ల రూపాయలు అదనపు ఆదాయం

## డిఇఇ డెవలప్‌మెంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జూన్ 26:** డిఇఇ డెవలప్ మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ ఐపిఒ మార్కెట్లో బుధవారం ఎంట్రీ ఇచ్చింది. ఎన్ఎస్ఇలో 67శాతం ప్రీమియం ధర రూ.339 వద్ద అడుగుపెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును రూ.203కి విక్రయించిన విషయం విదితమే. దీంతో ఐపిఒ దర ఖాస్తులో షేర్లను పొందిన వ్యక్తులు బుధవారం లిస్టింగ్‌తో భారీ లాభాలను అందుకున్నారు. ఇదే క్రమంలో డిఇఇ డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ షేర్లు బిఎస్ఇలో ఒక్కోటి 60.10 శాతం ప్రీమియం రేటు రూ.325 వద్ద జాబితా చేయబడ్డాయి. అద్భుతమైన లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో కంపెనీ షేర్లు మరో 7శాతానికిపైగా పెరిగి రూ.365.70కి చేరుకున్నాయి. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం జూన్ 19న ప్రారంభమై జూన్ 21న ముగిసింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా 418.01 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి 1988లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా పైపింగ్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశంలో 7 తయారీ యూనిట్లున్నాయి. డిఇఇ




డెవలప్‌మెంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ మొత్తం 103.03 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 23.66 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో 149.38 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 206.54రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 73 షేర్లుగా నిర్ణయించింది.

## బిలియనీర్లపై 'సంపద పన్ను'?

**న్యూఢిల్లీ, జూన్ 26:** దేశంలో అత్యంత ధనవంతులపై 'సంపద పన్ను'విధించాలంటే మనం అయితే ఒకే అంటాం. త్వరలో ఈ అంశంపై స్పష్టత రానుంది. వచ్చే నెలలో జి20 కూటమి దేశాల ఆర్థిక మంత్రులు సమావేశం కానున్నారు. అందులో కోటీశ్వరుల ఆదాయంపై విధించే 'సంపద పన్ను'పై చర్చించడానికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జి20 సభ్యదేశాల్లోని 68శాతం మంది సంపద పన్ను ప్రతిపాదనకు మద్దతిస్తున్నారని సర్వేలో వెల్లడైంది. భారత్‌లో ఏకంగా 74శాతం మంది దీనిపై సానుకూలంగా స్పందించారు. ఎర్త్4ఆల్, గ్లోబల్ కామన్స్ అలయన్స్ సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించాయి. జి20 సభ్యదేశాల్లోని దాదాపు 22వేల మంది నుంచి అభిప్రాయాలను సేకరించారు. అత్యంత సంపనులపై విధించే ఈ పన్నుకు సంబంధించిన ప్రతిపాదన 2013 నుంచి చర్చలో ఉంది. ప్రస్తుతం జి20 కూటమికి బ్రెజిల్ అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమి సంపద పన్నుపై ఏకాభిప్రాయానికి కృషి చేస్తోంది. జులైలో జరిగే ఆర్థిక మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటన వెలువడేలా ప్రయత్నిస్తోంది. సర్వేలోని వివరాల ప్రకారం, భారతీయుల్లో చాలా మంది వాతావరణ మార్పులు, ప్రకృతి సంరక్షణకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సంపన్నులపై విధించే పన్నును అందుకోసం ఉపయోగించాలని సూచిస్తున్నారు. అంతర్జాతీయ సమస్యల్లో కర్బన ఉద్గారాల నివారణకు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు ఈ పన్నును వినియోగించాలని 74శాతం మంది చెప్పారు.




మెరుగైన వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు ఉపయోగించాలని 76శాతం మంది తెలిపారు. విద్యుదుత్పత్తి, రవాణా, నిర్మాణం, పరిశ్రమలు, ఆహారం ఇలా అన్ని రంగాల్లో మార్పులు చేసేలా సంపద పన్నును వెచ్చించాలని 68శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలో కీలకపాత్ర పోషిసునతన్న ఫ్రెంచ్ ఆర్థికవేత్త గాబ్రియేల్ జక్మాన్ మాట్లాడుతూ, 'సాధారణ ప్రజలతో పోలిస్తే సంపన్నులు చాలా తక్కువ పన్ను చెల్లిస్తారు. సంపద పన్ను వల్ల అంతర్జాతీయంగా ఓ ప్రమాణం ఏర్పడుతుంది. ప్రతి దేశంలోని బిలియనీర్లు తమ సంపదలో కనీసం రెండు శాతం వార్షికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.ఆకలి, ఆర్థిక అసమానతలు, వాతావరణ మార్పులు వంటి సమస్యల పరిష్కారానికి సంపద పన్ను సరైంది అని అభిప్రాయపడ్డారు.

## రెండ్రోజులకే ముగిసిన స్పెక్ట్రమ్ వేలం

**న్యూఢిల్లీ, జూన్ 26:** మొబైల్ వాయిస్ కాల్స్, డేటా కోసం కేంద్రం నిర్వహించిన టెలికం స్పెక్ట్రమ్‌వేలంముగిసింది. మొత్తం రూ.96,238 కోట్ల విలువైన 10 జిహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను వేలానికి ఉం చగా, కేవలం రెండ్రోజు ల్లోనే వేలం ముగిసిం ది. 12శాతం స్పెక్ట్రానికి మాత్రమే బిడ్డిం గులు వచ్చా యి. తొలిరోజు ఐదు రౌండ్ల బిడ్డింగ్‌లో రూ.11,340 విలువైన బిడ్లను టెలి కం కంపెనీలు సమర్పించగా, బుధవారం ఎలాంటి బిడ్లూ లేకపోవడంతో ఉదయం 11.30 గంటలకే వేలం ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. జియో, భారతీఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా ఈ వేలంలో పాల్గొన్నాయి. బుధవారం వేలం ముగిసే సమయా నికి కేవలం 140-150 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రానికే బిడ్లు దాఖలై నట్లు తెలుస్తోంది. దీంతో రూ.11వేల కోట్లు మాత్రమే ప్రభు త్వానికి ఆదాయం సమకూరనుంది. 2022లో చివరి సారిగా నిర్వహించిన స్పెక్ట్రమ్ వేలం ఏడు రోజుల పాటు సాగింది. మొత్తం రూ.1.5 లక్షల కోట్ల విలువైన 5జి స్పెక్ట్రమ్‌ను టెలికం కంపెనీలు కొనుగోలు చేశాయి. ఇందులో జియో టాప్ బిడ్డర్‌గా నిలిచింది. సుమారు రూ.88,078 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను ఆ కంపెనీ దక్కిం చుకుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.